ninadam.in

# నినాదం

తెలుగు దినపత్రిక

నిఖార్సైన జర్నలిజం

శనివారం, జనవరి 17, 2026 | సంపుటి - 22 | సంచిక 115 | వెల - 7 | పేజీలు - 12 - 8

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## ఐటీ రంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం



### తెలంగాణ AI ఇన్నోవేషన్ హబ్ (TAIH) ను దావోస్‌లో ప్రారంభించనున్న రేవంత్ సర్కార్

ఐటీ రంగంలో అంతర్జాతీయ స్థాయిలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టే ఒక కొత్త సంస్థను తెలంగాణ ప్రభుత్వం ఆవిష్కరించబోతోంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (AI) రంగంలో తెలంగాణను గ్లోబల్ లీడర్‌గా నిలబెట్టే దిశలో ఒక చారిత్రాత్మక అడుగుగా, రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ AI ఇన్నోవేషన్ హబ్ (TAIH) ను దావోస్‌లో ప్రారంభించనుంది. వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ వార్షిక సమావేశంలో ఈనెల 20న ఈ సంస్థ ప్రారంభోత్సవ కార్యక్రమం జరగబోతోంది. AI పరిజ్ఞానాన్ని ఇమడ్చటం, AI ఆవిష్కరణలను వేగవంతం చేయడానికి ప్రత్యేకంగా రూపొందించిన స్వతంత్ర సంస్థగా, TAIH ప్రపంచంలోనే తొలి "ప్రపంచ AI ప్రయోగ వేదిక"గా పనిచేస్తుంది.

2



**హైదరాబాద్, జనవరి16(నినాదం):**

ఇప్పటిదాకా భారతదేశపు టెక్నాలజీరంగపు కేంద్రంగా ఉన్న తెలంగాణ, ఇప్పుడు ప్రపంచ నూతన ఆవిష్కరణల రాజధానిగా మారిపోయిందని తెలంగాణ ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి చెప్పారు. దావోస్‌లో తాము కేవలం పెట్టుబడులు మాత్రమే అడగడం లేదని, భాగస్వామ్యాలకై చేయి చాస్తున్నామని వివరించారు. నూతన ఆవిష్కరణలు, ప్రతిభల మేలుకలయికగా ఉన్న తెలంగాణలో AI భవిష్యత్‌ను నిర్మించడానికి ప్రపంచదేశాలను ఆహ్వానిస్తున్నామని చెప్పారు.

### ప్రపంచానికి ఒక శాండ్‌బాక్స్

AI, క్వాంటమ్ కంప్యూటింగ్, చిప్ డిజైన్ వంటి డీప్‌టెక్ రంగాలలో నూతన ఆవిష్కరణలకు చోదక శక్తిగా పనిచేసేలా TAIH రూపొందించబడింది. తెలంగాణ యొక్క ప్రగతిశీల AI వ్యూహంలో భాగంగా,

## మేడారానికి పోటెత్తిన భక్తులు

• ముందస్తు మొక్కుల చెల్లింపులు • మహా జాతరకు ముందే జనసంద్రం



12

**జయశంకర్ భూపాలపల్లి/ మేడారం (నినాదం):**

మేడారం జాతరకు భక్తులు పోటెత్తుతున్నారు. శుక్రవారం నాడు లక్షలాది మంది సమ్మక్క సారలమ్మ గద్దెలను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ నెల 28 నుంచి నాలుగు రోజుల పాటు మహా జాతర జరగనుంది. ప్రారంభానికి 12 రోజులే ఉండటంతో లక్షలాది మంది భక్తులు మేడారానికి తరలివస్తున్నారు. పెద్ద సంఖ్యలో భక్తులు తరలిరావడంతో వనదేవతల గద్దెల ప్రాంగణం జన సంద్రమైంది.

## నీరవ్ మోడీ కేసులో ఈడీ దర్యాప్తు

### ఛోక్సీ తనయుడు రోహన్‌కు కూడా సంబంధం

### ఢిల్లీ అప్పిలేట్ ట్రిబ్యునల్‌కు ఈడీ వివరాలు



**న్యూఢిల్లీ, నినాదం:**

పంజాబ్ నేషనల్ బ్యాంక్‌కు రూ.వేల కోట్లు ఎగవేసి పారిపోయిన వ్యాపారవేత్త, ఆర్థిక నేరగాడు మెహుల్ ఛోక్సీ కేసుపై ఈడీ అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. ఎనిమిదేళ్లుగా కొనసాగుతోన్న దర్యాప్తులో భాగంగా ఈడీ అధికారులు తాజాగా కీలక విషయం వెల్లడిరచారు. ఈ మనీలాండరింగ్ కేసులో మెహుల్ ఛోక్సీ కుమారుడు రోహన్ చోక్సీకి కూడా సంబంధం ఉన్నట్లు తెలిపారు. ఈ మేరకు దిల్లీలోని అప్పీలేట్ ట్రైబ్యునల్‌కు వివరాలు వెల్లడించారు.

2

# అభివృద్ధి కోసమే నా ఆరాటం

## తుమ్మడిహట్టి వద్ద ప్రాజెక్ట్ కట్టి తీరుతాం

## కేసీఆర్ అప్పులతో తెలంగాణ కుప్పయ్యింది

• పదేళ్ల పాలనలో అప్పులు తప్ప

## అభివృద్ధి లేదు

• ఫామ్‌హౌస్‌లో ఉంటూ రాజకీయాలతో తెలంగాణకు నష్టం

• రాక్షసులా అభివృద్ధికి అడ్డుపడుతున్నారు

• మండిపడ్డ సిఎం

• చనాకా కొరటా పంప్‌హౌస్‌ను ప్రారంభించిన రేవంత్

• నల్లమల సాగర్‌కు తాము వ్యతిరేకమన్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



### పనుల కోసమే ప్రధాని మోడీతో భేటీ అవుతూనే ఉంటా

వివరాలు 6

• ఉమ్మడి జిల్లాకు యూనివర్సిటీ మంజూరు

• బాసర ఐఐటీలోన క్యాంపస్ ఏర్పాటు చేస్తాం

• నిర్మల్ జిల్లాకు అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ మంజూరు

• ఆదిలాబాద్ విమానాశ్రయానికి ప్రధానితో శంకుస్థాపన

• అభివృద్ధి కోసం ఆశీర్వదించండి..

• మున్సిపల్ ఎన్నికల్లోనూ ఆదరించండి

• నిర్మల్ బహిరంగ సభలో సీఎం రేవంత్ పిలుపు



**నిర్మల్ ప్రతినిధి, జనవరి16(నినాదం):**

పాలమూరు జిల్లాతో సమానాంగా ఆదిలాబాద్ జిల్లాకు నిధులు మంజూరు చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాల అనంతరం నిర్మల్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం ప్రసంగించారు. నిర్మల్ ప్రజలు ఇచ్చిన భరోసా, మద్దతు వల్లే సీఎం అయ్యాను. ఆదిలాబాద్ జిల్లా పోరాటానికి, పౌరుషానికి గడ్డ అంటూ.. జల్, జంగల్, జీమీన్ అంటూ కుమురం భీం కొట్లాడారని అన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో శక్రవారం పర్యటించిన సిఎం రూ.386.46 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. హాతిఘాట్‌లో చనాకా ` కొరాట బ్యారేజ్ పంప్‌హౌస్ ప్రారంభించారు.

## ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లపై రూ.44లక్షల వరకు జరిమానా

### చట్టవిరుద్ధంగా వాకీటాకీల విక్రయం

### అమెజాన్, ఫ్లిప్‌కార్ట్, మీషో సహా పలు సంస్థలకు షాక్

amazon | Flipkart | meesho

**న్యూఢిల్లీ, నినాదం:**

చట్టవిరుద్ధంగా వాకీటాకీలను విక్రయిస్తున్న పలు ఈ`కామర్స్ సంస్థలపై కేంద్ర వినియోగదారుల రక్షణ ప్రాధికార సంస్థ సుమోటోగా చర్యలు చేపట్టింది. అమెజాన్, ఫ్లిప్‌కార్ట్, మీషో సహా పలు ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లపై మొత్తంగా రూ.44లక్షల వరకు జరిమానా విధించింది. వినియోగదారుల రక్షణ, టెలికాం చట్టాలను ఉల్లంఘించి పలు ఈ`కామర్స్ సంస్థలు నిబంధనలకు అనుగుణంగా లేని ఉత్పత్తులను లిస్ట్ చేసి విక్రయిస్తున్నట్లు సీసీపీఏ గుర్తించింది. సాధారణంగా 446.0`446.2 బ్యాండ్‌లోని పర్సనల్ మొబైల్ రేడియోలకు మాత్రమే లైసెన్స్ మినహాయింపు వర్తిస్తుంది.

2

## మరోమారు పాక్ కవ్వింపు చర్యలు

### సరిహద్దుల్లో డ్రోన్లతో దాడి చేసే యత్నం



**న్యూఢిల్లీ, నినాదం:**

ఓ వైపు భారత్‌తో స్నేహ సంబంధాలు కొనసాగిస్తాం అంటూనే.. పాకిస్థాన్ మరోవైపు కవ్వింపు చర్యలకు పాల్పడుతోంది. గురువారం రాత్రి జమ్మూ కాశ్మీర్‌లోని పూంచ్ సెక్టార్‌లో నియంత్రణ రేఖ వెంబడి రెండు పాక్ డ్రోన్లు సంచరించినట్లు రక్షణ వర్గాలు వెల్లడించాయి.

## వైట్‌హౌస్‌లో ట్రంప్‌తో కొరినా మచాడో భేటీ

### తనకు దక్కిన నోబెల్ శాంతి బహుమతి ట్రంప్‌కు అందచేత



**వాషింగ్టన్, జనవరి16(నినాదం):**

వెనుజువెలా ప్రతిపక్ష నాయకురాలు మారియా కొరినా మచాడో గురువారం వైట్ హౌజ్‌లో అధ్యక్షుడు ట్రంప్‌ని కలిశారు. ఈ సందర్భంగా తన నోబెల్ శాంతి బహుమతి పురస్కారాన్ని ట్రంప్ నకు అందజేశారు. సమావేశం అనంతరం ఈ విషయాన్ని మచాడో స్వయంగా మీడియాకు వెల్లడిరచారు. ఈ సందర్భంగా మచాడో మాట్లాడుతూ.. 'చరిత్రలో రెండు వందల ఏళ్ల తర్వాత, బొలివర్ వారసులు వాషింగ్టన్ వారసుడికి ఒక పతకాన్ని తిరిగి ఇస్తున్నా.. ఇది మన స్వేచ్ఛ పట్ల ఆయన ప్రత్యేక నిబద్ధతకు గుర్తింపుగా నా నోబెల్ శాంతి బహుమతిని ట్రంప్ నకు అందజేస్తున్నా' అని వ్యాఖ్యానించారు.

2

## పెరిగేది కొండంత.. తగ్గేది గోరంత..

స్వల్పంగా తగ్గిన బంగారం ధరలు

## 18న పాలేరుకు సీఎం రేవంత్

• రూ. 362 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం

• చారిత్రక ఘట్టం.. మేడారంలో రాష్ట్ర క్యాబినెట్ భేటీ: మంత్రి పొంగులేటి

4

**ఏదులాపురం మున్సిపాలిటీ:**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాత ఉమ్మడి జిల్లాల పర్యటనలో భాగంగా ఈ నెల 18న ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పాలేరు నియోజకవర్గంలో పర్యటించనున్నట్లు తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు.



## కాకినాడలో పది బిలియన్ డాలర్ల పెట్టుబడి

### - ఎక్స్ వేదికగా వివరాలు వెల్లడించిన మంత్రి లోకేశ్

**అమరావతి, నినాదం:**

ఏపీలో భారీ పెట్టుబడి పెట్టేందుకు ఏఎం గ్రీన్ సంస్థ ముందుకొచ్చిందని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. పెట్టుబడుల వివరాలు వెల్లడిస్తూ 'ఎక్స్'లో పోస్టు చేశారు. కాకినాడలో ఏఎం గ్రీన్ కంపెనీ.. 10 బిలియన్ డాలర్ల పెట్టుబడితో గ్రీన్ అమ్మోనియా ప్లాంట్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

వివరాలు 5



## ముగిసిన మకరజ్యోతి ఉత్సవాలు

• స్పీకర్ అయ్యన్న పాత్రుడికి ఎన్టీఆర్ జీవన సాఫల్య పురస్కారం

# తిరుపతి కేంద్రంగా అతిపెద్ద రీసెర్చ్ సెంటర్

• రీసెర్చ్ ఇన్ సైన్స్ అండ్ టెక్నాలజీ పేరుతో అభివృద్ధి

• క్యాంపు కార్యాలయంలో అధికారులతో ఏపీ సీఎం చంద్రబాబు సమీక్ష • స్వర్ణంద్రగిరికి ప్రణాళికలు • నారావారి పల్లె తరహాలో సుస్థిరాభివృద్ధి • అధికారులకు సూచించిన చంద్రబాబు

**అమరావతి,జనవరి16(నినాదం):**

తిరుపతి కేంద్రంగా అతిపెద్ద రీసెర్చ్ సెంటర్ ఏర్పాటు చేయాలని సిఎం చంద్రబాబు నాయుడు నిర్ణయించారు. ఏపీ ఫ్యూచరిస్టిక్ ఇన్నోవేషన్ అండ్ రీసెర్చ్ ఇన్ సైన్స్ అండ్ టెక్నాలజీ పేరుతో ఈ కేంద్రం ఏర్పా టుకు సీఎం గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఉండవల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో ఏరో స్పేస్`డిఫెన్స్, ఐటీ`డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ సలహాదారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశమయ్యారు. ఈ భేటీలో డ్రోన్ కార్పొరేషన్ ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు. యువతరం భవిష్యత్తును తీర్చిదిద్దేలా, వారికి అన్ని విధాలా సహకరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సంసిద్ధం కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.



వివరాలు 5

## కోనసీమ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక

• వైభవంగా సంక్రాంతి ఉత్సవం

• భారీగా హాజరైన జిల్లా ప్రజలు

• పెద్ద ఎత్తున బందోబస్తు ఏర్పాటు

## గిరిజనులతో కలసి ఆడిపాడిన హోంమంత్రి అనిత

• కుటుంబ సభ్యులతో కలసి గ్రామం సందర్శన

• వారి యోగక్షేమాలు తెలుసుకొని కలసి భోజనం

• మంత్రి రాకతో ఆనందం వ్యక్తం చేసిన గ్రామస్థులు

# నీరవ్ మోడీ కేసులో ఈడి దర్యాప్తు

మెహుల్ చోక్సీ డైరెక్టర్‌గా ఉన్న లస్టర్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ అనే కంపెనీలో రోహన్ చోక్సీకి 99.99 శాతం వాటా ఉందని.. ఈ కంపెనీ నిధులను వారు విదేశాలకు మళ్లించడానికి ఉపయోగించుకున్నారని దర్యాప్తులో తేలినట్లు ఈడీ అధికారులు పేర్కొన్నారు. నగదు అక్రమ చలామణిలో రోహన్ చోక్సీ చురుకుగా పాల్గొన్నట్లు తగిన ఆధారాలు ఉన్నాయన్నారు. దీంతో అతడి ఆస్తులను అటాచ్ చేయడానికి సిద్ధమవుతున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో రోహన్‌తో పాటు ఇతర కుటుంబసభ్యులను కూడా విచారించడానికి ఈడీ చర్యలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. పంజాబ్ నేషనల్ బ్యాంక్ నుంచి తీసుకున్న దాదాపు రూ.13 వేల కోట్ల రుణాలను ఎగ్గొట్టిన ఛోక్సీ, అతడి మేనల్లుడు నీరవ్ మోదీ దేశం విడిచి పారిపోయారు. ఛోక్సీ ఆంటిగ్వా`బార్బుడాకు వెళ్లగా.. నీరవ్‌మోదీ లండన్‌లో ఆశ్రయం పొందాడు. ప్రస్తుతం నీరవ్ లండన్‌లోని జైల్లో ఉన్నాడు. వారిని భారత్‌కు తీసుకురావడానికి విదేశాంగ అధికారులు ఆయా దేశాల అధికారులతో చర్చలు జరుపుతున్నారు.

# ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లపై రూ.44లక్షల వరకు జరిమానా

మిగతా వాటి దిగుమతి, విక్రయాల కోసం తప్పనిసరిగా ఎక్విప్‌మెంట్ టైప్ అప్రూవల్ సర్టిఫికెట్ తీసుకోవాల్సి ఉంటుంది. అంతేగాక, లైసెన్సింగ్ నిబంధనలకు సంబంధించిన వివరాలను కూడా విక్రయదారులు స్పష్టంగా తెలియజేయాలి. అయితే, ఫ్లిప్‌కార్ట్ , అమెజాన్ , మీషో , జియో మార్ట్ తదితర ఈ`కామర్స్ సంస్థలు ఈ నిబంధనలను ఉల్లంఘించి నట్లు అఅఖం తెలిపింది. లైసెన్స్ మినహాయింపు ఫ్రీక్వెన్సీ రేంజ్ దాటి ఉన్న వాకీ టాకీలను ఈ కంపెనీలు విక్రయించినట్లు పేర్కొంది. ఇందుకు గానూ మీషో, మెటా, ఫ్లిప్‌కార్ట్, అమెజాన్ సంస్థలకు రూ.10లక్షల చొప్పున జరిమానా విధించింది. చిమియా, జియో మార్ట్, టాక్ ప్రో, మాస్క్‌మ్యాన్ టాయ్స్ సంస్థలకు రూ.లక్ష చొప్పున ఫైన్ వేసింది. వీటిలో మీషో, మెటా, చిమియా, జియో మార్ట్, టాక్ ప్రో ఇప్పటికే పెనాల్టీలు చెల్లించినట్లు సీసీపీఏ వెల్లడిరచింది.

# మరోమారు పాక్ కవ్వింపు చర్యలు

డ్రోన్ల కదలికలు చూసిన వెంటనే భారత సైన్యం స్పందించి యాంటీ`డ్రోన్ ఆపరేషన్ చేపట్టడంతో అవి వెనుదిరిగాయి. ఈ వారంలోనే ఇలా జరగడం మూడోసారి అంటున్నారు. పాకిస్థాన్‌కు భారత్ ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది హెచ్చరికలు జారీ చేసిన కొద్ది గంటల్లోనే ఈ ఘటన చోటు చేసుకోవడం గమనార్హం. గణతంత్ర దినోత్సవం వేడుకల నేపథ్యంలో సరిహద్దుల్లో భద్రతా దళాలు పహారా కాస్తున్నాయి. డ్రోన్ల కదలికల తర్వాత ఆ ప్రాంతంలో హై అలర్ట్ ప్రకటించి, భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. మంగళవారం రాత్రి, రాజౌరి జిల్లాలోని నియంత్రణ రేఖ (ఒక్షఅ) దాటి భారత భూభాగంలోకి వచ్చిన అనుమానిత పాక్ డ్రోన్లను అడ్డగించడానికి ఆర్మీ సిబ్బంది కాల్పులు జరిపారు.

# వైట్‌హైజ్‌లో ట్రంప్‌తో కొరినా మచాడో భేటీ

వెనుజువెలా అధ్యక్షుడు నికోలస్ మదురో, ఆయన భార్యను ఇటీవల అమెరికా సైనిక దళాలు అదుపులోకి తీసుకున్న కొన్ని రోజులకే ఈ పరిణామాలు చోటు చేసుకోవడం ప్రపంచ వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. మచాడోతో భేటీ అనంతరం ట్రంప్ స్పందిస్తూ.. 'మారియా కొరినా మచాడోను కలవడం నాకు ఎంతో సంతోషంగా ఉంది. ఆమె ఎన్నో కష్టనష్టాలను ఎదిరించి నిలిచిన గొప్ప మహిళ, ఇన్నాళ్ళు ప్రపంచ శాంతి కోసం నేను చేసిన కృషిని గుర్తించి ఆమె తన నోబెల్ పురస్కారాన్ని నాకు బహుమతిగా ఇచ్చారు.. థ్యాంక్యూ మరియా.. అంటూ తన ట్రూత్ సోషల్ వేదికగా తెలిపారు. గత ఏడాది అమెరికా అధ్యక్షులు డోనాల్డ్ ట్రంప్ తనకు నోబెల్ శాంతి బహుమతి ఇవ్వాలని.. దానికి తాను పూర్తి అర్హుడని నానా హంగామా చేశారు. కానీ, నోబెల్ బహుమతి మాత్రం ట్రంప్‌నకు దక్కలేదు. 2025 లో నోబెల్ బహుమతి వెనుజువెలా ప్రతిపక్ష నేత కొరినా మచాడోకి దక్కింది.

# పెరెగేది కొండంత.. తగ్గేది గోరంత..

**ముంబై, నినాదం:**
భారతీయులకు బంగారానికి విడదీయరాని అనుబంధం ఉంది. బంగారం అంటే ఇష్టపడని భారతీయుడు ఉండడంటే అతిశయోక్తికాదు. ఏ శుభకార్యం జరిగినా కూడా బంగారు ఆభరణాలకు ప్రత్యేక స్థానం ఉంటుంది. ఏడాది క్రితం లక్ష రూపాయలకు దిగువన ఉన్న బంగారం ధరలు ఊహించని స్థాయిలో పెరిగాయి. ప్రస్తుతం స్వచ్ఛమైన బంగారం ధర రూ.1,43,620 దగ్గర ట్రేడ్ అవుతోంది. గత కొద్దిరోజుల నుంచి చుక్కలు చూపిస్తున్న బంగారం ధరలు శుక్రవరాం స్వల్పంగా తగ్గాయి. బంగారం కొనాలనుకునే పేద, మధ్య తరగతి వారికి ఊరటను మాత్రం ఇవ్వడం లేదు. శుక్రవారం బంగారం ధరల విషయానికి వస్తే.. పది గ్రాముల 24, 22,18 క్యారెట్ల బంగారంపై వరుసగా రూ.220, రూ. 200, రూ.170లు తగ్గింది. ప్రస్తుతం దేశీ మార్కెట్‌లలో పది గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,43,620 పలుకుతోంది. అలాగే పది గ్రాముల 22 క్యారెట్ల ధర రూ.1,31,650 దగ్గర ట్రేడ్ అవుతోంది. 10 గ్రాముల 18 క్యారెట్ల బంగారం ధర రూ.1,07,720 వద్ద ట్రేడ్ అవుతోంది. గత రెండు రోజుల నుంచి వెండి ధరలు తగ్గుతూ వస్తున్నాయి. నిన్న కిలో వెండి ధర రూ.3,10,000 వద్ద ట్రేడ్ అయింది. 100 గ్రాముల వెండి ధర రూ.31,000 దగ్గర ట్రేడ్ అయింది. నేడు కిలోపై రూ.4000, 100 గ్రాములపై రూ.400 మేర తగ్గింది. ప్రస్తుతం కేజీ వెండి ధర రూ.3,06,000 వద్ద, 100 గ్రాముల వెండి ధర రూ.30,600 వద్ద ట్రేడ్ అయింది

# ఫిరాయింపు ఎమ్మెల్యేల వ్యవహారం

## స్పీకర్‌కు మరో రెండు వారాల గడువు

## విచారణ సందర్భంగా సుప్రీం వెల్లడి

న్యూఢిల్లీ :
బీఆర్‌ఎస్ ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసుపై సుప్రీం కోర్టులో విచారణ వాయిదా పడిరది. రెండు వారాల తరువాత ముగ్గురు ఎమ్మెల్యేల అనర్హతపై తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ చేపట్టిన పక్రియపై అఫిడవిట్ దాఖలు చేయాలని ధర్మాసనం ఆదేశించింది. అయితే నాలుగు వారాల సమయం కావాలని స్పీకర్ తరఫు న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ న్యాయస్థానాన్ని కోరారు. ఈ కేసులో పురోగతిని పరిశీలించి అవసరమైతే మరో రెండు వారాల గడువు పెంచుతామని ధర్మాసనం స్పష్టం చేసింది. శుక్రవారం ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసుపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ అగస్టిన్ జార్జ్‌ల ధర్మాసనం ముందు ఈ కేసు విచారణకు వచ్చింది. బీఆర్‌ఎస్ నుంచి ఫిరాయించిన 10 మంది ఎమ్మెల్యేలలో ఇప్పటికే ఏడుగురు ఎమ్మెల్యేల అనర్హతపై తెలంగాణ స్పీకర్ నిర్ణయం తీసుకున్నారని.. మిగతా ముగ్గురు ఎమ్మెల్యేలపై నిర్ణయానికి కొంత సమయం కావాలని స్పీకర్ తరఫు న్యాయవాది కోరారు. స్పీకర్‌కు కంటి శస్త్ర చికిత్స జరగడంతో ఆస్పత్రిలో ఉన్నారని, కొత్త అసెంబ్లీ సెక్రటరీ జనరల్ వచ్చినందున పక్రియ ఆలస్యమైందని న్యాయవాది అభిషేక్ మనుసింఘ్వీ కోర్టుకు నివేదించారు. ఇప్పటివరకు స్పీకర్ తీసుకున్న నిర్ణయాలను నివేదిక రూపంలో ఆయన కోర్టుకు సమర్పించారు. మిగతా ముగ్గురు సభ్యులపై నిర్ణయం తీసుకునేందుకు నాలుగు వారాల సమయం కావాలని ధర్మాసనానికి స్పీకర్ తరఫు న్యాయవాది విజ్ఞప్తి చేశారు. త ఏడాదిగా ఇదే చెబుతున్నారని బీఆర్‌ఎస్ తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. గతంలో మూడు నెలల్లోనే ఫిరాయింపు ఎమ్మెల్యేలపై నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు ఆదేశించినా పట్టించుకోలేదని పాడి కౌశిక్ రెడ్డి తరఫు న్యాయవాది శేషాద్రి నాయుడు న్యాయస్థానం దృష్టికి తీసుకొచ్చారు. ఏడుగురు ఎమ్మెల్యేల అనర్హతపై స్పీకర్ నిర్ణయం తీసుకున్నారని, మిగిలిన ముగ్గురిపై నిర్ణయం తీసుకునేందుకు సమయం కావాలని స్పీకర్ తరఫు న్యాయవాది అభిషేక్ మనుసింఘ్వీ కోర్టును కోరారు. అయితే రెండు వారాలు సమయం ఇస్తున్నామని.. రెండు వారాల్లో స్పీకర్ ఎలాంటి నిర్ణయం తీసుకున్నారో కోర్టుకు చెప్పాలని ధర్మాసనం ఆదేశించింది. ఆ తరువాత అవసరం అయితే మరో రెండు వారాలు సమయం ఇస్తామని సుప్రీం కోర్టు ధర్మాసనం చెబుతూ.. తదుపరి విచారణను వాయిదా వేసింది. ఫిరాయింపు ఎమ్మెల్యేలపై విచారణ సందర్భంగా స్పీకర్ గడ్డం ప్రసాద్ తరఫున అభిషేక్ సింఘ్వీ వాదనలు వినిపించారు. ఇప్పటికే ఏడుగురు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌లపై స్పీకర్ నిర్ణయం ప్రకటించారని న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యేల అనర్హత వ్యవహారంపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ మసీప్ా ధర్మాసనం విచారణ చేపట్టింది. స్పీకర్ తీసుకున్న చర్యలపై ఆయన తరఫు న్యాయవాది అభిషేక్ సింఘ్వీ నివేదిక అందించారు. అనంతరం తదుపరి విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది.

# ఐటీ రంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం

**మొదటిపేజీ తరువాయి**

విధానాల రూపకల్పన నుండి భారీస్థాయి అమలు దిశగా ఒక నిర్ణయాత్మక మార్పును TAIH సూచిస్తుంది. ప్రపంచానికి మరో ఇంక్యుబేటర్ అవసరం లేదని, ఒక ఇన్నోవేషన్ శాండ్‌బాక్స్ అవసరం ఉందని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు అన్నారు. TAIH ప్రారంభంద్వారా తాము ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలతో డీప్‌టెక్ రంగాలలో అత్యాధునిక ఆవిష్కరణలకు వేదికను ఏర్పాటు చేస్తున్నామని, ఇక్కడ అత్యంత సురక్షితమైన, ఎంటర్‌ప్రైజ్-గ్రేడ్ ఉత్పత్తులు తెలంగాణలో రూపుదిద్దుకుంటాయని చెప్పారు.

నూతన ఆవిష్కరణల వేగానికి అనుగుణంగా విస్తృత స్థాయిలో పనిచేయగల కొత్త సంస్థాగత నమూనాగా TAIH రూపుదిద్దుకుంది. ప్రభుత్వ సంస్థలు ఎలా రూపకల్పన చేయబడతాయి, నిర్వహించబడతాయి అనే దానిని పునర్నిర్మించడం ద్వారా, వేగవంతమైన ప్రయోగాలు, వేగవంతమైన అమలు, ప్రైవేట్ రంగంతో లోతైన భాగస్వామ్యాన్ని TAIH సాధ్యం చేస్తుంది.

TAIH యొక్క ప్రత్యేక బలం దాని రూపకల్పనలోనే ఉందని, ఇది వేగం, స్థాయి, ప్రభావం కోసం రూపొందించిన సంస్థ అని ఐటీ, పరిశ్రమల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సంజయ్ కుమార్ అన్నారు. స్టార్టప్ చురుకుదనం, ఎంటర్‌ప్రైజ్ సామర్థ్యం, ప్రభుత్వ విశ్వసనీయత, విస్తృతిని సమన్వయం చేయడం ద్వారా, ఇది వేగవంతమైన ఇన్నోవేషన్‌ను సాధ్యం చేస్తుందని తెలిపారు. ఉత్పత్తి–మార్కెట్ సరిపోలికను వేగవంతం చేస్తుందని, వెంచర్ క్యాపిటల్‌ను ఆకర్షిస్తుందని, పైలట్ దశను దాటి విభిన్న రంగాల్లో విస్తృత స్థాయి వాణిజ్య అమలుకు పరిష్కారాలను తీసుకెళ్తుందని చెప్పారు.

వేగంగా అభివృద్ధి చెందుతున్న టెక్నాలజీలకు అనుగుణంగా, డీప్-టెక్ భవిష్యత్తుకు స్వాగతం పలికేవిధంగా తెలంగాణ ప్రభుత్వం అనుసరిస్తున్న ఇన్నోవేషన్-ఫస్ట్ దృక్పథాన్ని ఈ ప్రారంభ కార్యక్రమంలో ప్రదర్శించనున్నారు.

డిస్‌రప్టివ్ AI మోడల్స్, అటానమస్ ఏజెంట్‌లు, క్వాంటమ్ టెక్నాలజీలు, అధునాతన సెన్సార్ ప్లాట్‌ఫామ్‌లు, సూపర్‌హ్యూమన్ ఇంటెలిజెన్స్ ద్వారా నిర్వచించబడే తదుపరి ఇన్నోవేషన్ యుగంలోకి ప్రవేశిస్తున్నామని, ఈ కీలక సమయంలో TAIH ను ప్రారంభించడం ద్వారా తెలంగాణ ఆర్థిక ప్రగతిని మరింత వేగవంతం చేసి, ప్రపంచంలోని టాప్ 20 ఇన్నోవేషన్ హబ్‌లలో ఒకటిగా తెలంగాణను నిలపడం తమ లక్ష్యమని TAIH సీఈఓ ఫణి నాగార్జున చెప్పారు.



కార్యక్రమ వివరాలు
తెలంగాణ AI ఇన్నోవేషన్ హబ్ అధికారిక ప్రారంభం ఈ నెల 20న సాయంత్రం 7 గంటల నుండి 8:30 వరకు, దావోస్‌లోని మౌంటెన్ ప్లాజా హోటల్‌లో జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వాధినేతలు, పరిశ్రమల అధినేతలు, టెక్నాలజీ రంగ ప్రముఖులు హాజరుకానున్నారు.

TAIH అనేది కృత్రిమ మేధస్సులో ఇన్నోవేషన్, పరిశోధన, అమలును ప్రోత్సహించేందుకు తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన స్వయం ప్రతిపత్తి గల సంస్థ. ప్రభుత్వం, పరిశ్రమలు, విద్యాసంస్థలకు మధ్య వారధిగా పనిచేస్తూ, జనాభా స్థాయిలో గ్లోబల్ సవాళ్లకు పరిష్కారాలు అందిస్తుంది. TAIH నాలుగు వ్యూహాత్మక స్థంభాలపై పనిచేస్తుంది—టాలెంట్ ఫౌండ్రీ, ఇన్నోవేషన్ ఇంజిన్, క్యాపిటల్ ఫ్లైవీల్, ఇంపాక్ట్ ల్యాబ్స్—నైపుణ్యాలు, పరిశోధన నుంచి స్టార్టప్‌లు, మూలధనం, వాస్తవ ప్రపంచ అమలు వరకు నిరాటంక ప్రయాణాన్ని నిర్ధారిస్తుంది.

# సిఎం రేవంత్ ఆదిలాబాద్ జిల్లా పర్యటన

## ముందస్తుగా మాజీమంత్రిజోగు రామన్న అరెస్ట్

ఆదిలాబాద్ :
ఆదిలాబాద్ జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించారు. బీఆర్‌ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి జోగు రామన్నను హౌస్ అరెస్టు చేశారు. జోగు రామన్నతో పాటు పలువురు బీఆర్‌ఎస్ నేతలను హౌస్ అరెస్టు చేశారు. ఇలా బీఆర్‌ఎస్ నేతల అరెస్టుతో జిల్లాలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది.ఈ సందర్భంగా జోగు రామన్న మాట్లాడుతూ.. ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని చనాకా కొరాటా ప్రాజెక్టు ట్రయల్ రన్‌కు రావడం సిగ్గుమాలిన చర్య అని విమర్శించారు. ఆదిలాబాద్ జిల్లా రైతాంగానికి 50 వేల ఎకరాలకు నీరు అందించాలన్న సంకల్పంతో బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ పూర్తిస్థాయిలో ప్రాజెక్టు నిర్మాణాన్ని చేపట్టి రైతులకు సంకల్పంతో కృషి చేశారని తెలిపారు. కానీ బూటకపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం.. ఒక్క ఎకరాకు కూడా అందించకుండా ట్రయల్ రన్ చేయడం, దాన్ని ప్రారంభించడం సిగ్గుమాలిన చర్య అని విమర్శించారు. సీఎం పర్యటన నేపథ్యంలో శనివారం అర్ధరాత్రి నుంచే పోలీసులు ముందస్తు అరెస్టులు చేయడం అప్రజాస్వామికం అని జోగురామన్న మండిపడ్డారు. భేలా, జైనత్, ఆదిలాబాద్ మండల నాయకులను ఎక్కడికక్కడ అరెస్టులు చేయడం సమంజసం కాదని సూచించారు. ఒక్క ఎకరానికి కూడా నీరు అందించలేని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనను రైతులు వ్యతిరేకిస్తున్నారని తెలిపారు. రైతు సమస్యలు పరిష్కరించడంపై ధ్యాసలేని ఈ ముఖ్యమంత్రి కేవలం ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ట్రయల్ రన్ అంటూ మోసం చేస్తున్నారని మండిపడ్డారు.

# హాట్ ఎయిర్ బెలూన్ ఫెస్టివల్‌పరేడ్ గ్రౌండ్‌లో ప్రారంభించిన మంత్రి

హైదరాబాద్ :
తెలంగాణలో తొలిసారిగా హాట్ ఎయిర్ బెలూన్ ఫెస్టివల్ నిర్వహిస్తున్నారు. సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్ వేదికగా శుక్రవారం నుంచి మూడు రోజుల పాటు ఈ షో జరుగనుంది. తెలంగాణ పర్యాటక, సంస్కృతి శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఈ హాట్ ఎయిర్ బెలూన్ షోను ప్రారంభించారు. ముందస్తుగా టికెట్లు బుక్ చేసుకున్న 300 మంది సందర్శకులకు హాట్ ఎయిర్ బెలూన్లలో రైడ్‌కు అనుమతి ఇవ్వనున్నారు. అలాగే సాధారణ ప్రేక్షకులకు నైట్ గ్లో షో ఓపెన్‌గా ఉండనుంది. హాట్ ఎయిర్ బెలూన్ ఫెస్టివల్ టికెట్‌ను ఆన్‌లైన్‌లో కొనుగోలు చేసుకునే అవకాశం ఉంది. వయస్సు, రైడ్ రకాన్ని బట్టి ధరలు రూ.500 నుంచి రూ.1500 వరకు ఉండనున్నాయి. పర్యాటకాన్ని ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సంక్రాంతి సందర్భంగా జనవరి 13 నుంచి 15 వరకు ఇంటర్నేషనల్ కైట్ / స్వీట్స్ ఫెస్టివల్‌ను నిర్వహించిన విషయం తెలిసిందే. పెద్ద సంఖ్యలో సందర్శకులు కైట్ ఫెస్టివల్‌లో పాలుపంచుకున్నారు. అలాగే జనవరి 16, 17 తేదీల్లో గచ్చిబౌలి స్టేడియంలో డ్రోన్ ఫెస్టివల్, సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో జనవరి 16 నుంచి 18 వరకు హాట్ ఎయిర్ బెలూన్ ఫెస్టివల్‌లను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఇది హైదరాబాద్‌లో తొలి హాట్ ఎయిర్ బెలూన్ ఈవెంట్‌గా రికార్డు సృష్టిస్తోంది.

# వేములవాడ అభివృద్ధికి శ్రీకారం

**నిధులు కేటాయించి పనులు ప్రారంభం**
**విప్ ఆది శ్రీనివాస్‌తో కలిసి రాజన్న ఆలయం సందర్శన**
**గత కెసిఆర్ ప్రభుత్వం వేములవాడను విస్మరించింది**
**రాజన్న ఆలయ సందర్శనలో మంత్రి సీతక్క**

**వేములవాడ, నినాదం:**

వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధికి సీఎం రేవంత్‌రెడ్డి శ్రీకారం చుట్టారని పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క తెలిపారు. రాజన్న అనుబంధ భీమేశ్వర ఆలయంలో స్వామి వారిని మంత్రి శుక్రవారం కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌తో కలిసి మీడియాతో మంత్రి మాట్లాడారు. వేములవాడలో భక్తులకు మరిన్ని సౌకర్యాలు కల్పించాల్సి ఉంది. ఆలయాల అభివృద్ధి.. భావోద్వేగాలు, ఆచారాలతో ముడిపడి ఉంది. ఈనెల 18న మేడారంలో క్యాబినెట్ భేటీ జరుగుతుంది. 19న మేడారం ఆలయాన్ని సీఎం పునఃప్రారంభిస్తారు. పుష్కరాల దృష్ట్యా గోదావరి పరివాహక ప్రాంత అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని సీతక్క తెలిపారు. కేసీఆర్ హయాంలో వేములవాడ రాజన్న ఆలయాన్ని పట్టించుకోలేదని ఆరోపించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ ఆలయాన్ని ఎంతగానో అభివృద్ధి చేస్తోందని వ్యాఖ్యానించారామె. వేములవాడ మున్సిపల్ పరిధిలోని తిప్పాపూర్ జంక్షన్ అభివృద్ధికి శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆమె.. బీఆర్‌ఎస్ హయాంలో వేములవాడ రాజన్న ఆలయాన్ని ఎందుకు అభివృద్ధి చేయలేదని ప్రశ్నించారు. మేడారం సమ్మక్క ` సారక్క, వేములవాడ ఆలయాల అభివృద్ధికి సీఎం రేవంత్‌రెడ్డి ఏక కాలంలోనే నిధులు కేటాయించారని ప్రస్తావించారు మంత్రి. సమ్మక్క ` సారలమ్మ చరిత్ర, ప్రత్యేకతను శిలలపై రాయిస్తున్నామని పేర్కొన్నారు. గతంలో రాజన్నను దర్శించుకుంటే నష్టం అంటూ దుష్ప్రచారాలు చేశారని అన్నారు. వేములవాడ రాజన్నను ఎంతోమంది భక్తులు తమ ఇంటి ఇలవేల్పుగా కొలుస్తారని తెలిపారు సీతక్క. ప్రస్తుతం.. వేములవాడకు భారీగా భక్తులు తరలివచ్చి రాజన్నకు మొక్కులు సమర్పిస్తుంటారని పేర్కొన్నారు. రాజన్నపై నమ్మకంతోనే ఇంతమంది భక్తులు ఆలయానికి వస్తున్నారని వెల్లడిరచారు. కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారంగా స్వామివారిని భక్తులు కొలుస్తుంటారని తెలిపారు. తెలంగాణ సార్వత్రిక ఎన్నికల ముందు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, తాను వేములవాడ రాజన్నను దర్శించుకున్నామని గుర్తుచేశారు. అలాగే, మేడారం సమ్మక్క ` సారక్క అమ్మవార్ల నుంచి పాదయాత్ర ప్రారంభించామని తెలిపారు. ఏ దేవాలయాల ప్రత్యేకత వాటికి ఉంటుందని మంత్రి సీతక్క పేర్కొన్నారు.



# వైబవంగా కొత్తకొండ వీరభద్రస్వామి ఉత్సవాలు

భారీగా తరలివచ్చిన భక్తజనం

బండ్లు కట్టి స్వామిని దర్శించుకున్న ప్రజలు

పలువురు మంత్రులు రాక..భారీ బందోబస్తు ఏర్పాటు

**హన్మకొండ :**

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని కొత్తకొండ వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. మకర సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని గురు, శుక్రవారాల్లో లక్షలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ కోనేరులో పవిత్ర స్నానాలు ఆచరించారు. కోరిన కోరికలు తీర్చాలని స్వామివారికి కోర మీసాలు సమర్పించుకున్నారు. తమ గండాలు తొలగిపోవాలని గండా దీపంలో నూనె పోశారు. వీరభద్రుని సన్నిధిలో కోడె ప్రదక్షిణ చేశారు. గుమ్మడికాయ మొక్కులు చెల్లించుకున్నారు. స్వామివారి దర్శనం కోసం భక్తులు గంటల తరబడి క్యూ కట్టారు. భక్తులు అధికం కావడంతో శీఘ్ర దర్శనం, విఐపి క్యూలైన్లు సైతం కిక్కిరిసిపోయాయి. జాతరలోని దుకాణాలు, రంగులరాట్నం, సర్కస్ తదితర షాపులన్నీ రద్దీగా మారాయి. జాతరలో భక్తుల సౌకర్యార్థం వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు. భక్తులకు ఇబ్బందులు వాటిల్లకుండా ఆలయ చైర్మన్ అశోక్ ముఖర్జీ, ఈవో కిషన్ రావు పూర్తి సదుపాయాలు కల్పించారు. మకర సంక్రాంతి పర్వదినం గురువారం అర్ధరాత్రి ఆనవాయితీ ప్రకారం వరంగల్ జిల్లా వేలేరుకు చెందిన యాదవులు డబ్బు చప్పుళ్ళు, శివసత్తులు నృత్యాల మధ్య మేకల బండితో ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేశారు. అనంతరం ఎడ్లబండ్లతో వచ్చిన భక్తులు ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. స్వామివారి గుట్టపైన కొలువుదీరిన వీరభద్ర స్వామి ఆత్మలింగం ఆలయంలో దివ్యాలంకరణ పూజలు జరిగాయి. గుట్టపైకి వెళ్ళిన భక్తులు ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. గుట్టపైకి వెళ్లి ప్రకృతి రమణీయతను వీక్షించేందుకు యువత పోటీపడ్డారు. మాజీ ప్రధాని దివంగత పీవీ నరసింహారావు స్వగ్రామం వంగర లోని అతని ఇంటి నుంచి కొత్త కొండకు ఎడ్ల బండి రథం మకర సంక్రాంతి రోజున వెళ్లడం ఆనవాయతీగా వస్తుంది. ఈ ఏడాది సైతం ఎడ్ల బండి రథాన్ని అందంగా అలంకరించారు. శివసత్తుల నృత్యాలు, మహిళల కోలాటాల నడుమ ఎడ్ల బండి రథాన్ని కొత్తకొండకు గ్రామస్తులు అంగరంగ వైభవంగా సాగనంపారు. బండెనుక బండి కట్టి పదహారు బండ్లు కట్టి అనే చందంగా కొత్తపల్లి నుంచి కొత్తకొండకు వెళ్లిన ఎడ్లబండ్లు రథాలను తలపించాయి. ప్రతి ఏటా మాదిరిగానే ఈ ఏడాది సైతం సుమారు 72 వరకు ఎడ్లబండ్లను బంతిపూలతో వివిధ రంగులతో అందంగా అలంకరించి రథాలుగా తీర్చిదిద్దారు. కొత్తకొండ వరకు సాగిన ఎడ్ల బండి రథాలను తిలకించేందుకు ప్రజలు దారి వెంట బారులు తీరారు. హిందూ, ముస్లిం అనే భేదం లేకుండా ఎడ్ల బండ్లతో వచ్చి ఆలయ ప్రదక్షిణలు చేసి మత సామరస్యానికి ప్రతీకగా నిలిచారు. మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్ స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మకర సంక్రాంతి పర్వదినాన దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వారిని పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం అర్చకులు ఆశీర్వచనం చేయగా, ఆలయ చైర్మన్ అశోక్ ముఖర్జీ, ఈవో కిషన్ రావు వారికి శేష వస్త్రాలు సమర్పించి స్వామి వారి మెమొంటోను ప్రధానం చేశారు. అంతకుముందు త్రిశూల చౌరస్తాను ప్రారంభించారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ కొత్తకొండ ఆలయ అభివృద్ధిలో భాగంగా మాడ వీధులు, ఇతరత్ర అభివృద్ధి పనులకోసం రూ. 70 కోట్లు నిధులు మంజూరు చేసిన దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు కృతజ్ఞతలు తెలిపారు. బ్రహ్మోత్సవాల్లో భక్తుల సౌకర్యార్థం ముల్కనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. భక్తులకు అందుబాటులో వైద్య సిబ్బంది ఉండి మందులు పంపిణీ చేశారు. అత్యవసర పరిస్థితి దృష్ట్యా అంబులెన్స్ ను అందుబాటులో ఉంచారు. దీంతోపాటు జాతరలో అగ్నిమాపక సిబ్బంది సైతం అందుబాటులో ఉన్నారు. జాతర లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. జూదం, మట్కా, గుట్కా, నాటుసారా లేకుండా పూర్తిస్థాయిలో పోలీసులు నియంత్రించారు. కాజీపేట ఏసీపీ పింగిళి ప్రశాంత్ రెడ్డి తో పాటు మరో ఇద్దరు ఏసీపీలు పదిమంది సీఐలు, 25 మంది ఎస్సైలు, 350 మంది పోలీసులు బందోబస్తులో పాల్గొని సేవలందించారు.



# భిజెపి అధ్యక్ష ఎన్నికకకు రంగం సిద్దం

**19న నామినేషన్..20 ఎన్నికల ప్రక్రియ**

న్యూఢిల్లీ, :
భారతీయ జనతా పార్టీకి మరికొన్ని రోజుల్లో కొత్త సారథి రానున్నారు. పార్టీ నూతన అధ్యక్షుడి కోసం ఎన్నిక తేదీని భాజపా శుక్రవారం ప్రకటించింది. ఈ పదవికి జనవరి 19న నామినేషన్లు దాఖలు కానున్నట్లు తెలిపింది. ఆ మరుసటి రోజు జనవరి 20న కొత్త అధ్యక్షుడి పేరును ప్రకటించనున్నట్లు వెల్లడిరచింది. ఈ మేరకు భాజపా ఎన్నికల రిటర్నింగ్ అధికారి కె.లక్ష్మణ్ ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేశారు. 19వ తేదీ మధ్యాహ్నం 2`4 గంటల మధ్య అభ్యర్థులు తమ నామినేషన్లను సమర్పించవచ్చని లక్ష్మణ్ తెలిపారు. ఆ తర్వాత నామినేషన్ల పరిశీలన చేపడతామన్నారు. అదేరోజు సాయంత్రం 5`6 గంటల మధ్య నామినేషన్ల ఉపసంహరణకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఎన్నిక అవసరమైతే జనవరి 20న పోలింగ్ నిర్వహించి విజేతను ప్రకటిస్తామన్నారు. ఈ పక్రియంతా భాజపా ప్రధాన కార్యాలయంలో జరగనుంది. కాగా.. ఇటీవల కార్యనిర్వాహక అధ్యక్షుడిగా నియమితులైన 45 ఏళ్ల నితిన్ నబీన్ నే పార్టీ నూతన అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవాలని అధిష్ఠానం భావిస్తున్నట్లు తెలుస్తోంది. యువనాయకత్వాన్ని తయారుచేసుకోవడడంలో భాగంగా నబీన్‌కు పార్టీ సారథ్య పగ్గాలు అప్పగించే అవకాశాలు కన్పిస్తున్నాయి. బిహార్‌కు చెందిన నితిన్ నబీన్ సిన్హాను భాజపా కార్యనిర్వాహక అధ్యక్షుడిగా నియమిస్తూ గతేడాది డిసెంబరులో పార్టీ అనూహ్య ప్రకటన చేసిన సంగతి తెలిసిందే. కాయస్థ సామాజికవర్గానికి చెందిన నబీన్ సిన్హాకు ఆరెస్సెస్ నేపథ్యం ఉంది. గతేడాది జరిగిన బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో బాంకీపుర్ నుంచి నాలుగోసారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. బిహార్ నుంచి పార్టీలో ఆ స్థాయికి చేరిన తొలినేతగా నబీన్ గుర్తింపు సాధించారు.

# ధరణి,భూభారతి కుంభకోణంలో 15మంది అరెస్ట్

**నిందితుల నుంచి రూ.63.19లక్షల నగదు స్వాధీనం**
**మరో 9 మంది పరారీలో ఉన్నట్టు పోలీసుల వెల్లడి**

వరంగల్ :
తెలంగాణలో సంచలనం సృష్టించిన ధరణి, భూ భారతి కుంభకోణంలో 15 మందిని అరెస్టు చేసినట్టు వరంగల్ కమిషనర్ సన్ ప్రీత్‌సింగ్ తెలిపారు. మరో 9 మంది పరారీలో ఉన్నట్టు చెప్పారు. ప్రధాన నిందితులుగా బసవరాజు, జెల్లా పాండుగా గుర్తించాం. జనగామ, యాదాద్రి జిల్లాల్లో గతంలో అక్రమ రిజిస్ట్రేషన్లు జరిగాయి. యాదగిరిగుట్టలోని ఆన్‌లైన్ సర్వీస్ సెంటర్ల ద్వారా మోసాలు జరిగాయన్నారు. రూ.3.90 కోట్ల ప్రభుత్వ ఆదాయానికి గండి పడిరది. వెబ్‌సైట్‌లో సాంకేతిక లోపాల ఆధారంగా లూటీ చేశారు. నిందితుల నుంచి రూ.63.19లక్షల నగదు స్వాధీనం చేసుకున్నాం. నిందితుల బ్యాంక్ ఖాతాల్లోని రూ.లక్ష సీజ్ చేశాం. రూ.కోటి విలువైన ఆస్తి పత్రాలు, కారు, ల్యాప్ టాప్‌లు, డెస్క్ టాప్‌లు, సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నాం. పరారీలో ఉన్న నిందితుల కోసం ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయి. ధరణి` భూ భారతి కేసులో మరిన్ని అరెస్టులు జరిగే అవకాశముందని సీపీ తెలిపారు. మొత్తం మూడు కోట్ల 72 లక్షల రూపాయల కుంభకోణం జరిగినట్టు పోలీసులు వెల్లడిరచారు. జనగామ, యాదాద్రి జిల్లాల్లో సంచలనం సృష్టించిన ధరణి, భూ భారతి కుంభకోణం కేసులో కీలక ఆధారాలు సేకరించారు పోలీసులు.

# మెట్రో రెండోదశకు కేంద్ర సుముఖం

**ఎల్ అండి టి నుంచి టేకోవర్ లావాదేవీలు పూర్తి చేయండి**
**రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల నుంచి ఇద్దరేసి సభ్యులతో కమిటీ**
**సిఎం రేవంత్‌కు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి లేఖ**

హైదరాబాద్ :
హైదరాబాద్ మెట్రో రెండో దశ కోసం కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌ని కలిసి చర్చించానని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వివరించారు.ముందుగా మెట్రో మొదటి దశను ఎల్ అండ్ టీ నుంచి రాష్ట్ర ప్రభుత్వం టేకోవర్ చేసుకోవాలని, అందుకు అన్ని ఒప్పందాలు, నిర్ణయాలు, లావాదేవీలు పూర్తి చేయాలని సూచించారు. ఈ మేరకు తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డికి కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి శుక్రవారం లేఖ రాశారు. ఈ లేఖలో హైదరాబాద్ మెట్రో రెండో దశ పనుల పురోగతి గురించి ప్రస్తావించారు. అలాగే హైదరాబాద్ నగరంలో ఎదురవుతున్న ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి, రవాణా సౌకర్యాలను మెరుగుపరచడంలో భాగంగా నగరంలో మెట్రో రెండో దశ పనులు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయంలో భాగంగా కేంద్ర ప్రభుత్వ అనుమతి కోరిందని గుర్తుచేశారు. ఇప్పటికే అమలు జరుగుతున్న మొదటి దశ మెట్రోను ఎల్ అండ్ టీ నుంచి రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకుని, తామే నిర్వహిస్తామని ప్రకటించిందని ప్రస్తావించారు. లావాదేవీలు పూర్తయిన తర్వాత రెండో దశ నిర్మాణంపై కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే హైదరాబాద్ మెట్రో రెండో దశ నిర్మాణానికి అంగీకరించిందని కూడా కేంద్రమంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్ గుర్తు చేశారని అన్నారు. మెట్రో మొదటి దశను రాష్ట్ర ప్రభుత్వం ఎల్ అండ్ టీ నుంచి తీసుకోవడం, రెండో దశకు సన్నాహాల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి సంయుక్తంగా కమిటీ ఏర్పాటు చేయడంపై సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి నిర్ణయించారని కూడా కేంద్రమంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్ తనకు తెలిపారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఇద్దరు, కేంద్ర ప్రభుత్వం తరఫున మరో ఇద్దరు అధికారులతో కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు వెల్లడిరచారు. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఇద్దరు అధికారుల పేర్లను పంపాలని కోరినట్లు కూడా వివరించారు. కానీ, ఇంతవరకు రాష్ట్ర ప్రభుత్వం అధికారుల పేర్లను ఎందుకు ప్రతిపాదించలేదని ప్రశ్నించారు. కావున సీఎం రేవంత్‌రెడ్డి వెంటనే ఇద్దరు అధికారుల పేర్లను పంపి సమావేశ నిర్వహణకు ప్రయత్నం చేయాలని సూచించారు. అదేవిధంగా, వేగవంతంగా ఎల్ అండ్ టీ నుంచి మెట్రో నెట్‌వర్క్‌ను రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకుని, ఆ తర్వాత మెట్రో రెండో దశ నిర్మాణానికి కావాల్సిన ప్రతిపాదనలు కేంద్ర ప్రభుత్వానికి పంపాలని విజ్ఞప్తి చేశారు. వీలైనంత త్వరగా పనులు పూర్తి చేయాలని కిషన్‌రెడ్డి కోరారు.

నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
శనివారం 16
జనవరి 2026


## నూతన సర్పంచులకు శిక్షణ

### -భీమదేవరపల్లి ఎంపీడీవో వీరేశం



**భీమదేవరపల్లి జనవరి 16 (నినాదం);**
నూతనంగా ఎన్నికైన సర్పంచులకు జనవరి 19 నుండి 23 వరకు శిక్షణ కార్యక్రమం ఉన్నట్టు భీమదేవరపల్లి ఎంపీడీవో వీరేశం తెలిపారు. ఐదు రోజులపాటు జరిగే ఈ శిక్షణ,ఈటిసి హసన్పర్తి నందు జరుగుతుందని, సర్పంచ్ లు ఈ శిక్షణా కార్యక్రమానికి హాజరుకావాలని ఎంపీడీవో ఒక ప్రకటనలో తెలిపారు. శిక్షణా సమయం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ఉంటుందని అన్నారు.

## మున్సిపల్ పోలింగ్ కేంద్రాల పరిశీలన

### జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్



**ధర్మపురి ప్రతినిధి, జనవరి 16 ( నినాదం):**
రానున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ధర్మపురి పరిధిలో ఏర్పాటు చేయనున్న ఎన్నికల పోలింగ్ కేంద్రాలను శుక్రవారం జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులను సమగ్రంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఓటర్లకు అవసరమైన అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని , దివ్యాంగులకు వికలాంగులకు ఎన్నికల కమీషన్ ఇచ్చిన ఆదేశాల ప్రకారం తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. భద్రతా ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ఎన్నికలు శాంతియుతంగా సజావుగా నిర్వహించే విధంగా అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. ఈ పరిశీలనలో జగిత్యాల ఆర్డీవో మధు సూదన్, శిక్షణ డిప్యూటీ కలెక్టర్ హరిణి, తహసీల్దార్ అరుకొండ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ ,తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో

# ఘనంగా సంక్రాంతి సంబరాలు



**కరీంనగర్, జనవరి 16(నినాదం):**
జిల్లా కలెక్టర్ శ్రీమతి పమేలా సత్పతి క్యాంప్ కార్యాలయంలో గురువారం సంక్రాంతి పండుగను సంప్రదాయబద్ధంగా ఘనంగా నిర్వహించారు. పల్లె సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సంక్రాంతి వేడుకలు ఉత్సాహంగా సాగాయి. ఈ సందర్భంగా కార్యాలయ ప్రాంగణాన్ని రంగు రంగుల ముగ్గులతో అలంకరించగా, సిబ్బంది పండుగ వాతావరణంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ, సంక్రాంతి పండుగ మన సంస్కృతి, సంప్రదాయాలను గుర్తు చేసే ముఖ్యమైన పర్వదినమని తెలిపారు. వ్యవసాయం, ప్రకృతి, కుటుంబ బంధాల ప్రాధాన్యతను ఈ పండుగ ప్రతిబింబిస్తుందన్నారు. అధికారులు, ఉద్యోగులతో కలెక్టర్ ఆత్మీయంగా మమేకమై పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఉద్యోగుల మధ్య ఐక్యత మంచి వాతావరణం పెంపొందించేలా వేడుకలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ అధికారులు, సిబ్బంది సంక్రాంతి సంబరాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.

## వైభవంగా వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలు


### -ప్రత్యేక ఆకర్షణగా కొత్తపల్లి రథాలు



**భీమదేవరపల్లి జనవరి 16 (నినాదం);**
హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని కొత్త కొండలో వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి స్వామివారి దర్శనం కోసం భక్తులు గంటల తరబడి క్యూ కట్టారు. భక్తులు అధికం కావడంతో శీఘ్ర దర్శనం, విఐపి క్యూలైన్లు సైతం కిక్కిరిసిపోయాయి. జాతరలోని దుకాణాలు, రంగులరాట్నం, సర్కస్ తదితర షాపులన్నీ రద్దీగా మారాయి. జాతరలో భక్తుల సౌకర్యార్థం వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు. భక్తులకు ఇబ్బందులు వాటిల్లకుండా ఆలయ చైర్మన్ అశోక్ ముఖర్జీ, ఈవో కిషన్ రావు పూర్తి సదుపాయాలు కల్పించారు. మకర సంక్రాంతి పర్వదినం గురువారం అర్ధరాత్రి ఆనవాయితీ ప్రకారం వరంగల్ జిల్లా వేలేరు కు చెందిన యాదవులు డబ్బు చప్పుళ్ళు, శివసత్తులు నృత్యాల మధ్య మేకల బండితో ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేశారు. అనంతరం ఎడ్లబండ్లతో వచ్చిన భక్తులు ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. స్వామివారి గుట్టపైన కొలువుదీరిన వీరభద్ర స్వామి ఆత్మలింగం ఆలయంలో దివ్యాలంకరణ పూజలు జరిగాయి. గుట్టపైకి వెళ్ళిన భక్తులు ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. గుట్టపైకి వెళ్లి ప్రకృతి రమణీయతను వీక్షించేందుకు యువత పోటీపడ్డారు. మాజీ ప్రధాని దివంగత పీవీ నరసింహారావు స్వగ్రామం వంగర లోని అతని ఇంటి నుంచి కొత్త కొండకు ఎడ్ల బండి రథం మకర సంక్రాంతి రోజున వెళ్లడం అనవాయతీగా వస్తుంది. ఈ ఏడాది సైతం ఎడ్ల బండి రథాన్ని అందంగా అలంకరించారు. శివ సత్తుల నృత్యాలు, మహిళల కోలాటాల నడుమ ఎడ్ల బండి రథాన్ని కొత్తకొండకు గ్రామస్తులు అంగరంగ వైభవంగా సాగనంపారు.

**కొత్త కొండకు కొత్తపల్లి రథాలు**
బండెనుక బండి కట్టి పదహారు బండ్లు కట్టి అనే చందంగా కొత్తపల్లి నుంచి కొత్తకొండకు వెళ్లిన ఎడ్లబండ్లు రథాలను తలపించాయి. ప్రతి ఏటా మాదిరిగానే ఈ ఏడాది సైతం సుమారు 72 వరకు ఎడ్లబండ్లను బంతిపూలతో వివిధ రంగులతో అందంగా అలంకరించి రథాలుగా తీర్చిదిద్దారు. కొత్తకొండ వరకు సాగిన ఎడ్ల బండి రథాలను తిలకించేందుకు ప్రజలు దారి వెంట బారులు తీరారు. హిందూ, ముస్లిం అనే భేదం లేకుండా ఎడ్ల బండ్లతో వచ్చి ఆలయ ప్రదక్షిణలు చేసి మత సామరస్యానికి ప్రతీకగా నిలిచారు.

## ఘనంగా మాజీ మంత్రి జైపాల్ రెడ్డి జయంతి



**మహేశ్వరం జనవరి 16 (నినాదం):**
కేంద్ర మాజీ మంత్రి, మేధావి స్వర్గీయ సూదిని జైపాల్ రెడ్డి 84వ జయంతి సందర్భంగా రాష్ట్ర గిరిజన సేవా సంఘం అధ్యక్షులు వి. హనుమ నాయక్ నివాళులర్పించారు. సూదిని జైపాల్ రెడ్డి ఆశయాలను కొనసాగిద్దాం శుక్రవారం హైదరాబాద్లోని పీవీ మార్గ్ నెక్లెస్ రోడ్ లోని వారి స్మారక స్థలమైన స్ఫూర్తి స్థల్ కేంద్ర మాజీ మంత్రి, పార్లమెంటేరియన్ స్వర్గీయ సూదిని జైపాల్ రెడ్డి గ 84 వ జయంతి సందర్భంగా రాష్ట్ర గిరిజన సేవా సంఘం అధ్యక్షులు వి.హనుమ నాయక్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారితో కలిసి ఘనంగా నివాళులర్పించారు. గిరిజనుల పట్ల మమకారం: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనూ, కేంద్ర మంత్రిగా ఉన్నప్పుడు కూడా గిరిజన ప్రాంతాల అభివృద్ధికి, వెనుకబడిన వర్గాల సంక్షేమానికి ఆయన ఎంతో కృషి చేశారన్నారు.

# నగరంలో బంగారు స్వామినాథన్ విగ్రహ ఆవిష్కరణ

## ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్ ఘాటైన హెచ్చరిక



**కరీంనగర్, జనవరి 16(నినాదం):**
ఎంప్లాయిస్ జేఏసి చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సభలో శుక్రవారం రోజున టీఎన్జీవోల సంఘ భవనంలో తెలంగాణ ఎన్జీవోల సంఘం మాజీ అధ్యక్షులు దివంగత బంగారు స్వామినాథన్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్, టీఎన్జీవోల ప్రధాన కార్యదర్శి ఎస్.ఎం. హుస్సేని (ముజీబ్) ముఖ్య అతిథులుగా పాల్గొని స్వామినాథన్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బంగారు స్వామినాథన్ సేవలను గుర్తుచేసుకుంటూ పలువురు నాయకులు ఘన నివాళులు అర్పించారు. అదేవిధంగా, స్వామినాథన్ సతీమణి కి సంఘం తరఫున లాంఛనప్రాయంగా నగదు సహాయంతో పాటు బట్టలను అందజేశారు. ఉద్యోగ సంఘాల మధ్య విభేదాలకు ప్రభుత్వం దూరంగా ఉండాలి, ఈ సందర్భంగా ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల మధ్య ఐక్యతను భంగపెట్టేలా ఉద్యోగ సంఘాల మధ్య చిచ్చు పెట్టి పరస్పర విభేదాలు సృష్టించే ప్రయత్నాలను ప్రభుత్వం తక్షణమే విరమించుకోవాలని ఘాటుగా హెచ్చరించారు. తెలంగాణ ఎంప్లాయిస్ జేఏసీ ఆధ్వర్యంలో ఉద్యోగుల సమస్యలను సమగ్రంగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం, ప్రస్తుతం ఒకే ఒక్క ఉద్యోగ సంఘాన్ని ప్రత్యేకంగా దగ్గర చేసుకుని, దానికి మాత్రమే వత్తాసు పలుకుతూ, మిగిలిన ఉద్యోగ సంఘాలను నిర్లక్ష్యం చేయడం తీవ్ర అభ్యంత రకరమని ఆయన విమర్శించారు. ఈ విధానం వల్ల ఉద్యోగుల్లో అయోమయం, అసంతృప్తి పెరిగి రాష్ట్రవ్యాప్తంగా ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడే ప్రమాదం ఉందన్నారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా నిలిచి పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగుల శ్రేయస్సును కాపాడడమే ఉద్యోగ సంఘాల ప్రధాన లక్ష్యమని, అలాంటి సంఘాలను ప్రభుత్వం సమానంగా గౌరవించి హక్కుల సాధనలో భరోసాగా నిలవాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని ఆయన స్పష్టం చేశారు. ఉద్యోగ సంఘాల మధ్య విభేదాలు రెచ్చగొట్టి పక్కన నిలబడి చూస్తే టీఎన్జీవోల సంఘం ఎట్టి పరిస్థితుల్లోనూ మౌనంగా ఉండబోదని హెచ్చరించారు. ఉద్యోగులు, ఉద్యోగ సంఘ నాయకులు అనుభవజ్ఞులని, వారు ఎన్నో ప్రభుత్వాలను చూసి ప్రజలకు సేవలందించారని పేర్కొంటూ, అలాంటి వారిని చులకనగా చూడడం ప్రజాస్వామ్య వ్యవస్థకే మచ్చ తెచ్చే చర్యగా మారుతుందని మారం జగదీశ్వర్ తెలిపారు. ఉద్యోగులను కేవలం పనిముట్లుగా చూడడం, ఉద్యోగ సంఘాలను విభజన రాజకీయాలకు ఉపయోగించడం తగదని, అలా చేస్తే ప్రభుత్వానికే తీవ్ర పరిణామాలు ఎదురవుతాయని హెచ్చరించారు. ప్రభుత్వం ఇప్పటికైనా తన వైఖరిని మార్చుకుని తెలంగాణ ఎంప్లాయిస్ జేఏసీని వేదికగా చేసుకొని ఉద్యోగ సంఘాలన్నింటితో సమన్వయం పాటిస్తూ సమస్యలను పరిష్కరించాలని సూచించారు. కాబోయే రోజుల్లో ఉద్యోగుల హక్కుల సాధన విషయంలో టీఎన్జీవోల సంఘం ఎట్టి పరిస్థితుల్లోనూ వెనుకడుగు వేయదని, అవసరమైతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమ కార్యాచరణకు సిద్ధంగా ఉంటామని తెలిపారు. ఉద్యోగుల గౌరవం, హక్కులు, భద్రత కోసం ముందువరుసలో నిలబడి పోరాటం చేస్తామని ఆయన స్పష్టం చేశారు. అదే విధంగా ఉద్యోగుల సమస్యలపై మారం జగదీశ్వర్ గారు మాట్లాడుతూ, చాలాకాలంగా పెండింగ్లో ఉన్న ఉద్యోగుల బిల్లుల సమస్యను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. నెలకు కనీసం రూ. 1500 కోట్లను విడుదల చేస్తూ, అత్యవసర బిల్లుల క్లియరెన్స్కు ప్రత్యేకంగా గ్రీన్ ఛానల్ ఏర్పాటు చేయాలని కోరారు. అదే విధంగా ఉద్యోగులకు రావాల్సిన సరెండర్ లీవ్ బిల్లులు, జీపీఎఫ్ బిల్లులు మరియు ఇతర అన్ని బిల్లులను సత్వరమే విడుదల చేసి ఉద్యోగులకు న్యాయం చేయాలని తెలిపారు. రిటైర్డ్ ఉద్యోగుల రావలిసిన బకాయిలు వెంటనే విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టి ఎన్జీవోల సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి సంగేం లక్ష్మణరావు, కేంద్ర సంఘం నాయకులు వెంకటేశ్వర్లు, ముత్యాల సత్యనారాయణ గౌడ్, ముప్పిడి కిరణ్ కుమార్, రవీందర్ రెడ్డి, నాగుల నరసింహస్వామి, గూడ ప్రభాకర్ రెడ్డి, రాగి శ్రీనివాస్, మామిడి హరికృష్ణ, సర్దార్ హర్మేందర్ సింగ్, మేన్నేని సందీప్ రావు ఇరుమల్ల శారద, లేంకల సబితా రెడ్డి, గంగారపు రమేష్ గౌడ్, సునీతా, మారుపాక రాజేష్ భరద్వాజ్ అధ్యక్షులు కరీంనగర్ పట్టణం. తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల పనులు వేగవంతం చేయాలి



**ధర్మపురి ప్రతినిధి జనవరి 16 ( నినాదం):**
ధర్మపురి మండల కేంద్రంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పనులను వేగవంతం చేసి త్వరితగతిన పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ధర్మపురి మండల కేంద్రంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను కలెక్టర్ బి. సత్యప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని మంజూరైనా ఇందిరమ్మ ఇండ్లను పూర్తిస్థాయిలో గ్రౌండింగ్ చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా నిర్మించుకునే ప్రతి ఇంటికి తెలంగాణ ప్రభుత్వం 5 లక్షల రూపాయలు అందజేస్తుందని లబ్ధిదారులు తెలిపారు. ఇండ్ల నిర్మాణ పనుల కోసం జగిత్యాల ప్రాంతంలో ప్రభుత్వ ఇసుక బజార్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు ఈ విషయాన్ని లబ్ధిదారులకు తెలియజేయాలనీ అధికారులను ఆదేశించారు. ఇటుక, కంకర, బేస్మెంట్ పై ధరల నియంత్రణ ఇండ్ల లబ్ధిదారులకు ధరలు అనుగుణంగా ఉండేలా అధికారులు కమిటీ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు .గడువులోపు వారికి కేటాయించిన టార్గెట్లను సకాలంలో పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ భవనాలు ప్రభుత్వం నిర్దేశించిన పరిణామం కలిగి ఉండాలని లబ్ధిదారులకు మరియు నిర్మాణాన్ని సకాలంలో నిర్మించుకునేందుకు కావాల్సిన మేస్త్రీలు, కార్మికులను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు .ఆర్థిక పరమైన సమస్యలుంటే ఐకేపి, మెప్మా సహకార సంఘాల ద్వారా రుణాలు పొందాలని సూచించారు. దశలవారిగా లబ్ధిదారులకు బిల్లులు చెల్లింపు నేరుగా ఆధార్ లింక్ చేయబడిన లబ్ధిదారుడి ఖాతాలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. ధర్మపురి పట్టణ కేంద్రంలోని పలు మార్కింగ్, బెస్మెంట్, స్లాబ్ లెవెల్ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించి ఇళ్ల లబ్ధిదారులతో నేరుగా మాట్లాడుతూ ఇళ్ల నిర్మాణాలు త్వరగా పూర్తిచేసి గృహప్రవేశం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీవో మధు సూదన్, శిక్షణ డిప్యూటీ కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, హౌసింగ్ డిఈ భాస్కర్, ఎమ్మార్వో శ్రీనివాస్, ఎంపిడివో, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# మహారాష్ట్ర మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి గెలుపు

### జమ్మికుంట లో బిజెపి నేతల సంబరాలు..



**జమ్మికుంట జనవరి 16 (నినాదం):**
మహారాష్ట్రలో జరిగిన మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికలలో మొత్తం 227 మున్సిపాలిటీలకు గాను 150 పైగా మున్సిపాలిటీలను బిజెపి పార్టీ కైవసం చేసుకుందని, బిజెపి పార్టీ అత్యధిక సంఖ్యలో మున్సిపాలిటీల గెలుపును హర్షిస్తూ జమ్మికుంట పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు ఆధ్వర్యంలో టపాసులు కాల్చి, స్వీట్ పంపిణీ చేశారు, ఈసందర్భంగా కొలకాని రాజు, ఆకుల రాజేందర్, మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్ లు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సారథ్యంలో దేశంలో ఏ ఎన్నిక జరిగిన ప్రజలు బిజెపి పార్టీని ఆదరిస్తున్నారని, నేడు మహారాష్ట్ర లో వెలువడిన మున్సిపల్ ఎన్నికల ఫలితాలు దీనికి నిదర్శనం అని, 227 మున్సిపాలిటీల్లో దాదాపు 150 పైగా మున్సిపల్ చైర్మన్ లను గెలుచుకుందని, తెలంగాణ రాష్ట్రంలో గత పది సంవత్సరాల బిఆర్ఎస్, రెండు సంవత్సరాల కాంగ్రెస్ పాలన పై ప్రజలు విరక్తి చెందారని, ఎన్నికల హామీలను కాంగ్రెస్ పార్టీ అమలు చేయడం లేదని, నిరుపేదలకు ఇళ్ళ స్థలాలు, ఇళ్ళు ఇవ్వకుండా, రైతులకు రైతు బంధు నిధులు ఇప్పటి వరకు వేయలేదని, అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ పార్టీ, బిఆర్ఎస్ పార్టీలు రెండు మోసం చేశాయని, వీటికి బుద్ధి చెప్పడానికి తెలంగాణ ప్రజలు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. రేపు తెలంగాణ రాష్ట్రంలో జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో కూడా ప్రజలు నరేంద్ర మోడీ, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ గార్ల అభివృద్ధిని చూసి, కేవలం కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులతోనే మున్సిపాలిటీలు అభివృద్ధి చెందుతాయని, అవినీతి రహిత పాలన బిజెపి పార్టీకి మాత్రమే సాధ్యం కాబట్టి జమ్మికుంట మున్సిపాలిటీ ప్రజలు బిజెపి పార్టీని ఆదరించాలని కోరారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షులు సంపెల్లి సంపత్ రావు, రాజేష్ ఠాకుర్, బచ్చు శివన్న, పల్లెపు రవి, ఇటుకాల స్వరూప, నిరూపరాణి, బూరుగుపల్లి రాము, యాంసాని సమ్మయ్య, ఈశ్వర్, పత్తి జనార్ధన్ రెడ్డి, ఆకుల పోచయ్య, తిరుపతి, పొనగంటి రవి, గుర్రం పరుశురాం, గట్టు రాకేష్, ఆవాంచ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎఆర్టియు క్యాలెండర్ ఆవిష్కరణ



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, జనవరి 16 (నినాదం):**
పిఆర్టియు క్యాలెండర్, డైరీ లను శుక్రవారం జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే చేతులమీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు తౌటం శ్యాంసుందర్, జిల్లాప్రధాన కార్యదర్శి ముడిమడుగుల తిరుపతి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు కటకం మధుకర్, రాష్ట్ర కార్యదర్శి మామిడాల తిరుపతయ్య, రాష్ట్ర కార్యదర్శి రవి, జిల్లా కార్యదర్శి మదాసు శ్రీనివాస్, జిల్లా కోశాధికారి చిలుకూరి రవీందర్, జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి చల్లూరి రమేష్, కాగజ్నగర్ మండల అధ్యక్షుడు బావండ్లపెల్లి స్వామి, రెబ్బెన ప్రధాన కార్యదర్శి విజేష్, ఆసిఫాబాద్ మండల అధ్యక్షుడు దుర్గం మారుతి, వాంకిడి మహిళా అధ్యక్షురాలు శోభారాణి, ఉపాధ్యాయ మిత్రులు సులేమాన్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# దుర్గమ్మ జాతరను విజయవంతం చేయండి



**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 16 (నినాదం) :** శ్రీ శ్రీ శ్రీ దుర్గాదేవి దేవాలయం లో ఈనెల 21 నుండి 23వ తేదీ వరకు దుర్గాదేవి దేవాలయ 4వ వార్షికోత్సవ సందర్భంగా దుర్గమ్మ జాతర నిర్వహిస్తున్నామని ఆలయ అధ్యక్షులు అమంద్ విజయ్ కృష్ణ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 21వ తేదీ బుధవారం నుండి 23వ తేదీ వసంత పంచమి వరకు గుమస్తా కాలోని శ్రీ దుర్గాదేవి దేవాలయం ఉత్సవాలు కొనసాగుతాయన్నారు. ఈ సందర్భంగా వాటి యొక్క కరపత్రాలను ఆవిష్కరణ చేశారు. 21న బుధవారం ఉదయం బోనాలతో కార్యక్రమం ప్రారంభమవతుందన్నారు. ఈ కార్యక్రమాలకు ఇందూరు ప్రజలు విచ్చేసి విజయవంతం చేయ వలసిందిగా ప్రజలను కోరారు. బ్రాహ్మశ్రీ శ్రీవిద్యఉపాసకాలు రాజశేఖర్ శర్మ ఆధ్వర్యంలో కొనసాగుతాయన్నారు. పెద్ద ఎత్తున భక్తులు హాజరై అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు. కోశాధికారి ధాత్రిక వేణుగోపాల్, కార్యదర్శి అమంద్ రాజేష్, సభ్యులు గంగోనె సంతోష్, పంద్రావీసం హరీష్, దయవార్ మురళి కాలోని వాసులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ విలీన చట్టాన్ని వెంటనే అమలు చేసి కార్మికులకు న్యాయం చేయాలి

**ఆర్మూర్, జనవరి 16 ( నినాదం):** నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ ఆర్టీసీ డిపో, ఆర్టీసీ కార్మికులు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థను ప్రభుత్వంలో విలీనం చేస్తూ తీసుకువచ్చిన చట్టం కాగితాలకే పరిమితమైందని ఆర్మూర్ ఆర్టీసీ డిపో పరిధిలోని ఆర్టీసీ కార్మికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. యాక్ట్ 7 ఆఫ్ 2023ను వెంటనే అమలు చేసి కార్మికులకు న్యాయం చేయాలని ఆర్టీసీ కార్మికులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. తక్షణమే ఆర్టీసీని ప్రభుత్వంలో వినం చేసి చట్టాన్ని అమలు చేసి ఆర్టీసీ కార్మికులకు న్యాయం చేయాలంటూ ఆర్టీసీ కార్మికులు పెద్ద ఎత్తున పోస్ట్ కార్డుల ఉద్యమానికి శ్రీకారం చుట్టారు. గత ప్రభుత్వ హయాంలో అమలుకు నోచుకోని చట్టాన్ని, ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తూ తీసుకొచ్చిన విలీనం బిల్లుపై 14-09-2023- నాటి గవర్నర్ సంతకం చేసిన విషయం అందరికీ తెలిసిన విధితమే. గెజిట్ విడుదల అయినప్పటికీ, చట్టం ఆమోదం పొంది సుమారు రెండు సంవత్సరాలు గడిచిపోతున్న ఇప్పటికీ క్షేత్రస్థాయిలో నూతన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వీలిన ప్రక్రియ పూర్తి చేయడంలో శ్రద్ధ చూపడం లేదని ఆర్టీసీ కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నూతన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే తమ సమస్య పరిష్కరించి అన్ని విధాల ఆర్టీసీ కార్మికులకు న్యాయం చేస్తుందని ఎంతో ఆశ పెట్టుకున్నామని ఆర్టిసి కార్మికులు పేర్కొన్నారు. దీంతో కార్మికులకు రావాల్సిన ప్రభుత్వ ప్రయోజనాలు ఆర్టీసీ కార్మికులు పొందడం లేదని, ఉద్యోగ భద్రత పై ఆందోళన చెందుతున్నామని ఆర్టీసీ కార్మికులు పేర్కొన్నారు. వేలాది మంది ఆర్టీసీ కార్మికుల, వారి కుటుంబాల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని, వెంటనే చట్టాన్ని అమలు చేసేందుకై యుద్ధ ప్రతిపాదికన అమలు చేసేలా ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లేందుకు, గవర్నర్ సైతం జోక్యం చేసుకొని ఆర్టీసీ కార్మికులకు న్యాయం జరిగేందుకై పోస్టు కార్డుల ఉద్యమం చేపట్టడం జరిగిందన్నారు. ఇట్టి పోస్ట్ కార్డులను రాజ్ భవన్ కు పంపి తమ నిరసన, విజ్ఞప్తిని పోర్టు కార్డుల ఉద్యమ ద్వారా తెలియజేస్తున్నామని ఆర్టిసి కార్మికులు తెలిపారు. యాక్ట్ సెవెన్ ఆఫ్ 2023 ప్రకారం వీలిన ప్రక్రియను వెంటనే ప్రభుత్వం, అటు గవర్నర్ సమిష్టిగా కలిసి వెళ్లిన ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలన్నారు. అంతేకాకుండా ప్రభుత్వ ఉద్యోగులతో పాటు సమానంగా ఆర్టీసీ కార్మికులకు వేతనాలు, ఉద్యోగ భద్రత, పలు సౌకర్యాలు కల్పించాలన్నారు. వీలిన ప్రక్రియలో జరుగుతున్న జాప్యంపై ప్రభుత్వం స్పష్టమైన వివరణ కార్మికులకు అందించాలన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఈ ప్రక్రియను వేగవంతం చేసి న్యాయం చేయాలని ఆర్టిసి కార్మికులు పేర్కొంటున్నారు. ఒకవేళ ప్రభుత్వం కానీ, గవర్నర్ కానీ తమ ఆర్టీసీ కార్మికులకు న్యాయం చేయకపోతే తమ ఆర్టీసీ కార్మికుల పోరాటం ఆగదని, ఆర్టీసీ కార్మికులకు న్యాయం జరిగేవరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని ఆర్టీసీ డిపో పరిధిలోని ఆర్టీసీ కార్మికులు తెలియజేశారు.

## వందేళ్ల స్ఫూర్తితో ప్రజాపోరాటాలకు మరింత పదును పెడదాం

- పోరాటాల ఖిల్లా.. ఖమ్మం సభకు కదలండి
- ఖమ్మం నగరాన్ని ఎర్ర సంద్రంలా మారుద్దాం

-సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా



**కొత్తగూడెం, జనవరి16(నినాదం):**
వందేళ్ల స్ఫూర్తితో ప్రజాపోరాటాలకు మరింత పదును పెడదామని, ఖమ్మం నగరంలో సిపిఐ శతాబ్ది ముగింపుబహిరంగ సభను వేదికగా చేసుకునేందుకు సంసిద్ధులు కావాలని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. ఈ నెల 18న ఖమ్మం నగరంలో జరిగే శతాబ్ది ముగింపు సభను జయప్రదం చేయాలని కోరుతూ శుక్రవారం కొత్తగూడెం పట్టణపరిధిలోని వన్నందాస్ గడ్డ, పాతకొత్తగూడెం, బర్మా క్యాంపు, ప్యూన్ బస్తి, బూడిదగడ్డ, మేదరబస్తీ, ప్రగతి నగర్, లక్ష్మీదేవిపల్లి మండల పరిధిలోని సీతారాంపురం గ్రామాల్లో జరిగిన ప్రచార సభల్లో అయన పాల్గొని మాట్లాడారు. దేశంలో మతోన్మాద, కార్పొరేట్ శక్తుల ఆగడాలను అడ్డుకోగల శక్తి కేవలం ఎర్రజెండాకే ఉందన్న విషయాన్ని ఈ వందేళ్ల చరిత్ర నిరూపించిందని ఆయన స్పష్టం చేశారు. ఖమ్మంలో ప్రదర్శించబోయే వేలాది మంది క్రమశిక్షణాయుత రెడ్ షర్ట్ వాలంటీర్ల కవాతు, విప్లవ గీతాల సాంస్కృతిక ప్రదర్శనలు పీడిత వర్గాల్లో నూతన ఉత్తేజాన్ని నింపుతాయని తెలిపారు. ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేసి ఈ సభను సక్సెస్ చేయాలని కోరారు. ఇప్పటికే విస్తృతంగా ప్రచారం పూర్తిచేశామని, కరపత్రాలు, పోస్టర్లుద్వారా సమాచారాన్ని చేరవేశామని, లక్షమంది జిల్లా నుంచి ఖమ్మం తరలివెళ్లేందుకు సిద్ధమవుతున్నారని తెలిపారు.

# నినాదం

తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

శనివారం 16 జనవరి 2026


## ప్రజలు భాజపా వైపు చూస్తున్నారు




**ధర్మపురి ప్రతినిధి జనవరి 16 ( నినాదం):** భారతదేశ ప్రజలు దేశ , రాష్ట్ర రాజకీయాలను ఎప్పటికప్పుడు గమనిస్తూ దేశ అభివృద్ధికై పాటుపడే పార్టీ అయిన భాజపాకు మహారాష్ట్ర లో పట్టం కట్టారని పట్టణ భాజపా అధ్యక్షుడు గాజు భాస్కర్ అన్నారు.మహారాష్ట్ర మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి కూటమి భారీ ఘనవిజయం సాధించిన సందర్భంగా శుక్రవారం బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో స్థానిక గాంధీ విగ్రహం వద్ద టపాకాయలు పేల్చి సీట్ల పంపిణీ చేసి విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా గాజు భాస్కర్ మాట్లాడుతూ రానున్న తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో , ధర్మపురి మున్సిపల్ లో భారతీయ జనతా పార్టీ విజయ కేతనం ఎగురవేస్తుందన్న ధీమా వ్యక్తంచేశారు ప్రజలందరూ బిజెపి వైపే చూస్తున్నారని కాంగ్రెస్ కు ప్రత్యామ్యాయం బిజెపి పార్టీ మాత్రమే అని ప్రజలు ఆలోచిస్తున్నారని తెలిపారు.రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కూడా ధర్మపురి ప్రజలు బిజెపి వైపే మొగ్గుచూపుతూ బిజెపికి ఓట్లు వేసి భారీ విజయం అందిస్తారని ఆశాభావం వ్యక్తం చేసారు .ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బెజ్జారపు లవన్,పట్టణ ప్రధాన కార్యదర్శిలు తిరుమందాస్ సత్యనారాయణ, ఉపాధ్యక్షులు వెనగందుల ప్రణీత్ సీనియర్ నాయకులు బండారి లక్ష్మణ్ , స్తంభంకాడి శ్యామ్, పానుగంటి రవి, గుండ రాజేశ్వర్ బిజెపి, బీజేవైఎం కార్యకర్తలు మండలోజీ సూరజ్, తోట శ్రీనివాస్, ఒడ్డేటి అంజన్న, సోమిశెట్టి శివ సాయి, కార్యదర్శులు ఠాగూర్ రాకేష్, సంపత్ కలకోట రాజు, సోషల్ మీడియా ఇన్చార్జి కాశెట్టి హరీష్, అనువండ్ల శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన ఖానాపురం యూత్ మెగా క్రికెట్ టోర్నమెంట్



**ఖానాపురం జనవరి16( నినాదం) :**
సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ఖానాపురం గ్రామ యువత ఆధ్వర్యంలో నిర్వహించిన "ఖానాపూర్ క్రికెట్ ప్రీమియం లీగ్-2026" ఫైనల్ మ్యాచ్ కు ముఖ్య అతిథిగా ఖానాపురం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ దాసరి రమేష్ హాజరయ్యారు.ఈ సందర్భంగా సర్పంచ్ దాసరి రమేష్ మాట్లాడుతూ... యువతలో ఐక్యమత్యం సోదర భావం పెరగడం, మానసిక ఉల్లాసం కోసం క్రీడా పోటీలు గ్రామంలో ఏర్పాటు శుభ సూచకమని అన్నారు. ఈరోజు గ్రామ యూత్ మెగా క్రికెట్ టోర్నమెంట్ విజయవంతం కోసం యువత ఎంత కష్టపడి పని చేశారో.. రేపు గ్రామ అభివృద్ధిలో అంతే భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ లో ప్రథమ బహుమతి సాధించిన ఖానాపూర్ యువతకు రూ 20,000 ఫ్రైజ్ మనీ మరియు షీల్డ్ ను సర్పంచ్ చేతుల మీదుగా ప్రధాన చేయడం జరిగింది. టోర్నమెంట్ లో ద్వితీయ బహుమతి ఖానాపురం హనుమాన్ యూత్ వారు గెలుపొందగా రూ10,000 మరియు షీల్డ్ ను అందజేశారు. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ కామని ప్రవీణ్, ఎమర్జింగ్ మ్యాన్ అవార్డు తూనం మల్లికార్జున్ కు సర్పంచ్ దాసరి రమేష్ దాతలు గంగాపురం రమేష్, వల్లెపు శ్రీనివాస్, నంద్యాల వినయ్ రెడ్డి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో యూత్ నిర్వాహకులు, గ్రామ యువత, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మద్దిమడుగు వీర హనుమాన్ మందిరం వద్ద సంత్ సేవలాల్ మహారాజ్ భారీ విగ్రహం -- స్థల పరిశీలన



**మహేశ్వరం, జనవరి 16 (నినాదం):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మద్దిమడుగు వీర హనుమాన్ మందిరం సమీపంలో శ్రీ శ్రీ శ్రీ సంత్ సేవలాల్ మహారాజ్ భారీ విగ్రహం ఏర్పాటు చేసి ప్రత్యేక మందిరం నిర్మించాలని సూచించిన నేపథ్యంలో, సంబంధిత ప్రజాప్రతినిధులు అక్కడి స్థలాన్ని పరిశీలించారు. సీఎం పిలుపుమేరకు నిర్వహించిన ఈ స్థల పరిశీలనలో దేవరకొండ ఎమ్మెల్యే, డిప్యూటీ స్పీకర్ బాలు నాయక్, అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ పాల్గొన్నారు. వీరితో పాటు మాజీ కార్పొరేటర్, ఏఐబీఎస్ఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు, ఏంఎంసీ జిఎస్ ఇంద్రావత్ రవి నాయక్ కూడా హాజరయ్యారు.సంత్ సేవలాల్ మహారాజ్ విగ్రహం మరియు మందిరం నిర్మాణం ద్వారా ఆధ్యాత్మిక చైతన్యం పెంపొందించడంతో పాటు, సామాజిక ఐక్యతను బలోపేతం చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని నేతలు తెలిపారు. స్థల అనుకూలత, మౌలిక సదుపాయాలు, భవిష్యత్ అభివృద్ధి అంశాలను పరిశీలించి త్వరలోనే అధికారిక ప్రతిపాదనలు సిద్ధం చేసి పనులు ప్రారంభించనున్నట్లు సమాచారం.ఈ ప్రాజెక్ట్ అమలుతో ప్రాంతానికి ప్రత్యేక గుర్తింపు లభించడమే కాకుండా, భక్తుల రాకతో స్థానిక అభివృద్ధికి ఊతం లభిస్తుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## ఎర్రజెండాలు అన్నీ ఏకమై ఒక్కతాటిపైకి రావాలి

### -సూర్యచంద్రులు ఉన్నంతవరకు ఎర్రజెండా పోరాటం ఉంటుంది

### -సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కర్నాటి భాను ప్రసాద్



**పాలేరు జనవరి 16( నినాదం):** భారత దేశంలోని ఎర్ర జెండాలు అన్ని ఏకమై ఒక్కతాటిపై కి రావాలి అని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కర్నాటి భాను ప్రసాద్ పేర్కొన్నారు. నేలకొండపల్లి మండల కేంద్రంలోని కర్నాటి కృష్ణయ్య భవనంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.... మత రాజకీయాలతో అధికారులకు వచ్చిన బిజెపి తన విధానాలను మార్చుకోవాలని అన్నారు. 100 ఏళ్ల చరిత్ర గలిగిన కమ్యూనిస్టు పార్టీతో బిజెపిని పోల్చుకోవడం సిగ్గుచేటు అన్నారు. ఆపరేషన్ కగారు పేరుతో నక్సలిజాన్ని అంతం చేయాలని బిజెపి ఎంత ప్రయత్నం చేసినా సూర్యచంద్రులు ఉన్నంత వరకు ఎర్రజెండా పోరాటం ఉంటుందని ఆయన తెలిపారు. మనుషుల దోపిడికి గురైనంతకాలం, ఆర్తనాదాలు ఉన్నంతకాలం, ఆకలి మంటలు పోరాటాలు ఉన్నంతకాలం, అణచివేత ఉన్నంతకాలం ప్రశ్నించే గొంతకులుగా ఎర్రజెండాలు ఉంటాయని అన్నారు. ఎర్రజెండా మనుషుల రక్తం నుండి పుట్టింది అన్నారు. శ్రమకు తగిన ఫలితం దక్కాలని కర్షకుడిని రాజును చేయాలని బలహీన వర్గాలను అందలం ఎక్కించి వెట్టి చాకిరి బానిస బతుకులకు చరమగీతం పాడాలనే సిద్ధాంతాలతో కమ్యూనిస్టు పార్టీ పుట్టిందన్నారు. జనవరి 18న ఖమ్మం పట్టణ కేంద్రంలో ఐదు లక్షల మంది కార్యకర్తలు, దేశ విదేశీ నాయకులతో నిర్వహించే సిపిఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు భారీ బహిరంగ సభకు నేలకొండపల్లి మండల నుండి అధిక సంఖ్యలో ప్రజలు కార్యకర్తలు అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని కర్నాటి భాను ప్రసాద్ కోరారు.

# ధర్మపురిలో బీఆర్ఎస్‌కు మరో దెబ్బ

### -కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్, నాయకులు

### -పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన మంత్రి



**ధర్మపురి ప్రతినిధి జనవరి 16 (నినాదం) :**
ప్రముఖ పుణ్య క్షేత్రమైన జగిత్యాల జిల్లా ధర్మపురి మున్సిపాలిటీ పరిధిలో రోజు రోజుకూ రాజకీయం నాటకీయ పరిణామాల మధ్య వేడెక్కుతోంది. రానున్న 2027 గోదావరి పుష్కరాలను దక్షిణ భారత కుంభమేళా తరహాలో నిర్వహించాలని రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఇప్పటికే ప్రభుత్వానికి అభివృద్ధి కార్యక్రమాల రూపకల్పనతో ప్రతిపాదనలు అధికారులతో సిద్ధం చేసి పంపించారు. గోదావరి పుష్కరాల సందర్భంగా ధర్మపురి క్షేత్రంలో కోట్ల రూపాయల వ్యయంతో అభివృద్ధి పనులు జరిగే అవకాశం ఉండటంతో రానున్న మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి స్థానిక నాయకులు కూడా వారి వారి కార్యాచరణ ప్రణాళికలను అమలుచేస్తున్నారు. తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్‌లోకి నాయకుల చేరికలు పెరుగుతున్నాయి, ముఖ్యంగా ధర్మపురి లో రానున్న మున్సిపల్, జెడ్పీటీసి ఎంపీటీసీ ఎన్నికల నేపథ్యంలో స్థానిక నేతలు సైతం మంత్రాంగ రాజకీయాలకు తెరలేపారు. గత ప్రభుత్వ హయాంలో పదవులు పొందిన నేతలు , మహిళా ప్రజాప్రతినిధుల భర్తలు ఈ ఎన్నికల్లో కూడా తమ పదవులను కైవసం చేసుకోవడం కోసం తమ వంతు ప్రయత్నాలు ప్రారంభించారు. ఓవైపు ప్రజల విశ్వాసం, అభివృద్ధి పనుల కారణంగా కొందరు బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్‌లో చేరుతుంటే మరోవైపు గత ప్రభుత్వ పాలనలో చేసిన అభివృద్ధి పనుల బిల్లుల కోసం మరికొందరు నేతలు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. అలాగే ఇటీవల బీజేపీ నుండి కూడా కొందరు బీఆర్ఎస్‌లోకి వెళ్తున్నప్పటికీ, కాంగ్రెస్‌లోకి బీఆర్ఎస్ నాయకుల వలసలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఇది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంపై ప్రజలకు నమ్మకం పెరగడానికి నిదర్శనమని కాంగ్రెస్ నాయకులు చెబుతున్నారు. ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల సమయంలో ధర్మపురి మండలం కు చెందిన పలువురు సీనియర్ బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఊహించిన విధంగా కాంగ్రెస్ పార్టీ మద్దతు గల నాయకులు సర్పంచులు గా వార్డు మెంబర్లు గా అధిక సంఖ్యలో గెలుపొందారు. అప్పుడే ధర్మపురి బీఆర్ఎస్ పార్టీ కి గ్రామ స్థాయిలో పెద్ద దెబ్బ తగిలి పార్టీ శ్రేణుల్లో కలకలం మొదలైంది. దానిపైన సోషల్ మీడియాలో రకరకాల చర్చోపచర్చలు సైతం చోటుచేసుకున్నాయి. కాంగ్రెస్ ప్రతిపక్షంలో ఉన్న 10 సంవత్సరాల సమయంలో కాంగ్రెస్ పార్టీకి అండగా సోషల్ మీడియా కార్యకర్తలు గా పనిచేసిన పలువురు యువకులు ఈ బీఆర్ఎస్ నేతలు కాంగ్రెస్ పార్టీలో చేరడం జీర్ణించుకోలేక పోయారు. ఐతే తాజాగా ధర్మపురి బీఆర్ఎస్ పార్టీకి మరో ఎదురుదెబ్బ తగిలింది. గురువారం ఎంఎల్ఏ క్యాంపు కార్యాలయంలో పట్టణానికి చెందిన మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఇందారపు రామన్న తో సహా సీనియర్ బీఆర్ఎస్ నాయకులు మంత్రి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. నూతనంగా పార్టీలో చేరిన వారితో పాటు కాంగ్రెస్ పార్టీలోని సీనియర్ నాయకులందరినీ సమన్వయం చేస్తూ, ప్రతి కార్యకర్త గౌరవాన్ని కాపాడుతానని సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల్లో విశేష స్పందన పొందుతున్నాయని ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను చూసి నాయకులు తమ పార్టీలోకి వచ్చారని మంత్రి తెలిపారు. మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఇందారపు రామన్న, మాజీ కౌన్సిలర్లు అయ్యూరి వేణు, యూనస్,4 వార్డు కౌన్సిలర్ భర్త పురాణపు సాంబమూర్తి,స్తంభంకాడి రమేష్‌తో పాటు బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు,కార్యకర్తలు మంత్రి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మంత్రి లక్ష్మణ్ కుమార్ వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజాప్రయోజన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి స్వాగతం పలుకుతున్నామని తెలిపారు. నూతనంగా పార్టీలో చేరిన వారితో పాటు కాంగ్రెస్ పార్టీలోని సీనియర్ నాయకులందరినీ సమన్వయం చేస్తూ, ప్రతి కార్యకర్త గౌరవాన్ని కాపాడుతూ పార్టీని మరింత బలోపేతం చేస్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజల జీవితాల్లో నేరుగా మార్పు తీసుకొచ్చే విధంగా పలు చారిత్రక నిర్ణయాలు తీసుకున్నదని మంత్రి అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తుందన్నారు.ఈనెల 20వ తేదీన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ధర్మపురి మండలానికి రానున్నారని, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయనున్నట్లు తెలిపారు.రాబోయే రోజుల్లో ధర్మపురి నియోజకవర్గంలో స్పష్టమైన అభివృద్ధి, ప్రజలకు కనబడేలా పనిచేస్తానని మంత్రి స్పష్టం చేశారు.అలాగే 2027లో జరగనున్న ధర్మపురి పుష్కరాల దృష్ట్యా ఈ ప్రాంతాన్ని ఆధ్యాత్మిక--పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని కోరినట్లు కూడా మంత్రి వివరించారు.ఏది ఏమైనప్పటికీ ధర్మపురి గోదావరి పుష్కరాల సమయంలో వందల కోట్ల రూపాయల వ్యయంతో అభివృద్ధి పనులు చేపట్టనుందని అన్నారు.

## మున్సిపల్ పోలింగ్ కేంద్రాల పరిశీలన



**ధర్మపురి ప్రతినిధి, జనవరి 16 ( నినాదం):**
రానున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ధర్మపురి పరిధిలో ఏర్పాటు చేయనున్న ఎన్నికల పోలింగ్ కేంద్రాలను శుక్రవారం జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులను సమగ్రంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఓటర్లకు అవసరమైన అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని , దివ్యాంగులకు వికలాంగులకు ఎన్నికల కమీషన్ ఇచ్చిన ఆదేశాల ప్రకారం తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు.భద్రతా ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ఎన్నికలు శాంతియుతంగా సజావుగా నిర్వహించే విధంగా అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు.ఈ పరిశీలనలోజగిత్యాల ఆర్డీవో మధు సూదన్, శిక్షణ డిప్యూటీ కలెక్టర్ హరిణి, తహసీల్దార్ అరుకొండ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ ,తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల పనులు వేగవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్



**ధర్మపురి ప్రతినిధిజనవరి 16 (నినాదం):**
ధర్మపురి మండల కేంద్రంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పనులను వేగవంతం చేసి త్వరితగతిన పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం ధర్మపురి మండల కేంద్రంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను కలెక్టర్ బి. సత్యప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని మంజూరైనా ఇందిరమ్మ ఇండ్లను పూర్తిస్థాయిలో గ్రౌండింగ్ చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా నిర్మించుకునే ప్రతి ఇంటికి తెలంగాణ ప్రభుత్వం 5 లక్షల రూపాయలు అందజేస్తుందని లబ్ధిదారులు తెలిపారు. ఇండ్ల నిర్మాణ పనుల కోసం జగిత్యాల ప్రాంతంలో ప్రభుత్వ ఇసుక బజార్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు ఈ విషయాన్ని లబ్ధిదారులకు తెలియజేయాలనీ అధికారులను ఆదేశించారు.ఇటుక, కంకర, బేస్మెంట్ పై ధరల నియంత్రణ ఇండ్ల లబ్ధిదారులకు ధరలు అనుగుణంగా ఉండేలా అధికారులు కమిటీ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు .గడువులోపు వారికి కేటాయించిన టార్గెట్లను సకాలంలో పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ భవనాలు ప్రభుత్వం నిర్దేశించిన పరిణామం కలిగి ఉండాలని లబ్ధిదారులకు మరియు నిర్మాణాన్ని సకాలంలో నిర్మించుకునేందుకు కావాల్సిన మేస్త్రీలు, కార్మికులను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు .ఆర్థిక పరమైన సమస్యలుంటే ఐకేపీ, మెప్మా సహకార సంఘాల ద్వారా రుణాలు పొందాలని సూచించారు.దశలవారిగా లబ్ధిదారులకు బిల్లులు చెల్లింపు నేరుగా ఆధార్ లింక్ చేయబడిన లబ్ధిదారుడి ఖాతాలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. ధర్మపురి పట్టణ కేంద్రంలోని పలు మార్కింగ్, బెస్మెంట్, స్లాబ్ లెవెల్ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించి ఇళ్ల లబ్ధిదారులతో నేరుగా మాట్లాడుతూ ఇళ్ల నిర్మాణాలు త్వరగా పూర్తిచేసి గృహప్రవేశం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీవో మధు సూదన్, శిక్షణ డిప్యూటీ కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, హౌసింగ్ డిఈ భాస్కర్,ఎమ్మార్వో శ్రీనివాస్, ఎంపిడివో, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో ఓడిపోతామన్న భయంతోనే ఓట్ల గల్లంతు

### -భాజపా పట్టణ అధ్యక్షులు గాజుభాస్కర్



**ధర్మపురి ప్రతినిధి, జనవరి 15 ( నినాదం):**
కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఎన్నికల్లో ఓడిపోతామన్న భయంతోనే ఓట్లును తారుమారు చేయడమే కాకుండా గల్లంతు చేసారని భాజపా పట్టణ అధ్యక్షుడు గాజు భాస్కర్ ఆరోపించారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మీడియాతో భాజపా పట్టణ అధ్యక్షులు గాజుభాస్కర్ , జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా మొన్న జరిగిన ఓట్ల శుద్ధికరణలో అధికారుల నిర్లక్ష్య వైఖరి స్పష్టంగా కనిపిస్తోందని మండిపడ్డారు. అధికార దుర్వినియోగంతో కాంగ్రెస్ నాయకులు తమకు అనుకూలంగా ఉన్న ఓట్లని తమ వార్డులలో చేర్చుకోవడం , అనుకూలంగా లేని ఓట్లను ఇతర పార్టీలకు అనుకూలంగా ఉన్న ఓట్లను తొలగించడం వంటి దుశ్చర్యలకు పాల్పడ్డారని ఆరోపించారు. ఓడిపోతామనే భయంతో ఇలా చేయడం ఓటమికి నిదర్శనమని విమర్శించారు. శాసనసభ ఎన్నికల్లో పట్టణంలో ఉన్న ఓట్లు ఇప్పుడు లిస్టులో లేవని , సర్పంచ్ ఎన్నికల్లో గ్రామీణ ప్రాంతాల్లో ఓటు వేసిన వారికి మున్సిపల్ ఎన్నికల్లో ఓటు హక్కు ఎలా వచ్చిందని ప్రశ్నించారు. కావాలనే కొందరు పనిగట్టుకుని ఓట్ల తొలగింపు ప్రయత్నాలు చేశారని మండిపడ్డారు. కొందరు నాయకులు అధికారులను బెదిరింపులకు గురిచేస్తున్నారని ప్రచారం జరుగుతోందని అన్నారు మరి కొందరు అధికారులను రాజకీయ ప్రలోభాలకు గురిచేస్తున్నారని ఎన్నికల కమిషన్ పొందుపరచిన నియమాల ఉల్లంఘన జరిగినప్పటి అధికారులు స్పందించడం లేదన్నారు. రాజ్యాంగాన్ని విస్మరించడం సరికాదన్నారు. ఈ ఓట్ల గల్లంతు వ్యవహారాన్ని ధర్మపురి బిజెపి పట్టణ శాఖ తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. జరిగిన పొరపాట్లను, చేసిన తప్పులను సరిదిద్దుకోవాలని అధికారులకు చెప్పడం జరిగిందని అన్నారు. తప్పులు సరిదిద్దని ఎడల ప్రజల ఆగ్రహానికి గురైతారని హెచ్చరించారు. ఈ విషయమై బిజెపి పట్టణ శాఖ కార్యచరణ రూపొందిస్తోందని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గాజు భాస్కర్ జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి శ్రీనివాస్ జిల్లా కార్యదర్శి బెజ్జారపు లవన్,పట్టణ ప్రధాన కార్యదర్శిలు తిరుమందాస్ సత్యనారాయణ, సంఘీ మాధవ్ ,సీనియర్ నాయకులు బండారి లక్ష్మణ్, పల్లెర్ల సురేందర్, వీరవేణి మూర్తి, అప్పం శ్రీనివాస్,శ్యామ్ రావు నాగులు బిజెపి బీజేవైఎం కార్యకర్తలు మండలోజీ సూరజ్, సోమిశెట్టి శివ సాయి, కార్యదర్శులు ఠాగూర్ రాకేష్, కలకోట రాజు, సోషల్ మీడియా ఇన్చార్జి కాశెట్టి హరీష్, తదితరులు పాల్గొన్నారు.

## ఊరూరా సంక్రాంత్రి సంబురాలు..!



**పాలేరు జనవరి 16( నినాదం):**నేలకొండపల్లి మండలం లోని ఆయా గ్రామాలలో సంక్రాంత్రి సంబురాలు అంగరంగ వైభవంగా జరిగాయి. సంక్రాంత్రి ను పురష్కరించుకుని పలు గ్రామాలలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. మంగాపురతండా లో గిరిజనలు నృత్యాలతో ఆటా, పాటలతో సందడి చేశారు. సర్పంచ్ ధీరావత్ అశోక్ రాణి చెరువుమాధారం మత్స్యపారిశ్రామిక సహకార సంఘం ఉపాధ్యాక్షుడు ధరావత్ రాధాకృష్ణమూర్తి, సొసైటీ మాజీ చైర్మన్ బాలాజీ, గోబ్రియా నాయక్ తదితరులు పాల్గొన్నారు. రాయగూడెం సర్పంచ్ బోయిన వేణు ఆధ్వర్యంలో సంబరాలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం కనుమ సందర్భంగా రైతులు పశువులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## కొత్తకొండ ఆలయంలో నందీశ్వరునికి అభిషేకం



**భీమదేవరపల్లి జనవరి 16 (నినాదం);**
ఉత్తర తెలంగాణలో ప్రసిద్ధించిన హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని దేవదాయ ధర్మాదాయ శాఖ వీరభద్ర స్వామి దేవస్థానం కొత్తకొండ నందు శుక్రవారం రోజు కనుమ సందర్భంగా నందీశ్వరునికి అభిషేకం చేయడం జరిగింది. కనుమ ను పశువుల పండుగగా వ్యవహరిస్తారు. పంటలు చేతికి అందడంలో తమకు సహాయపడిన పశు పక్షాదులను పూజిస్తారు. సంవత్సరంలో మిగిలిన రోజులన్నీ తమతో పాటు కష్టపడి పనిచేసిన ఆవులను, ఎద్దులను,పూజించి ప్రేమగా చూసుకునే రోజు ఇదే. పక్షులు కూడా రైతన్ననేస్తాలే. అందుకే వాటి కోసమే అన్నట్టు ఇంటి గుమ్మానికి ధాన్యపు కంకులు వ్రేలాడ దీస్తారు. కార్యక్రమంలో ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ అశోక్ ముఖర్జీ, ఆలయ కార్యనిర్వహణాధికారి కిషన్ రావు, భక్తులు ప్రజాప్రతినిధులు అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు.

## నల్లబెల్లి మండలంలో నినాదం నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



**నల్లబెల్లి, జనవరి 16 (నినాదం):**
వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలో నినాదం పత్రిక ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఘనంగా ఆవిష్కరించారు. నినాదం విలేకరి అడ్డగట్ల రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం నల్లబెల్లి మండల కేంద్రంలో శోభాయమానంగా జరిగింది.మొదటగా నల్లబెల్లి తహసిల్దార్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మార్వో ముప్పు కృష్ణ చేతుల మీదుగా నినాదం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం నల్లబెల్లి పోలీస్ స్టేషన్‌లో ఎస్సై లక్ష్మణ్ రెడ్డి క్యాలెండర్‌ను ఆవిష్కరించి నినాదం పత్రిక సేవలను అభినందించారు.ఈ సందర్భంగా ఎమ్మార్వో ముప్పు కృష్ణ మాట్లాడుతూ నినాదం పత్రిక ప్రజా సమస్యలను నిస్సందేహంగా వెలుగులోకి తీసుకువస్తూ, సామాజిక బాధ్యతతో కూడిన జర్నలిజాన్ని కొనసాగిస్తోందని ప్రశంసించారు. గ్రామీణ ప్రాంత ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడంలో మీడియా కీలకమైన పాత్ర పోషిస్తోందని తెలిపారు. ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు సరైన సమాచారం అందించడంలో నినాదం పత్రిక విశేషంగా కృషి చేస్తోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో న్యూ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మూడు రవి, గౌరవ అధ్యక్షులు తంగెళ్ల భాస్కర్, ఉపాధ్యక్షులు సంతోష్, సహాయ కార్యదర్శి సామల రాజు పాల్గొన్నారు. అలాగే రెవెన్యూ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, స్థానిక జర్నలిస్టులు, వివిధ సంఘాల ప్రతినిధులు మండలానికి చెందిన ప్రముఖులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.నినాదం నూతన సంవత్సర క్యాలెండర్‌లో ప్రతి నెలకు సంబంధించిన ముఖ్యమైన తేదీలు, ప్రభుత్వ కార్యాలయాల వివరాలు, ప్రజలకు ఉపయోగపడే సమాచారం సామాజిక అవగాహన కలిగించే అంశాలను పొందుపరిచినట్లు నిర్వాహకులు తెలిపారు. భవిష్యత్తులో కూడా ప్రజా ప్రయోజనాలకు కట్టుబడి, నిజాయితీతో జర్నలిజాన్ని కొనసాగిస్తామని నినాదం ప్రతినిధులు స్పష్టం చేశారు.



# నినాదం
## తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

శనివారం
17 జనవరి
2026


# నాయకుల్లో మొదలైన రిజర్వేషన్ల టెన్షన్

**రిజర్వేషన్ మారితే పరిస్థితి ఎలా?**
**ఆశావహుల్లో నెలకొన్న ఉత్కంఠ..**
**తెరపైకి కొత్త ముఖాలు అన్ని పార్టీల్లో ఇదే పరిస్థితి**
**దూకుడు పెంచిన బిజెపి వార్డుల్లో విస్తృత సర్వే..**
**రెండు రోజుల్లో తేలనున్న రిజర్వేషన్ల ఖరారు..**

**జమ్మికుంట, జనవరి 16 (నినాదం) :** త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల సందర్భంగా రాజకీయ నాయకుల్లో రైళ్లు పరిగెత్తుతున్నాయి. ఒకవైపు రిజర్వేషన్ ల టెన్షన్ మరోవైపు బీఫామ్ దక్కేనా అన్న టెన్షన్ లో రాజకీయ నాయకులు ఉన్నారు. ప్రస్తుతం ఉన్న రిజర్వేషన్ల ప్రకారం ఎన్నికలు జరిగితే ఆశావహుల్లో ఎలాంటి ఇబ్బంది లేదు కానీ రిజర్వేషన్లు మారుతాయని సంకేతం ప్రభుత్వం నుండి రావడంతో ఆశావాహుల్లో ఉత్కంఠ మొదలైంది. రిజర్వేషన్లు మారితే కొన్ని పార్టీలకు అభ్యర్థులు దొరకడం కష్టంగా మారింది కొత్తవారిని తీసుకొని వచ్చి పెడితే గెలుపు అవకాశాలు తక్కువగా ఉంటాయని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. ఈసారి కొత్త ముఖాలు యువకులు భారీ ఎత్తున బరిలో ఉండడానికి సిద్ధంగా ఉన్నారు.

**పార్టీల ఆశీస్సులు ఎవరికి దక్కేనో..**

రెండు మూడు రోజుల్లో రిజర్వేషన్లు కన్ఫామ్ అవుతాయని ఒకవైపు రాజకీయ నాయకుల్లో చర్చ జరుగుతున్నప్పటికీ బి ఫాం వస్తుందో లేదో అన్న టెన్షన్ మరికొంతమంది నేతల్లో ఉన్నది. రిజర్వేషన్లు అనుకూలించి బీఫామ్ దక్కకపోతే పరిస్థితి ఏంటి అనేది మరి కొంత మంది ఆలోచిస్తున్నారు. అన్ని పార్టీల నాయకుల్లో ప్రస్తుతం ఇదే టెన్షన్ నెలకొంది.

**ప్రత్యేక వ్యూహాలు పన్నుతున్న మూడు పార్టీల నేతలు**

స్థానిక సంస్థల ఎన్నికల్లో మున్సిపల్ కార్యాలయం పై తమ పార్టీ జెండా పాతాలని కాంగ్రెస్ బిజెపి టిఆర్ఎస్ పార్టీలు




ఎవరికి వారే పద్మవ్యూహాలు రచిస్తున్నారు. ఇప్పటికే బిజెపి నాయకులు మున్సిపాలిటీలోని పలు వార్డుల్లో తిరుగుతూ విస్తృత సర్వే నిర్వహిస్తున్నారు. గెలుపు గుర్రాల కు టికెట్ ఇవ్వాలని ఆలోచనలో ఉన్న బిజెపి అధిష్టానం ఆదేశాల మేరకు ఏ వార్డులో ఏ అభ్యర్థిన నిలిపితే గెలుస్తారో తెలుసుకోవడం కోసం విస్తృత సర్వే నిర్వహిస్తున్నారు.

**నియోజకవర్గ ఇన్చార్జ్ ఆశీస్సులు ఎవరికో..**

కాంగ్రెస్ పార్టీ నుండి ఆశావహులు ఎక్కువగా ఉన్నప్పటికీ హుజురాబాద్ నియోజకవర్గం ఇన్చార్జి ప్రణవ బాబు ఆశీస్సులు ఎవరికి దక్కితే వారికే టికెట్ వస్తుందని స్థానికంగా చర్చ జరుగుతుంది. గెలుపు గుర్రాల కోసం ప్రణవ్ బాబు సీక్రెట్ గా సర్వే నిర్వహిస్తున్నట్లు సమాచారం. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని మొదటి నుండి పార్టీ లో కష్టపడ్డ వారికి టికెట్ ఇవ్వాలని ముఖ్యమంత్రి నుండి మొదలుకొని పార్టీ అధిష్టానం అదే మాట చెబుతుండడంతో పార్టీని నమ్ముకొని పనిచేసిన వారికి టికెట్లు వస్తాయని ఆశతో ఎదురుచూస్తున్నారు. దీనిలో భాగంగా పార్టీని నమ్ముకుని పనిచేస్తున్న వారితోపాటు గెలుపు అవకాశాలు ఉన్న వారికే టికెట్ ఇవ్వాలని అధిష్టానం సూచన మేరకు ఆ దిశగా అడుగులు వేస్తున్నట్లు తెలుస్తుంది.

**బిఆర్ఎస్ జెండా ఎగరవేస్తాం.. ఎమ్మెల్యే**

ఎవరు ఎన్ని రకాలుగా ప్రయత్నం చేసిన హుజురాబాద్ జమ్మికుంట మున్సిపాలిటీలలో టిఆర్ఎస్ పార్టీ జెండా ఎగరవేస్తామని స్థానిక ఎమ్మెల్యే పార్టీ కౌశిక్ రెడ్డి బహిరంగంగానే చెబుతున్నారు. ఈసారి మున్సిపల్ ఎన్నికల్లో అవినీతిపరులకు కాకుండా ప్రజల మధ్య ఉండి ప్రజలకు సేవ చేసే నాయకులకు టికెట్ కేటాయించి వారిని గెలిపించుకునే బాధ్యత నాదే అని ఎమ్మెల్యే తన సన్నిహితుల వద్ద తెలుపుతున్నట్లు సమాచారం. ప్రజల మెచ్చి నాయకులకు పార్టీ టికెట్ అందించి వారి గెలుపుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే పద సందర్భాల్లో తెలిపారు. గతంలో గెలిచి ప్రజా మధ్యలో ఉంటూ ప్రజలకు సేవ చేసే నాయకులకు తప్పకుండా టికెట్లు అందిస్తామని అవినీతి ఆరోపణలు అక్రమ దందాలు చేసిన వారికి టికెట్ ఇచ్చే ప్రసక్తే లేదని ఎమ్మెల్యే కరాకండిగా చెప్పినట్లు స్థానికంగా జోరుగా చర్చ జరుగుతుంది.

**జమ్మికుంట మున్సిపల్ ఛైర్మన్ బీసీ మహిళ?**

జమ్మికుంట మున్సిపాలిటీ చైర్మన్ పదవి బీసీ మహిళ ఖరారు కానుంది అని పట్టణంలో జోరుగా చర్చ జరుగుతుంది. దీనితో చైర్మన్ అభ్యర్థి రేసులో మూడు పార్టీల నుండి మూడు పార్టీల నుండి చాలామంది ఆశావాహులు బరిలో ఉండనున్నారు. అంతేకాకుండా చైర్మన్ అభ్యర్థులు చలామణి అవుతున్న నాయకులు తమ వార్డులో రిజర్వేషన్లు అనుకూలిస్తాయా లేదా అని సందేహాలు కూడా వెలుబడుతున్నాయి. రెండు మూడు రోజుల్లో రిజర్వేషన్లపై స్పష్టత వస్తే మూడు పార్టీల నాయకులు తమ అభ్యర్థులను ప్రకటించే అవకాశం ఉంది.

# అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయండి

**కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి**



**అల్వాల్, జనవరి 16 (నినాదం)** అల్వాల్ డివిజన్ అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని మల్కాజ్గిరి జోనల్ కమిషనర్ సంచి త్ అగర్వాల్ కు కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి వినతిపత్రం అందజేశారు. ముఖ్యంగా దోమల వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గుర అవుతున్నానని చెరువులలో పేరుకుపోయిన గుర్రపు డెక్క వల్ల చెరువు పరిసరాల కాలనీల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని గుర్రపు డెక్క తొలగించుటకు తగు చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో కోరారు.

# నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



**మహేశ్వరం జనవరి 16( నినాదం) :** తలకొండపల్లి మండలం చంద్రధన గ్రామ సర్పంచ్ సొల్లు రంగమ్మ (సుధాకర్) నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ అన్న చేతుల మీదుగా ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ... గ్రామాలలో సర్పంచులు అభివృద్ధికి పాటుపడుతూ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ గ్రామ అభివృద్ధి చేసే కార్యక్రమాలు నిరంతరం ప్రజాసేవకై తోడ్పడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ పాటుపడి ఒక మంచి పేరు గుర్తింపు తెచ్చుకోవాలన్నారు. పార్టీ కార్యకర్తలు నాయకులు కలిసికట్టుగా ఉంటూ బిఆర్ఎస్ పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తూ ప్రజలకు సేవలు అందించాలి అని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తిరుమణి నిర్మల శ్రీశైలం గౌడ్, తలకొండపల్లి మాజీ సర్పంచ్ జ్యోతియ్య, చంద్రధన గ్రామ సర్పంచ్ సోల్లు రంగమ్మ (సుధాకర్), తలకొండ పల్లి సర్పంచ్ శేఖర్ యాదవ్,ఉపసర్పంచ్ రవీందర్ రెడ్డి, గ్రామ అధ్యక్షులు మొక్తల జంగయ్య గౌడ్,మాజీ సర్పంచ్ రాములు,నిదురం యాదయ్య,నిదురం చెన్నయ్య,శ్యాంసుందర్ రెడ్డి,ఆవుల గణేష్,ఉపసర్పంచ్ కోటేశ్వర్,సోల్లు మల్లేష్,మల్లయ్య,మీసాల మధు,కో ఆప్షన్ సభ్యులు ఇమ్రాన్, మల్లయ్య,మీసాల వంశీ,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ లక్ష్మి పెరుమాండ్ల ఫలహారాల బండ్ల ఊరేగింపు



చింతపల్లి ,జనవరి 16 (నినాదం) మండలంలోని వివిధ గ్రామాల్లో సంక్రాంతి పండుగను గత మూడు రోజులుగా అన్ని గ్రామాల్లో అత్యంత ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని హోమం తాలపల్లి గ్రామంలో కొలువై ఉన్న శ్రీ లక్ష్మీ పెరుమాండ్ల స్వామివారికి గ్రామ ప్రజలు, రైతులు ఎంతో భక్తిశ్రద్ధలతో ఫలహారాల బండ్లను సమర్పించారు. ఈ సందర్భంగా స్వామీవారి ఆలయం చుట్టూ ఫలహారపు బండ్లతో ప్రదక్షిణలు చేసి మొక్కులు చెల్లించారు. ఈ వేడుకల్లో వివిధ గ్రామాల నుంచి అనేకమంది భక్తులు పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వంగాల స్రవంతి రమేష్ , ఉపసర్పంచ్ ముదిగొండ మంజుల, వార్డ్ మెంబర్లు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు

# జైపాల్ రెడ్డి సేవలు చిరస్మరణీయం

**: ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్**

**మహేశ్వరం, జనవరి 16 ( నినాదం ) :** తెలంగాణ రాష్ట్ర సాకా రంలో కేంద్ర మాజీ మంత్రి ఎస్.జైపాల్ రెడ్డి పోషించిన పాత్ర చిరస్మరణీయమని ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ తెలంగాణ రాష్ట్ర సభావాత్ రాములు నాయక్ అభిమానులు పెద్దలు నాయకులు తో కలిసి నివాళులర్పించారు. శుక్రవారం కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండల పరిధిలోని జైపాల్ రెడ్డి ఫ్లెక్స్ చిత్రపటానికి పూల మాలలు వేసి జయంతి సందర్భంగా ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... "తెలంగాణ ప్రజల ఆకాంక్షలను, మనోభావాలను కేంద్రానికి వివరించి, సఫలీకృతుడైన నాయకుడు జైపాల్ రెడ్డి.



తెలంగాణ పల్లె నుంచి దిల్లీ దాకా ఎదిగిన జైపాల్ రెడ్డి. రాజకీయాల్లో నిష్కళంక నేతగా, విలువలకు ప్రతీకగా నిలిచారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఎమ్మెల్యేగా, ఎంపీగా, రాజ్యసభ సభ్యుడిగా, కేంద్ర మంత్రిగా నిర్వహించిన అన్ని పదవులకు వన్నెతెచ్చారు. కల్వకుర్తి ఎత్తిపోతల పథకం ద్వారా ఆ ప్రాంతానికి నీరివ్వాలని మొట్టమొదట తలచిన నేత. ఉమ్మడి పాలమూరు జిల్లాను సస్యశ్యామలం చేయడానికి ఆయనే పునాదులు వేశారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి ఆయన పేరును ఖరారు చేస్తూ ఇటీవల మంత్రివర్గం తీర్మానించింది. ఆయన కేంద్ర మంత్రిగా ఉన్నప్పుడే హైదరాబాదు మెట్రో రైలు మంజూరైంది. ఆయన ఆశయాలు, ఆకాంక్షల సాధనకు ప్రతిఒక్కరు పాటు ప డాలి" అని ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం అధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ కోరారు. ఈ కార్యక్రమంలో అభిమానులు పెద్దలు నాయకులు కార్యకర్తలు అధికారులు సిబ్బంది తదితరులు ఉన్నారు.

# తుఫాను నష్టాలు పరిశీలించిన కేంద్ర బృందం



**భీమదేవరపల్లి, జనవరి 16 (నినాదం) :** హనుమకొండ జిల్లా భీమదేవపల్లి మండలంలో, గత కొద్దిరోజుల క్రితం ఒక్కరోజులోనే రికార్డు స్థాయిలో వర్షం కురిసి, అధిక మొత్తంలోఆస్తి నష్టం తో పాటు ప్రాణం నష్టాన్ని కలిగించిన మొంత తుఫాను ధాటికి నష్టపోయిన ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, నష్టాన్ని అంచనా వేయడానికి కేంద్ర హెూం మంత్రిత్వ శాఖ సంయుక్త డైరెక్టర్ శ్రీ గయా ప్రసాద్ నేతృత్వంలోని కేంద్ర బృందం ఈరోజు భీమదేవరపల్లి మండలంలో పర్యటించింది. ఈ పర్యటనలో భాగంగా కొప్పురు మరియు విశ్వంద కాలనీల్లో జరిగిన నష్టాన్ని వారు నిశితంగా పరిశీలించారు.

**పర్యటనలోని ముఖ్యాంశాలు:**

విశ్వంద కాలనీలో గ్రామంలో భారీ వర్షాలకు దెబ్బతిన్న కాలువలు మరియు నీట మునిగిన వరి పంట వివరాలను మరియు దెబ్బ తిన్న రోడ్ల వివరాలను సంబంధిత అధికారులను అడిగి తేలుసుకున్నారు . చేతికి వచ్చే తరుణంలో పంట నీలపాలవ్వడంపై రైతులు తమ ఆవేదనను బృందానికి వివరించారు. కొప్పురు గ్రామ పరిశీలన అనంతరం కొప్పురు సందర్శించిన బృందం, తుఫాను కారణంగా పాక్షికంగా మరియు పూర్తిగా ధ్వంసమైన ఇళ్లను పరిశీలించారు. అలాగే, గాలివాన ధాటికి మృతి చెందిన పశువుల వివరాలను బాధితుల నుంచి అడిగి తెలుసుకున్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ హనుమకొండ,అదనపు జిల్లా కలెక్టర్ హనుమకొండ, రెవిన్యూ డివిజనల్ అధికారి హనుమకొండ, తహసిల్దార్ భీమదేవరపల్లి , ఇతరశాఖల అధికారులు మరియు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# కొత్తకొండ వీరన్న దర్శించుకున్న మంత్రులు

**కొండా సురేఖ ,పొన్నం ప్రభాకర్**

**భీమదేవరపల్లి జనవరి 16 (నినాదం);** హుస్నాబాద్ నియోజకవర్గం భీమదేవరపల్లి మండలంలో కొత్తకొండ శ్రీ వీరభద్రస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తో కలిసి స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాల భాగంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన మంత్రులు పొన్నం ప్రభాకర్,కొండా సురేఖ ఆలయ ముఖ ద్వారం వద్ద నూతనంగా నిర్మించిన త్రిశూల చౌరస్తాను ప్రారంభించిన మంత్రులు అనంతరం మీడియా తో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, అందరికీ సంక్రాంతి పండుగ శు భాకాంక్షలు. మకర సంక్రాంతి సందర్భంగా భద్రకాళి సమేత కొత్తకొండ శ్రీ వీరభద్రస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి సంక్రాంతి సందర్భంగా దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ కాకతీయుల కాలం నాటి కొత్తకొండ వీరభద్ర స్వామి ఆలయంలో స్వామివారిని దర్శించుకున్నారు.. అందరూ బాగుండాలని ఈ ప్రాంతానికి, దేవాలయ అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి మడా వీధులు అభివృద్ధి చేసుకోవడానికి ఇతర పనుల కోసం 70కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసిన మంత్రి కొండ సురేఖ కి ధన్యవాదాలు తెలిపారు. గుమ్మడి కాయలు దేవుడుగా, కోర మీసాల దేవుడు కోరిన కోర`లు తీర్చే దేవుడికి అనేక మంది ప్రజలు వస్తారు భవిషత్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో కొత్తకొండ శ్రీ వీరభద్రస్వామి ఆలయం మరింత



అభివృధి జరుగుతుంది.. ముఖ్యమంత్రి గారు పీసీసీ అధ్యక్షుడు గా ఇక్కడికి రావడం జరిగింది.. అభివృద్ధి ప్రతిపాదనలు దేవాదాయ శాఖ మంత్రి కి పంపించడం జరిగింది.. మంత్రి కొండ సురేఖ మాట్లాడుతూ, స్వయంభూ గా వెలిసిన కోర మీసాల వీరభద్ర స్వామి వారికి పురాణ చరిత్ర గూర్చి మంత్రి తెలిపారు. కాకతీయుల నుండి ఇక్కడ వైభవంగా బ్రహ్మోత్సవాలు జరుగుతున్నాయి. మకర సంక్రాంతి పండుగ సందర్భంగా బ్రహ్మోత్సవాలు జరగడం ఆనవాయితీగా వస్తుంది. ఇక్కడ భక్తులు కోరికలు తీర్చుకోవడం కోసం కోర మీసాల సమర్పిస్తారు. అలాగే కోడలు,గుమ్మడి కాయలు తో మొక్కలు చెల్లించుకుంటారు. భక్తులు క్షేమంగా వచ్చి



దర్శనం చేసుకొని తిరిగి క్షేమంగా వెళ్ళేలా అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ విజయంతం చేయాల్సి వుందని అన్నారు. ఇక్కడ భద్రకాళి అమ్మ వారు ఎందుకు వచ్చారు అంటే ఉగ్ర వీరభద్రుడి కోసం అమ్మవారు వచ్చారు అని ఆలయ అర్చకులు వివరించారు. పొన్నం అన్న తో ఇక్కడ అనేక అభివృద్ధి పనులు చేసుకుంటున్నారు. ఇక్కడి ప్రజలు అదృష్టవంతులు ఎందుకంటే పని చేసే పొన్నం ప్రభాకర్ అన్నని గెలిపించుకున్నారు అని అన్నారు. భద్రకాళి నుండి బాసర అని ఒక ఆలోచన సీఎం గారు ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు...దానికి మంత్రి శ్రీధర్ బాబు సారధ్యంలో సబ్ కమిటీ ఏర్పాటు చేయబోతున్నాం అని అన్నారు.

# స్మశాన వాటికలో నీటి సౌకర్యాన్ని కల్పించిన నీలయ్య

**సుల్తానాబాద్, జనవరి 16(నినాదం) :** సుల్తానాబాద్ మున్సిపల్ కేంద్రంలోని పూసాలలో అంతిమ సంస్కారాల సమ యంలో నీటి కోసం అ నేక ఇబ్బందులు పడుతున్న ప్రజలను చూసి స్మ శాన వాటికలో మంచినీటి సౌకర్యాన్ని కల్పించి పలువురికి ఆదర్శంగా నిలిచారు. వలస నీలయ్య మున్సిపల్ పరిధిలోని పూసాల స్మశాన వాటికలో గత కొంతకాలంగా నీటి వసతి లేకపోవడంతో ప క్కనే ఉన్న ప్రముఖ విద్యాసంస్థ అధినేత సహ కారంతో దహన, కనన సంస్కారాలలో ప్రజలు ఆ నీరును వాడుకొని స్నాన మాచరించే వారు. అనేక సందర్భాలలో ఇబ్బందులు ఎదురుకోవడాన్ని చూ సి పూసలకు చెందిన స్థానిక వ్యాపారవేత్త నీల య్య తన సొంత ఖర్చులతో నూతన బోర్, మోటా ర్ తో సహా ఏర్పరిచి నీటి సౌకర్యాన్ని అందుబాటు లోకి తీసుకువచ్చారు. తమ తల్లిదండ్రులు ( వల స కాంతమ్మ వీరేశము) ల జ్ఞాపకార్థము, వలస స్వరూప నీలయ్య దాదాపు 3 లక్షల రూపాయల ఖర్చుతో స్మశానవాటికలో నీటి సరఫరా తో పాటు వాటర్ ట్యాంక్ నిర్మాణము, ప్లాట్ఫారం నిర్మాణం, మహిళలు స్నానం గదులు, మగవారు స్నానం గదుల నిర్మాణం చేపట్టి త్వరలోనే అందుబాటు లోకి తీసుకువస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో పురం ప్రేమ్ చందర్ రావు, పిట్టల వెంకటేశం లతో పాటు పలువురు పాల్గొన్నారు.



# గుంతల రోడ్డుతో.. ప్రజల తీవ్ర అవస్థలు

**పట్టించుకొని బాగు చేయాలంటున్న వాహనదారులు**

**జవహర్ నగర్, జనవరి 16 (నినాదం):** చెన్నాపురం నుంచి వికలాంగుల కాలనీకి వేలాదిమంది ప్రయాణికులు ఈ రహదారిపై ప్రయాణించాల్సిందే..... కాలం చెల్లిన రోడ్డు వర్షాలకు ఉన్న రోడ్డు పూర్తిగా కొట్టుకపోవడంతో ప్రమాదాలకు నిలయంగా నిలుస్తుంది.





ఎదురెదురుగా వస్తున్న రెండు వాహనాలు వెళ్లాలన్న నానా తంటాలు పడాల్సిందే. గ్రేటర్ హైదరాబాద్ జవహర్ నగర్ లోని చెన్నాపురం ప్రధాన రహదారి నుంచి వికలాంగుల కాలనీకి వెళ్లే రహదారి పూర్తిగా దెబ్బ తినడంతో వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. కాలనీవాసులు ఈ రహదారిపై వెళ్లాలంటే



భయపడుతున్నారు. భారీ ప్రమాదం చోటు చేసుకోక ముందే అధికారులు మేల్కొని రోడ్డును బాగు చేయాలని ప్రయాణికులు ముఖ్యంగా వాహనదారులు కోరుతున్నారు.

## రాష్ట్రాల పురోగతి లక్ష్యంగా

# బడ్జెట్ కేటాయింపులు!

మరో పక్షం రోజుల్లో కేంద్ర బడ్జెట్ ప్రకటించనున్నారు. ఆర్థికమంత్రి నిర్మలా సీతరామన్ మరోమారు బడ్జెట్ కసరత్తులో బిజీగా ఉన్నారు. ఇటీవల ఆయా రాష్ట్రాల ఆర్థిక మంత్రులతో చర్చించారు. ఆయా రాష్ట్రాల మంత్రులు వారివారి రాష్ట్రాల్లో ఉన్న అవసరాలను, నిధుల కేటాయింపులపై వినతిపత్రాలు సమర్పించారు. తెలుగు రాష్ట్రాల నుంచి భట్టి విక్రమార్క, పయ్యావుల కేశవుఉల హాజరై తమ అసవ రాలను, ఆకాంక్షలను వెల్లడంచారు. అయితే ఏటా కేటాయింపులు చేస్తున్నా..ఇప్పటి వరకు ప్రకటించిన కేటాయింపులు, ఖర్చులపై స్పష్టత లేదు. ఏ పథకానికి ఎంత ఖర్చు చేశారో తెలియదు. అలాగే అన్ని రాష్ట్రాలను సమానంగా చూస్తూ కేటాయింపులు ఉండాలి. బడ్జెట్ అంటే అభివృద్ధి దివఘూ చర్యలు ఉండాలి. అనుకూల రాష్ట్రాలకు ఒక రకంగా, తమ పార్టీ పాలనలో లేని రాష్ట్రాలను మరో రకంగా చూసే విధానాలకు పాతరేయాలి. బడ్జెట్ అందరికి సమాన హక్కుగా ఉండాలి. అది దేశ ప్రగతిని ప్రతిఫలించాలి. తమకు మద్దు ఇస్తున్న పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాలకు ఒక రకంగా, మిగతా రాష్ట్రాలను మరో రకంగా చూసు విధానం సరికాదు. మరికొద్ది రోజుల్లో పార్లమెంటు బ్జడెట్ సమావేశాలు జరగనుండగా, దానికి సన్నాహంగా ఇటీవల నిర్వహించిన ప్రీ బడ్జెట్ సమావేశంలో రాష్ట్రాల ఈ దైన్య స్థితి స్పష్టంగా వెలుగులోకి వచ్చింది. కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కేంద్రంలో ఎన్‌డిఎ కూటమికి చెందిన పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాలు సైతం నిధుల కోసం గళం విప్పాల్సి రావడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. తమ తమ రాష్టాల్లో నెలకొన్న దుర్భర పరిస్థితులను వివరిస్తూ అదనపు నిధులు కావాలని, జిఎస్‌టి పరిహారం కొనసాగించాలని సమావేశంలోనే ఆ రాష్ట్ర ప్రభుత్వాలూ విజ్ఞప్తులు చేశాయి. పన్నుల వసూళ్లలో రాష్ట్రాల వాటా తగ్గిస్తూ, గ్రాంట్లు ఆలస్యం చేస్తూ, అప్పుల పరిమితులను కట్టడి చేస్తూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరే రాష్ట్రాల ఈ దుస్థితికి కారణం. సిపిఎం నేతృత్వంలో ఎల్‌డిఎఫ్ ప్రభుత్వం అధికారంలో ఉన్న కేరళ రాష్ట్రంపై కేంద్ర ప్రభుత్వం మరింత కక్ష పూరితంగా వ్యవహరిస్తోంది. ఆర్థికంగా దిగ్బంధించడం ద్వారా వామపక్ష ప్రజాతంత్ర సంఘటన ప్రభుత్వ ప్రతిష్టను ప్రజల్లో దిగజార్చే కుటిల వ్యూహానికి బిజెపి తెగబడుతోంది. ఇలా దాదాపు లక్ష కోట్ల రూపాయల మేర ఆ రాష్ట్రానికి రావాల్సిన నిధులను కేంద్రం మంజూరు చేయడానికి నిరాకరిస్తోందన్న ఆరోపణలు ఉన్నాయి. గత ఐదేళ్లలోనే 57వేల కోట్ల రూపాయలకు కోత పెట్టింది. పన్నుల వాటాను 3.89 శాతం నుండి 1.92 శాతానికి తగ్గించింది. ఈ చర్య వల్ల 2024`25 ఆర్థిక సంవత్సరంలోనే కేరళ ప్రజలు 27 వేల కోట్ల రూపాయలు నష్టపోయారు. జిఎస్‌టి సంస్కరణల ద్వారా మనో 9వేల కోట్లను ఆ రాష్ట్రం కోల్పోయింది. త్వరలో ఎన్నికలు జరగనున్నఈ రాష్ట్రంలో ఈ తరహా రాజకీయ కక్ష సాధింపు చర్యలు పతాకస్థాయికి చేరడంతో కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా రాష్ట్ర ముఖ్యమంత్రి పినరయి విజయన్ సత్యాగ్రహం చేయాల్సి వచ్చింది. ఇకపోతే కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ ఆర్థిక దిగ్బంధనంపై కాంగ్రెస్ నేతృత్వంలోని యుపిఎ పెదవి విప్పక పోవడం పచ్చి అవకాశవాద రాజకీయం తప్ప మరోటి కాదు. ఏమైనప్పటికీ ఈ తరహా ఏకపక్ష విధానాలను నరేంద్రమోడీ ప్రభుత్వం ఇప్పటికైనా విడనాడాలి. రాజ్యాంగ బద్ధమైన రాష్ట్రాల హక్కులను గౌరవించాలి. లేని పక్షంలో ఈ తరహా ఆందోళనలు మరిన్ని రాష్ట్రాల్లో చోటుచేసుకునే అవకాశం ఉంది. బలమైన రాష్ట్రాలే కేంద్రాన్ని బలంగా నిలబెడతాయి. స్థిరమైన ఆర్థిక వనరులతోనే బలంగా నిలుస్తాయి. సమాఖ్య వ్యవస్థ పురోగతికి అత్యంత కీలకమైన ఈ అంశంపైనే నరేంద్రమోడీ నేతృత్వంలోని కేంద్ర బిజెపి ప్రభుత్వం దాడి చేస్తోంది. ఆర్థిక హక్కులను క్రమేణా హరిస్తోంది. ఫలితంగా రాష్ట్రాలు ప్రతి చిన్న అవసరానికి కేంద్రం దయా దాక్షిణ్యాలపై ఆదారపడాల్సిన దుస్థితి ఏర్పడుతోంది.ప్రీ బడ్జెట్ సమావేశంలో రాష్ట్రం తరపున పాల్గొన్న తెలంగాణ ఆర్థికశాఖ మంత్రి భట్టి విక్రమార్క అనేక విషయాలను నిర్మలా సీతారామన్ ముందుంచారు. ఫ్యూచర్ సిటీ, నవోదయలు, మూసీ సుందరీకరణ, రోడ్ల విస్తరణ, ఎస్సీఆరెస్పీకి జాతీయ హోదా ,ట్రిపుల్ ఆర్ వంటి అనేక అంశాలను, నిధుల కేటాయింపులను ప్రస్తావించారు. వీటికి కేంద్రం బ్డజెట్‌లో ఏ రకమైన స్పందన చూపిస్తుందో చూడాలి. అలాగే ఎపికి చెందిన మంత్రి పయ్యావుల కేశవ్ కూడా కోరికల చిట్టా విప్పారు. రాష్ట్ర రాజధాని అమరావతి నగర నిర్మాణ పనులకు సాయాన్ని కొనసాగించాలని ఆయన కోరారు. విభజన హామీల్లో భాగమైన పోలవరం ప్రాజెక్టుకు పూర్తి నిధులు ఇవ్వాలని, వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీలు అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే విశాఖపట్నం, రాయలసీమ ప్రాంతాల మౌలిక సదుపాయాల కోసం అదనపు కేటాయింపులు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన కోరారు.రాష్ట్ర ప్రభుత్వం ఈ కోరికలు కోరడం ఇదే మొదటి సారికాదు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఢల్లీ పర్యటనకు వెళ్లిన ప్రతిసారీ దాదాపుగా ఇవే అంశాలను ప్రధాన మంత్రి నుండి మంత్రుల వరకు వ్యక్తిగతంగా కలిసి ఈ మేరకు విజ్ఞప్తులు చేస్తూనే ఉన్నారు. ఢల్లీలో ఉన్న రాష్ట్ర ఎంపీలు, పర్యటనలకు వెళ్లే మంత్రులూ ఇదే పనిమీద ఉంటున్నట్లు వార్తలు వస్తున్నాయి. అయినా, కేంద్రం నుండి నిధులు రావడం లేదు. మన రాష్ట్రమే కాదు, ఎన్‌డిఎలో మరో భాగస్వామిగాఉన్న బీహార్ ప్రభుత్వం నుండి కూడా ఇటువంటి విజ్ఞప్తులే అందాయి. పలు బిజెపి పాలిత రాష్ట్ర ప్రభుత్వాలు కూడా జిఎస్‌టి నష్టపరిహారం, గ్రాంట్ల పెంపు, ప్రత్యేక ప్యాకేజీల కోసం కేంద్రాన్ని కోరినట్లు వార్తలు వచ్చాయి. నిధుల కేటాయింపుల్లో సమతుల్యత పాటించాలి. విభేదాలు పక్కన పెట్టాలి. అప్పుడే కేంద్ర, రాష్ట్రాల మధ్య సయోధ్య సాధ్యం అవుతుంది.

సంపాదకీయం

# అభివృద్ధి కోసమే నా ఆరాటం

### కెసిఆర్ అప్పులతో తెలంగాణ కుప్పయ్యింది
### అభివృద్ధి కోసం ఆశీర్వదించండి..మున్సిపల్ ఎన్నికల్లోనూ ఆదరించండి
### నిర్మల్ బహిరంగ సభలో సిఎం రేవంత్ పిలుపు



**నిర్మల్,జనవరి16(నినాదం):**

పాలమూరు జిల్లాతో సమానాంగా ఆదిలాబాద్ జిల్లాకు నిధులు మంజూరు చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాల అనంతరం నిర్మల్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం ప్రసంగించారు. నిర్మల్ ప్రజలు ఇచ్చిన భరోసా, మద్దతు వల్లే సీఎం అయ్యాను. ఆదిలాబాద్ జిల్లా పోరాటానికి, పౌరుషానికి గడ్డ అంటూ.. జల్, జంగల్, జీమీన్ అంటూ కుమురం భీం కొట్లాడారని అన్నారు. ఈ జిల్లాలో జరగాల్సినంత అభివృద్ధి జరగలేదు. బాసర ట్రిపుల్ ఐటీలోనే యూనివర్సిటీ ఏర్పాటు చేస్తాం. జిల్లాలోని ప్రజాప్రతినిధులంతా ఇందుకు సహకరించాలి. పారిశ్రామికంగానూ ఆదిలాబాద్‌ను అభివృద్ధి చేస్తాం. జిల్లాకు ఎయిర్ బస్ తీసుకొస్తాం. ఎయిర్‌పోర్టు కోసం 10వేల ఎకరాల భూమిని సేకరించాల్సి ఉందన్నారు. విమానాశ్రయం ప్రారంభోత్సవానికి ప్రధాని మోదీని ఆహ్వానిద్దాం. తుమ్మిడి హట్టి వద్ద ప్రాజెక్టు కట్టాల్సిందే.. ఆదిలాబాద్ జిల్లాకు నీరు ఇవ్వాల్సిందే. ప్రతి 3 నెలలకు ఒకసారి ప్రధాని వద్దకు వెళ్తున్నాం. ఆయనకు ఇవ్వాల్సిన గౌరవం ఇచ్చి.. అడగాల్సిన ప్రాజెక్టులు అడుగుతున్నాం. మోదీని పదే పదే కలుస్తున్నానని కొంత మంది విమర్శిస్తున్నారు. రాష్ట్రానికి నిధులు, ప్రాజెక్టులు ఎవరు ఇస్తారు.. ప్రధాని కాదా? ప్రధానిని కలవకపోతే నిధులు, ప్రాజెక్టులు ఎలా వస్తాయి. పదేళ్ల పాటు కేంద్ర ప్రభుత్వాన్ని గత ప్రభుత్వం అడగలేదు. అడగకపోతే రాష్ట్రానికి ఏం కావాలో కేంద్రానికి ఎలా తెలుస్తుంది. పైరవీలు చేయను.. పర్సనల్ ఎంజెడా లేదు.. రాష్ట్ర అభివృద్ధి కోసం, నిధుల కోసం.. ప్రధాని మోదీ, అమిత్ షా సహా ఎవరినైనా కలుస్తానని అన్నారు. ఎన్నికలు వచ్చినప్పుడే రాజకీయాలు.. ఆ తర్వాత అభివృద్ధే అందరి లక్ష్యం. పదేళ్లు అధికారంలో ఉన్న వారు ఈ ఆలోచన చేయకపోవడం వల్లే.. తెలంగాణకు తీరని నష్టం జరిగిందని పరోక్షంగా కెసిఆర్ తీరుపై మండిపడ్డారు.. రాష్ట్ర భాజపా నేతలు కూడా ప్రధాని మోదీని కలిసి రాష్ట్రానికి ప్రాజెక్టులు, నిధులు తేవాలి. నిర్మల్ జిల్లాకు అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ మంజూరు చేస్తున్నాం. నాగోబా జాతరకు రూ.22కోట్లు మంజూరు చేసి అభివృద్ధి చేస్తాం. సమ్మక్క`సారలమ్మ జాతరకు రూ.300 కోట్లు కేటాయించి పునర్నిర్మాణం చేశాం. ప్రపంచ పెట్టుబడులకు హైదరాబాద్ స్వర్గధామంగా మారిందన్నారు. పెట్టుబడుల కోసం మేం ప్రయత్నిస్తుంటే.. స్థిరాస్తి వ్యాపారం చేస్తున్నామని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. పదేళ్లు అధికారాన్ని అనుభవించి రూ.8లక్షల కోట్లు అప్పు చేశారు.. రూ. వేల కోట్లు దోపిడీ చేశారని కెసిఆర్‌పై సీఎం రేవంత్ రెడ్డి విమర్శలు గుప్పించారు. భూసేకరణ కు నిధులు మంజూరు చేసి ప్రాజెక్టులు పూర్తి చేసుకున్నామని తెలిపారు. ఉమ్మడి జిల్లాకు వర్శిటీ లేదని.. ఈ ప్రాంతానికి వర్సిటీ మంజూరు చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడిరచారు. త్వరలో వర్సిటీ మంజూరు అవుతుందన్నారు. బాసర వర్సిటీ ఏర్పాటు చేసుకుంటున్నామని.. దానికి ఏర్పాట్లు చేయాలన్నారు. ఆదిలాబాద్ వర్సిటీ బాసరలో ఏర్పాటు చేస్తున్నామని.. ఉమ్మడి జిల్లా కు కావాల్సిన నిధులను బ్జడెట్ లో ప్రవేశ పెట్టుతామన్నారు.. తుమ్మడి హెట్టీ వద్ద ప్రాణహిత చేవెళ్ల పై నివేదిక తయారు చేస్తున్నామని.. తుమ్మడి హెట్టీ వద్ద ప్రాజెక్టు కట్టి తీరుతామని స్పష్టం చేశారు. ప్రతి నీటి చుక్కని ఓడి పట్టుతామన్నారు.. ఆదిలాబాద్‌కు ఎయిర్ పోర్ట్ తీసుకొచ్చే బాధ్యత తనదని హామీ ఇచ్చారు. మోడీ చేతుల మీదుగా ఆదిలాబాద్ ఎయిర్ పోర్టు శిలాఫలకం వేయిస్తామని స్పష్టం చేశారు. ఎన్నికలు వచ్చాక రాజకీయం.. ఎన్నికల తర్వాత అభివృద్ధికి కలిసి నడుద్దామన్నారు. ప్రతి మూడు నెలలకు సారి కేంద్రాన్ని కలుస్తాం.. మీరు సైతం నా దగ్గరకు రండి.. సాధ్యం అయినంత పనులు చేస్తామని ప్రతిపక్ష నేతలకు సీఎం తెలిపారు. మోడీ నాకు చుట్టం కాదు దేశానికి ప్రధాని కాబట్టి మన ప్రాంతం అభివృద్ధి కావాలి కాబట్టి మోడీని కలుస్తున్నానని చెప్పారు. ప్రాంత అభివృద్ధి కోసం ఎవ్వేర్నినా కలుస్తా. పైరవీలు లేవు, పర్సనల్ పనులు నాకు లేవని సీఎం స్పష్టం చేశారు.

కేంద్రం వరంగల్ ఎయిర్ పోర్టు వచ్చింది. ఆదిలాబాద్ ఎయిర్ పోర్ట్ ఇస్తాం అని చెప్పినట్లు సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. 'ఇవ్వన్నీ అడిగనిదే ఇవ్వరు. గత పాలకులు అడగకపోవడంతో ఈ పరిస్థితి వచ్చింది. వాళ్ల తప్పులకు ఇప్పుడు అప్పులు మిగిలాయి. ఆ ప్రభుత్వంలో ఇచ్చిన బియ్యం ఎవ్వరైనా తిన్నారా..? కాని మేము ఇచ్చే సన్న బియ్యం తింటున్నారు. నాడు పావలా వడ్డీ లేదు సున్నా వడ్డీ లేదు.. గుండు సున్నా మిగిల్చారు. వెయ్యికోట్ల భూమి మహిళలకు కేటాయించాం..రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక స్థితి వల్ల క్రమక్రమంగా అభివృద్ధి చేసుకుందాం.. రాష్ట్ర ప్రజలు అండగా నిలవండి, దేశంలోనే నంబర్ వన్ రాష్టాన్ని తీర్చిదిద్దుతా.. త్వరలో మున్సిపల్ ఎన్నికలు రాబోతున్నాయి? ప్రజా ప్రభుత్వంతో కలిసి పని చేసే వారిని గెలిపించండి.. కేవలం ఎన్నికల అప్పుడే రాజకీయాలు, అభివృద్ధికి అందరం ఒకటే..' అని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.

### చనాకా`కొరాటా పంప్‌హౌస్‌ను ప్రారంభించిన సిఎం

ఆదిలాబాద్ జిల్లాలో సిఎం రేవంత్ రెడ్డి శుక్రవారం పర్యటించిన సందర్భంగా భోరాజ్ మండలం హతిఘాట్‌లో చనాకా`కొరాటా పంప్‌హౌస్‌ను ప్రారంభించి ప్రధాన కాలువకు నీటిని విడుదల చేశారు. జిల్లా పర్యటనలో భాగంగా రూ.386.46 కోట్లతో పలు అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేసారు. ఈ కార్యక్రమంలో సిఎంతోపాటు మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, పలువురు ఎమ్మెల్యేలు ఉన్నారు. అనంతరం నిర్మల్ జిల్లాలో సిఎం పర్యటించారు. పొంకల్ గ్రామంలో సదర్మట్ బ్యారేజీని ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్ చేపట్టిన నల్లమల సాగర్ కు తాము వ్యతిరేకమని ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిస్పష్టం చేశారు. సుప్రీంకోర్టులో దీనిపై పోరాటం చేస్తున్నామని తెలిపారు. గోదావరి జలాల్లో చుక్క నీరు కూడా వదులుకునేది లేదని అన్నారు. నిర్మల్ లో ఏర్పాటు చేసిన సభలో మాట్లాడిన మంత్రి.. తుమ్మిడి హట్టి నుంచి గ్రావీటి ద్వారా సుందిళ్ల ప్రాజెక్టుకు తరలిస్తామని చెప్పారు. సుందిళ్ల నుంచి ఎల్లంపల్లి ప్రాజెక్టుకు నీటిని తరలిస్తామని తెలిపారు. ఉమ్మడి జిల్లాలో చెనాక కోరాట బ్యారేజి కోసం మరో వంద కోట్ల నిధులు విడుదల చేయనున్నట్లు తెలిపారు` మంత్రి ఉత్తమ్. చెనాక కోరాట బ్యారేజికి మాజీ మంత్రి రామచంద్రా రెడ్డి పేరు , సదర్ మఠ్‌కు పి.నర్సా రెడ్డి పేర్లు పెడుతున్నట్లు చెప్పారు. పీపీ ప్రాజెక్టు, మత్తడి, కుప్టి ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. 27 ప్యాకేజీలకు రూ.97 కోట్లతో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో లక్ష ఎకరాలకు సాగునీరు అందిస్తామని హామీ ఇచ్చారు.



# ప్రపంచంలోనే అతిపెద్ద గిరిజన జాతర నాగోబా

## పుష్య అమావాస్య నాగోబా కొలువు

నాగోబా జాతర ప్రపంచంలోని అతి పెద్ద గిరిజన జాతరల్లో ఒకటి. రాష్ట్ర పండుగగా గుర్తింపు పొందిన నాగోబా జాతరలో సర్పజాతిని పూజించడమే పండగ ప్రత్యేకత. ఈ అమావాస్య రోజు తమ ఆరాధ్య దైవమైన నాగోబా (శేష నారాయణ మూర్తి) పురి విప్పి నాట్యమాడు తాడని గిరిజనుల నమ్మకం. అమా వాస్య నాడు సరిగ్గా సాయంత్రం ఏడు గంటల నుంచి రాత్రి పన్నెండు గంటల మధ్య కాలంలో గిరిజన పూజారులకు తమ ఆరాధ్య దైవం ఆదిశేషువు కనిపిస్తాడనీ, వారందించే పాలు తాగి ఆశీర్వదించి అదృశ్య మవుతాడని గిరిజనులు విశ్వసి స్తారు. ఆదిమ గిరిజనుల్లో మేస్రం వంశీయుల ఆరాధ్యదైవం నాగోబా గోండుల దేవత. నాగోబా దేవాల యం ఆదిలాబాద్‌కు 40 కిలోమీటర్ల దూరంలో ఇంద్రవెల్లి మండలం ముత్నూర్ దగ్గర కెస్లాపూర్ గ్రామంలో ఉంది. కెస్లాపూర్‌లో జరిగే ఈ జాతరను రాష్ట్ర పండుగగా ప్రకటించింది. కెస్లాపూర్ జనాభా 400కు మించదు. కాని పండగ నాడు లక్షలాది మందితో అది జనా రణ్యంగా మారుతుంది.

జనవరి 18 నుంచి 24

వరకు నిర్ణీత రోజుల పాటు గిరిజనులు ఈ పండుగ జరుపుకుంటారు. ఏటా పుష్యమాస అమావాస్య రోజున జాతర ప్రారంభమవుతుంది. నాగోబాను కొలిస్తే పంటలు బాగా పండుతాయని, శాంతి విరాజిల్లుతుందని, రోగాలు మటు మాయమ వుతాయని గిరిజనుల నమ్మకం.

నాగోబా చరిత్రను గోండు గిరిజనులు రకరకాలుగా చెప్పుకుంటారు. పూర్వం మేస్రం కుటుంబానికి చెందిన నాగాయి మోతి రాణికి నాగేంద్రుడు కలలో కనిపించి సర్పం రూపంలో ఆమె గర్భాన జన్మిస్తానని చెప్పాడని, ఆ కల నిజమైందని గోండుల నమ్మకం. సర్పరూపంలోని నాగేంద్రునికి తల్లి అంటే రాణి తన తమ్ముడి కూతురు గౌరీతో వివాహం జరిపించింది. అత్త ఆజ్ఞ మేరకు గౌరీ భర్తను బుట్టలో పెట్టుకొని గోదావరికి ప్రయాణం కాగా, ఒకచోట పాము ఉడుం రూపంలో కనిపించగా ఆ ఊరు ఉడుం పూరైందని చెపుతారు. ఆ తరువాత గౌరి ధర్మపురి వద్ద గోదావరిలో స్నానం చేయడానికి వెళ్లగా ఆమెను చూసి నాగేంద్రుడు మనిషి రూపంలోకి మారాడని, అయితే పేరు ప్రతిష్ఠలు కావాలో, సంప్రదాయం కావాలో తేల్చు కోమనగా గౌరి సంప్రదాయాలను లెక్క చేయక పోవడంతో తిరిగి పాముగా మారాడని కథ. ఆ తరువాత ఉడుంపూర్ నుంచి గరిమెల వరకు అతని కోసం వెతికిన గౌరి గోదావరి లోనే సత్యవతి గుండంలో కలిసి పోయిందని, నాగేంద్రుడు ఆమె వెంట ఉంచిన ఎద్దు రాయిగా మారిందని భక్తుల విశ్వాసం. ఆ తరువాత పెళ్ళి అయిన ప్రతి జంటకు నాగేంద్రుడి సన్నిధిలో పరిచయం చేయాలని (పేఠి కొరి యాక్) చెప్పి నాగేంద్రుడు కెస్లాపూర్ గుట్టల్లోకి వెళ్లిపోయాడని చెప్తుంటారు. అదే కెస్లాపూర్ గ్రామంగా మారి పోయింది. నాగేంద్రుడు వెళ్లిన గుట్ట వద్ద నాగోబా దేవాలయాన్ని నిర్మించారు. ప్రతి ఏటా పుష్య మాసం అమావాస్య రోజున నాగేంద్రుడు ప్రత్యక్షమ వుతాడని గిరిజనుల నమ్మకం. నాగోబా దేవతకు పూజలు మేస్రం వంశీయులే నిర్వహిస్తారు. మేస్రం వంశం కింద 22 తెగలు వస్తాయి. ఏడుగురు దేవతలను కొలిచే వారంతా మేస్రం వంశీయుల కిందికి వస్తారు. మడావి, మర్సకోల, పుర్క, మేస్రం, వెడ్మ, పంద్రా, పుర్వేత ఇంటి పేర్లు గల వారంతా మేస్రం వంశంలో వస్తారు.

వృత్తుల ఆధారంగా 17 శాఖలుగా చీలిన మే స్రం వంశస్థులలోని కటోడా దివాకర్ గారికి , ఘాడియా సంకేపాయిలర్ వాడే శాఖల వారు కేస్లాపూర్ జాతరకు 16 రోజుల ముందు పుష్యమాస పౌర్ణమికి ఒక రోజు ముందు తమ కులదైవాన్ని పుష్య అమావాస్య రోజున అభిషేకించడానికి పవిత్ర గోదావరి జలం తేవడానికి కాలినడకన బయలుదేరి వెళతారు. కేస్లాపూర్‌కు సుమారు వంద కిలో మీటర్ల దూరంలో ఉన్న కలమడుగు మండలం సమీపాన ఉన్న గోదావరి నదిలో హస్త మడుగు వరకు అరణ్యం గుండా నడచి వెళ్లి గోదావరి జలం కలశంతో తీసుకుంటారు. హస్త మడుగులో గిరిజనుల పూర్వులు స్నానం చేస్తుండగా నాగదేవత ప్రత్యక్ష మయి దర్శన మయిందనే నమ్మకంతో అక్కడి జలాన్ని పవిత్ర జలంగా గిరిజనులు భావిస్తుం టారు.

గోదావరి నదినుంచి తెచ్చిన జలంతో నాగోబా విగ్రహాన్ని శుభ్ర పరుస్తారు. ఆలయాన్నంతా శుద్ధి చేస్తారు. బాజా భజంత్రీలతో ఆలయ ప్రాంగణంలో పూజా కార్య క్రమాలకు నిర్వహిస్తారు. ప్రత్యేక పూజ సమయంలో మొలకెత్తిన నవ ధాన్యాలను తెస్తారు. ఒక రాగి చెంబులో పాలను తీసుకుంటారు. నవ ధాన్యాలు, మొలకలు, పాలు అన్నిటికీ ఒక కొత్త రుమాలుతో కప్పి పుట్టపైన ఉంచుతారు. పుట్టమీది రుమాలు 'పైకెత్తినట్లు' కనిపిస్తే పూజా కార్యక్రమాలను ఆరం భిస్తారు. ఇప్పటికీ నాగ దేవుడు రాగి చెంబులోని పాలు తాగు తాడనే విశ్వాసం వారిలో ఉంది.

మెస్రం వంశస్థుల్లో వివాహమైన నూతన వధువులను తప్పక కేస్లాపూర్‌లో నాగోబా దేవుని వద్దకు తీసుకెళతారు. ఆమె చేత ఆ దేవునికి పూజ చేయించి వధువును పరిచయం చేస్తారు. దీన్నే 'భేటింగ్ కీయ్‌వాల్' అంటారు. వధువులు ఇంటి నుంచి ఎడ్లబండి వెనుక వెదురు బుట్టలో పూజ సామాగ్రిని ఉంచుకుని, కాలినడకన బయలు దేరతారు. కేస్లాపూర్‌లోని నాగోబా గుడిని చేరుకుంటారు. పరిచయం చేయాల్సిన వధువులను 'భేటి కొరియాడ్' అని పిలుస్తారు. పూజలకు ముందు నాగోబా దేవుని దగ్గరకు వారిని తీసుకెళ్లి పరిచయం చేస్తారు. అక్కడి నుంచి శ్యాంపూర్ లోని (బోడుందేవ్) జాతర అయ్యాక ఎవరి గృహాలకు వాళ్లు వెళతారు.

గతంలో మారుమూల గ్రామాలకు ఎలాంటి సౌకర్యాలు లేవు. నాగరికులంటేనే ఆదివాసులు పరుగెత్తే వారు. గిరిజనుల వద్దకు అధికారు లెవరు వెళ్లేవారు కాదు. అప్పుడే భూమి కోసం, విముక్తి కోసం సాయుధ పోరాటం చేసి కొమురం భీం మరణించాడు. ఈ సంఘటనతో ఉలిక్కి పడ్డ నిజాం ప్రభువులు గిరిజన ప్రాంతాల పరిస్థితులు, గిరిజనుల స్థితిగతులపై అధ్యయనం చేసేందుకు ప్రముఖ మానవ పరిణామ శాస్త్రవేత్త ప్రొఫెసర్ హైమన్‌డార్ఫ్ ను ఆదిలాబాద్ జిల్లాకు పంపగా, కొండలు, కోనలు దాటి వచ్చే గిరిజనుల సమస్యలను తెలుసు కొని పరిష్కరించేందుకు జాతరలో దర్బార్‌ను ప్రొఫెసర్ 1942లో మొదట నిర్వహించాడు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో కొనసాగిస్తున్నారు. జాతర చివరి రోజున జరిగే ఈ దర్బార్‌కు గిరిజన పెద్దలు, తెగల నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరవుతూ ఉంటారు. ఈ జాతరకు తెలుగు రాష్ట్రాల నుంచే కాక మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఒడిషా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల నుంచి భక్తులు హాజరై మొక్కులు తీర్చుకుంటారు.


ఆదిలాబాద్ జిల్లాలోని ఇంద్రవెల్లి మండలం కెస్లాపూర్‌లో జనవరి 18 నుంచి 8 రోజులవరకు నిర్వహించ నున్నారు. మెస్రం వంశీయుల పీఠాధిపతి వెంకట్‌రావ్ పటేల్, పెద్దలు చిన్ను పటేల్ ఆధ్వర్యంలో సంప్రదాయ పూజలు, కార్యక్ర మాలు, మెస్రం వంశీయులు నిర్వహించే మహా పూజలతో పాటు రోజువారీ కార్యక్రమాలకు ఏర్పాట్లు చేస్తున్నారు.

**రామ కిష్టయ్య సంగన భట్ల**
**9440595494**

# పదేళ్ల పాలనలో అప్పులు తప్పే అభివృద్ధి లేదు

### ఫ్యామ్‌హౌజ్‌లో ఉంటూ రాజకీయాలతో తెలంగాణకు నష్టం
### రాక్షసుల్లా అభివృద్ధికి అడ్డుపడుతున్నారు
### మండిపడ్డ సిఎం రేవంత్


నిర్మల్, : ఆదిలాబాద్ జిల్లా అంటే తనకు ప్రత్యేకమైన అభిమానం ఉందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. అత్యంత వెనుకబడిన ఈ జిల్లాకు ఆశించిన న్యాయం జరగలేదని పేర్కొన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో శక్రవారం పర్యటించిన సిఎం రూ.386.46 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. హాతిఘాట్‌లో చనాకా ` కొరాట బ్యారేజ్ పంప్‌హౌస్ ప్రారంభించారు. సదర్మట్ బ్యారేజ్‌ను జాతికి అంకితం చేశారు. యాసంగి పంటకు నీరు విడుదల చేశారు. పొన్కల్ దగ్గర గోదావరి నదిపై సదర్మట్ బ్యారేజ్ నిర్మాణాన్ని ప్రారంభించారు. రూ.676 కోట్లతో ప్రభుత్వం సదర్మట్ బ్యారేజ్ నిర్మాణం చేపట్టిందని సీఎం ప్రసంగించారు. ఈ బ్యారేజ్ ద్వారా 18 వేల ఎకరాలకు సాగునీరును ప్రభుత్వం అందించనుందన్నారు. కేసీఆర్ హయాంలో చిత్తశుద్ధిగా పనిచేసి ఉంటే చనాక ` కొరాట ప్రాజెక్టు ఎప్పుడో పూర్తయ్యేదని తెలిపారు. చనాక ` కొరాట, సదర్మట్ బ్యారేజీలు గత పదేళ్లలో పూర్తికాలేదని ఈ సందర్భంగా సీఎం చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే అవసరమైన నిధులు మంజూరు చేసి పనులు పూర్తి చేశామని వెల్లడిరచారు. కాళేశ్వరానికి రూ.లక్షా 10 వేల కోట్లు ఖర్చుచేసినా.. చుక్కనీరు రాలేదని విమర్శించారు. రైతులకు నీరు రావాలంటే తుమ్మిడిహెట్టి దగ్గర ప్రాజెక్టు కట్టాల్సిందేనని స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టు నిర్మాణానికి అవసరమైన పక్రియ ప్రారంభమైందని పేర్కొన్నారు. ఒక్కొక్కటిగా సమస్యలు పరిష్కరించుకుంటూ ముందుకెళ్తున్నామని తెలిపారు. తెలంగాణ అభివృద్ధి విషయంలో రాజకీయాలు చేయొద్దని హితవు పలికారు. నాటి పాలకులు చేసిన అప్పులే ఇప్పుడు ఉరితాడు అయ్యాయి. మేం ఫ్యూచర్ సిటీ అంటే మమ్మల్ని రియల్ ఎస్టేట్ బ్రోకర్స్ అంటున్నారు' అని ప్రతిపక్షాలనుద్దేశించి అన్నారు ముఖ్యమంత్రి.'పదేళ్ల పాలనలో ఏమీచేయని వ్యక్తి ప్రజాపాలనను భరించలేక పోతున్నారు. 40 ఏళ్ల రాజకీయ జీవితంలో ఉన్న వ్యక్తి ఇలాగేనా మాట్లాడేది. చేతనైతే మమ్మల్ని ఆశీర్వదించండి.. లేకుంటే ఫామ్‌హౌస్‌లోనే ఉండండి. మారీచుడు, సుగ్రీవుడు తరహాలో రాక్షసుల్లా.. అభివృద్ధికి అడ్డుపడుతున్నారు. శుక్రాచార్యుడిలా ఫామ్‌హౌస్‌లో ఉన్న వ్యక్తి ప్రోత్సహిస్తున్నారు. పదేళ్లు అధికారంలో ఉండి రూ.8 లక్షల కోట్ల అప్పులు చేశారు. బీఆర్ఎస్ నేతలకు అభివృద్ధి అంటే ఇష్టం లేకపోతే ఫామ్‌హౌస్‌లో విశ్రాంతి తీసుకోవచ్చు. బావాబామ్మర్దులు అభివృద్ధిని అడ్డుకుంటున్నారు. మొన్న పంచాయతీ ఎన్నికల్లో 66శాతం కాంగ్రెస్ సర్పంచ్‌లను గెలిపించారు ప్రజలు. వారి నమ్మకాన్ని వమ్ము చేయం. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లోనూ మంచి వాళ్లను ఎన్నుకోండి. సమస్యలను పరిష్కరించే వాళ్లను, ప్రజా ప్రభుత్వంతో కలిసి పనిచేసిన వాళ్లనే గెలిపించుకోండి. నేను ఓడిపోయిన వాళ్ల గురించి మాట్లాడను. మేం పాలకులం కాదు.. సేవకులం. మీ మనసు గెలుస్తాం.. రాబోయే ఎన్నికల్లో విజయం సాధిస్తాం. 2038వరకు అధికారంలో ఉంటాం' అని సీఎం రేవంత్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.



### అరటి పండ్లు ఈ టైంలో తింటే

## ఎన్నో లాభాలు మీ సొంతం!





ఏడాది పొడవునా లభించే పండ్లలో అరటిపండు ఒకటి. అరటిపండ్లను పిల్లల నుంచి పెద్దల వరకు అందరూ ఇష్టంగా తింటారు. అయితే అరటిపండ్లను ఎల్లప్పుడు సరైన పద్ధతిలోనే తినాలి.తద్వారా వీటిల్లోని పోషకాలను పూర్తిగా పొందొచ్చు.ఉదయం నిద్రలేచిన తర్వాత అరటిపండ్లు తినడం వల్ల శరీరానికి తక్షణ శక్తి లభిస్తుంది. ఇందులో ఉండే విటమిన్ బి6, పొటాషియం రక్త ప్రసరణను మెరుగుపరచడంలో సహాయపడతాయి. మలబద్ధకంతో బాధపడేవారికి ఉదయం అరటిపండ్లు తినడం చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. జిమ్‌కు వెళ్లే ముందు లేదా వ్యాయామం చేసే ముందు 1 లేదా 2 అరటిపం డ్లు తినడం మంచిది. అరటిపండ్లలోని కార్బోహైడ్రేట్లు వ్యాయా మానికి అవసరమైన శక్తిని అందిస్తాయి. అలాగే పొటాషి యం కండరాల తిమ్మిరిని నివారిస్తుంది. ఇది కండరాలను కూడా బలపరు స్తుంది. భోజనం తర్వాత అరటిపండ్లు తినడం వల్ల జీర్ణక్రియ వేగవంతం అవుతుంది. అరటిపండ్లలోని ఫైబర్ ఆహారం జీర్ణం కావడానికి దోహదపడుతుంది. ఇది పేగు ఆరోగ్యాన్ని కూడా మెరుగుపరుస్తుంది. శరీరం నుంచి విషాన్ని బయటకు పంపడంలో కూడా సహాయప డుతుంది.సాయంత్రం 4 నుంచి 6 గంటల మధ్య ఆకలిగా అనిపించినప్పుడు జంక్ ఫుడ్ కు బదులుగా అరటిపండ్లు తినడం ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ఇది స్నాక్స్ తినే అలవాటును వదిలించుకోవడానికి సహాయ పడుతుంది. ఇది శరీరానికి అవసరమైన పోషణను కూడా అందిస్తుంది.

# మటన్‌లోని ఈ పార్ట్‌తో ఫుల్ పవర్..

మటన్.. మేక మాంసంలో ఎన్నో పోషకాలు దాగున్నాయి.. అంతేకాకుండా.. మేక తల, లివర్, మటన్ హార్ట్, కాళ్లు ఇలా అన్ని పార్ట్స్ లో దేనికదే స్పెషల్.. వీటిలో ఎన్నో పోషకాలు, ఖనిజాలు ఉన్నాయి..వాటిని తినడం ద్వారా ఆరోగ్యాన్ని మరింత మెరుగుపర్చుకోవచ్చు.. ఇవన్నీ పలు సమస్యల నివారణకు సహాయపడతాయని డైటీషియన్లు చెబుతున్నారు. వాస్తవానికి పండుగ వేళ, అలాగే.. ఆదివారంతోపాటు.. అన్ని వేళల్లో కూడా చాలా మంది మాంసాహారాన్ని ఇష్టపడతారు. ఈ మాంసాహారంలో కొందరు మేక గుండెకాయను తినడానికి ప్రాధాన్యత ఇస్తారు. మేక గుండెకాయ అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉన్నప్పటికీ, దానిని తినేటప్పుడు కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం అవసరం.



మేక గుండెకాయలో పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. ఇది శరీరానికి అవసరమైన ప్రోటీన్లు, విటమిన్లు, ఖనిజాలను అందిస్తుంది. ఇందులో ఉండే అధిక నాణ్యత గల ప్రోటీన్ శరీరానికి శక్తిని అందించడమే కాకుండా, కండరాల అభివృద్ధికి, మరమ్మత్తుకు కీలక పాత్ర పోషిస్తుంది. శారీరక శ్రమ చేసేవారికి, ఆరోగ్యకరమైన కండరాలను కోరుకునే వారికి ఇది ఒక మంచి ఆహార వనరు.

మేక గుండెకాయ ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలు సమృద్ధిగా ఉంటాయి. ఈ ఆమ్లాలు మానవ గుండె ఆరోగ్యానికి చాలా ముఖ్యమైనవి. అవి గుండె సంబంధిత వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడతాయి. అంతేకాకుండా, మెదడు పనితీరును మెరుగుపరచడానికి, మొత్తం శరీర ధృఢత్వానికి ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలు తోడ్పడతాయి.

ఇందులో విటమిన్ బీ12 పుష్కలంగా ఉంటుంది. విటమిన్ బీ12 నాడీ వ్యవస్థ సరైన పనితీరుకు, ఎర్ర రక్త కణాల ఉత్పత్తికి అవసరం. ఇది కండరాల పనితీరును మెరుగుపరచి, మొత్తం నాడీ వ్యవస్థ ఆరోగ్యాన్ని కాపాడుతుంది. మేక గుండెకాయలో ఐరన్ కూడా గణనీయమైన స్థాయిలో ఉంటుంది. శరీరంలో ఐరన్ లోపం వల్ల అనీమియా (రక్తహీనత) వస్తుంది. గుండెకాయలోని ఐరన్ రక్తంలో హిమోగ్లోబిన్ స్థాయిలను పెంచి, అనీమియాను నివారించడంలో సహాయపడుతుంది.

అంతేకాకుండా, గుండెకాయలో ఉండే ఫాస్పరస్, జింక్ వంటి ఖనిజాలు మెదడును ఆరోగ్యంగా ఉంచుతాయి. ఫాస్పరస్ ఎముకల ఆరోగ్యం.. శక్తి ఉత్పత్తికి అవసరం కాగా, జింక్



రోగనిరోధక శక్తిని పెంచి, కణాల పెరుగుదల.. మరమ్మత్తుకు తోడ్పడుతుంది.

మటన్ హార్ట్ ను ఎవరు తినకూడదు..

అయితే, మేక గుండెకాయను తినేటప్పుడు కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం తప్పనిసరి. మాంసంలో కొలెస్ట్రాల్, సంతృప్త కొవ్వులు అధికంగా ఉంటాయి. అధిక కొలెస్ట్రాల్ గుండె జబ్బులు వచ్చే ప్రమాదాన్ని పెంచుతుంది. అలాగే, సంతృప్త కొవ్వులు కూడా గుండె ఆరోగ్యానికి అంత మంచివి కావు. గుండెకాయను వండుకునే ముందు పద్ధతిగా శుభ్రపరచడం చాలా ముఖ్యం. సరిగ్గా శుభ్రపరచకపోతే బ్యాక్టీరియా లేదా పారసైట్ సంక్రమణలు కలగవచ్చు.. ఇవి తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు దారితీయవచ్చు.

కొంతమందిలో, ముఖ్యంగా అధిక కొవ్వు ఉన్న ఆహారాన్ని తీసుకోకూడని వారికి, మేక గుండెకాయలోని అధిక కొవ్వు ఆరోగ్య సమస్యలను సృష్టించవచ్చు. ప్రధానంగా గుండెకు సంబంధించిన వ్యాధులతో బాధపడుతున్న వారికి ఇది ఇబ్బందికరంగా మారవచ్చు.

దీన్ని అధికంగా తినడం వల్ల పోషకాల అసమతుల్యత ఏర్పడే అవకాశం ఉంటుంది. కాబట్టి, మితిమీరిన మోతాదులో తీసుకోకుండా ఉండడం ఉత్తమం. మొదటిసారి మేక గుండెకాయను తినే ముందు లేదా మీకు ఏవైనా ఆరోగ్య సమస్యలు ఉన్నట్లయితే, వైద్యుని సలహా తీసుకోవడం మంచిది. కొందరికి మేక గుండెకాయను తినడం వల్ల అలర్జీలు లేదా జీర్ణ సమస్యలు వచ్చే అవకాశం కూడా ఉంటుంది.

మీరు కూడా డైట్‌లో మార్పులు చేసుకోవాలనుకుంటే.. ఏదైనా సమస్యలతో బాధపడుతుంటే.. డాక్టర్ సలహాలు తీసుకోవడం మంచిది..

# గోల్డెన్ మిల్క్ గురించి ఎప్పుడైనా విన్నారా?

గోల్డెన్ మిల్క్ అంటే పాలలో పసుపు పొడి కలిపితే దాన్ని గోల్డెన్ మిల్క్ అని పిలుస్తారు. రాత్రివేళ పడుకునే ముందు గోల్డెన్ మిల్క్ తాగడం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయి.



బాగా నిద్ర పడుతుంది. పసుపు పాలను తాగడం వల్ల శరీరానికి శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్స్ కర్కుమిన్ పుష్కలంగా లభిస్తుంది. గోల్డెన్ మిల్క్ శరీరంలో వాపులు, నొప్పులు తగ్గించేందుకు సహాయపడతాయని నిపుణులు అంటున్నారు. పసుపు పాలు తాగితే రోగనిరోధక శక్తి పెరుగుతుంది. జలుబు, జ్వరం, దగ్గు తగ్గిపోతుంది. దీని వల్ల జ్ఞాపకశక్తి పెరగడం సహా జీర్ణక్రియ మెరుగు అవుతుంది.

పసుపు పాలు తాగడం వల్ల మీ రోగనిరోధక శక్తి పెరుగుతుంది. జలుబు, కడుపు నొప్పి, ఫ్లూ వంటి వివిధ ఆరోగ్య సమస్యల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. చిటికెడు పసుపు పొడితో కలిపిన పాలు తాగడం చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. బలహీనమైన రోగనిరోధక శక్తి ఉన్నవారు పసుపు పాలు తాగడం వల్ల ప్రయోజనం పొందవచ్చు. కొన్ని అధ్యయనాలు కూడా పసుపు పాలు తాగడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుందని సూచిస్తున్నాయి. బంగారు పాలు తాగడం వల్ల బాగా నిద్రపోవచ్చు. పడుకునే ముందు ఒక గ్లాసు గోరువెచ్చని పసుపు పాలు తాగడం వల్ల బాగా నిద్రపడుతుంది. మీరు నిద్రలేమితో బాధపడుతుంటే లేదా రాత్రిపూట చాలాసార్లు మేల్కొంటే, పసుపు పాలు తాగడం వల్ల ఈ సమస్యలు తగ్గుతాయి. పసుపు పాలు అంతర్గత గాయాలు, మంటలను కూడా నయం చేస్తాయి. శరీరానికి విశ్రాంతినిస్తాయి.

బంగారు పాలలో ఉండే పదార్థాలు డయాబెటిస్ ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడతాయి. గరిష్ఠ ప్రయోజనాల కోసం, దీనిని అల్లం, దాల్చిన చెక్కతో కలిపి తీసుకోవచ్చు. రోజుకు 1-6 గ్రాముల దాల్చిన చెక్క తీసుకోవడం వల్ల ఫాస్టింగ్ షుగర్ స్థాయిలు 29శాతం తగ్గుతాయి. అదనంగా, దాల్చిన చెక్క ఇన్సులిన్ నిరోధకతను తగ్గిస్తుంది. పసుపు పాలు తాగడం మధుమేహం ఉన్నవారికి ప్రయోజనకరంగా ఉంటుంది.

పసుపు పాలు శక్తివంతమైన శోథ నిరోధక లక్షణాలను కలిగి ఉంటాయి. దీర్ఘకాలిక మంట, జీవక్రియ సిండ్రోమ్, అల్జీమర్స్ వ్యాధి, గుండె జబ్బులతో సహా అనేక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించడంలో దీనిని తీసుకోవడం చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఆర్థరైటిస్ ఉన్నవారు ఈ బంగారు పాలను తీసుకోవడం వల్ల ప్రయోజనం పొందవచ్చు. బంగారు పాలు మీ మెదడుకు కూడా మంచిది. కర్కుమిన్ మెదడు నుండి ఉత్పన్నమయ్యే న్యూరోట్రోఫిక్ కారకం స్థాయిలను పెంచుతుందని అధ్యయనాలు చూపిస్తున్నాయి.

### టమాటాలు ఫ్రిజ్‌లో నిల్వ చేస్తే..

# రోగాలు కొని తెచ్చుకున్నట్లే

**టమోటాలు లేకుండా వంట చేయడం ఎవరికీ సాధ్యం కాదు. చట్నీ నుంచి సాంబార్ వరకు ప్రతి వంటకానికి టమోటాలు అవసరం. అందుకే మనం మార్కెట్ నుంచి కాస్త ఎక్కువ మొత్తంలో టమోటాలు కొని నేరుగా ఫ్రిజ్‌లో ఉంచుతాం. ఈ విధంగా రిఫ్రిజిరేటర్‌లో టమోటాలు నిల్వ చేయడం వల్ల వాటి రుచి మారడమే కాకుండా ఆరోగ్యానికి కూడా హానికరం అని నిపుణులు హెచ్చరించారు. కాబట్టి టమోటాలు చెడిపోకుండా ఎలా సరిగ్గా నిల్వ చేయాలో ఇక్కడ తెలుసుకుందాం..**



బాగా పండిన టమోటాలను ఫ్రిజ్‌లో నిల్వ చేయవచ్చు. కానీ ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం వాటిని ఐదు రోజుల కంటే ఎక్కువ నిల్వ చేయకూడదట. అతి శీతల ఉష్ణోగ్రతలు టమోటాలలో కణ నిర్మాణాన్ని దెబ్బతీస్తాయి. దీనివల్ల వాటి నాణ్యత తగ్గుతుంది. కాబట్టి మీరు వాటిని రెండు లేదా మూడు రోజుల్లో ఉపయోగించుకుంటే మంచిది. ఫ్రిజ్‌లో ఉంచవచ్చు లేదంటే వాటిని బయట గది ఉష్ణోగ్రత వద్ద ఉంచడం మంచిది. ఈ విధంగా మీరు టమోటాల పూర్తి ప్రయోజనాలను పొందవచ్చు.

**టమాటాలను వారం కంటే ఎక్కువ రోజులు ఫ్రిజ్‌లో ఉంచితే ఏమవుతుంది?**

సాధారణంగా టమోటాలను ఒక వారం కంటే ఎక్కువ రోజులు ఫ్రిజ్‌లో ఉంచితే, అవి బయటి వైపు బాగా కనిపించవచ్చు కానీ లోపల కుళ్ళిపోవడం ప్రారంభించవచ్చు. వంటలో ఇటువంటి టమోటాలను ఉపయోగించడం వల్ల అనేక రకాల ఆరోగ్య సమస్యలు వస్తాయి. రిఫ్రిజిరేటర్‌లో అధిక తేమ వల్ల టమోటాలు మనకు తెలియకుండానే చెడిపోతాయి. ఇటువంటి టమోటాలు తినడం వల్ల అనారోగ్యం, వాంతులు, విరేచనాలు వస్తాయి. రోగనిరోధక శక్తి బలహీనపడటం, ఇన్ఫెక్షన్లు వచ్చే ప్రమాదం పెరుగుతుంది. మీరు టమోటాలను తాజాగా ఉంచుకోవాలనుకుంటే వాటిని కొన్న వెంటనే కొన్ని రోజుల్లోనే ఉపయోగించడానికి ప్రయత్నించండి. ఫ్రిజ్‌లో నిల్వ చేసినప్పటికీ కూరగాయల కోసం కేటాయించిన డ్రాయర్‌లో ఉంచండి. టమాట లోపల నల్లటి మచ్చలు, దుర్వాసన ఉన్న టమోటాలను ఉపయోగించవద్దు.

### గుడ్‌న్యూస్.. హోమ్‌లోన్ వడ్డీ రాయితీ

# రూ.5 లక్షలకు పెంచనున్నారా..

నినాదం మార్కెట్

కేంద్ర బడ్జెట్ 2026లో గృహ రుణాల మీద వడ్డీ రాయితీ రూ.5 లక్షలకు పెంచనున్నారనే ఊహాగానాలు జోరందుకున్నాయి. దీనికి తోడు ఆర్థిక రంగ నిపుణులు సైతం దీనికి సానుకూలంగా స్పందిస్తుండటంతో మధ్యతరగతి ప్రజల ఆశలు పెరుగుతున్నాయి. ముఖ్యంగా హోమ్‌లోన్ తీసుకున్నవారు, కొత్తగా ఇల్లు కొనాలని భావిస్తున్నవారి కోసం.. కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకునే అవకాశం ఉందన్న చర్చ నడుస్తోంది. ప్రస్తుతం ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 24(బి) కింద స్వీయ వినియోగ గృహాలపై హోమ్‌లోన్ వడ్డీపై గరిష్ఠంగా రూ.2 లక్షల వరకు మాత్రమే పన్ను రాయితీ అందుతోంది.




అయితే.. పెరుగుతున్న ఇళ్ల ధరలు, అధిక వడ్డీ రేట్లు, పట్టణ ప్రాంతాల్లో పెరుగుతున్న జీవన వ్యయాలను దృష్టిలో ఉంచుకుని ఈ రాయితీ పరిమితిని రూ.5 లక్షలకు పెంచే ప్రతిపాదనపై ప్రభుత్వం ఆలోచిస్తున్నట్టు సమాచారం. ఇది అమలైతే నెలవారీ ఈఎంఐ భారం తగ్గడంతో పాటు మధ్య తరగతి కుటుంబాలకు గణనీయమైన పన్ను లాభం కలగనుంది.

రియల్ ఎస్టేట్ రంగానికి ఊతమివ్వడం, గృహ నిర్మాణ రంగంలో ఉపాధి అవకాశాలు పెంచడం కూడా ఈ నిర్ణయం వెనుక ప్రధాన లక్ష్యాలుగా ఉన్నాయని ఆర్థిక వర్గాలు చెబుతున్నాయి. ముఖ్యంగా మొదటిసారి ఇల్లు కొనేవారికి ఇది పెద్ద ప్రోత్సాహకంగా మారే అవకాశముంది.

బడ్జెట్ 2026లో కేంద్రం నిజంగా ఈ ప్రతిపాదనకు గ్రీన్ సిగ్నల్ ఇస్తే.. హోమ్‌లోన్ దారులకు ఇది గుడ్‌న్యూస్ అవుతుందనే చెప్పాలి. దీంతో ఇప్పుడు చాలా మంది దృష్టి ఫిబ్రవరి 1న వచ్చే బడ్జెట్ ప్రకటనలపైనే నిలిచింది.

# సైబర్ నేరాల్లో డబ్బులు పోగొట్టుకునేవారికి నో టెన్షన్.!



దేశవ్యాప్తంగా రోజురోజుకి సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. సైబర్ నేరాలపై దేశంలోని ప్రజలం దరూ ఫిర్యాదు చేసేందుకు కేంద్రం సైబర్ క్రైమ్ పోర్టల్‌ను ఎప్పటినుంచో అందుబాటులోకి తెచ్చింది.

అలాగే యాప్‌ను కూడా అందుబాటులోకి తెచ్చింది. వీటి ద్వారా సైబర్ నేరాలకు సంబంధించి ఫిర్యాదు చేస్తే పోలీసులు వెంటనే స్పందించి చర్యలు తీసుకుంటున్నారు. సైబర్ నేరాలు పెరుగుతున్న క్రమంలో ఈ వ్యవస్థను మరింత పటిష్టం చేసి ప్రజలకు త్వరతగిన సహాయం అందించేందుకు కేంద్ర హోం మంత్రిత్వ శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. జాతీయ సైబర్ నేర నివేదిక పోర్టల్‌లోని సైబర్ ఫైనాన్షియల్ క్రైమ్ రిపోర్టింగ్ అండ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ కోసం స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్‌కు తాజాగా ఆమోదం తెలిపింది.

ప్రజలకు రిలీఫ్


ఈ కొత్త స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజల్ వల్ల సైబర్ నేరాల బారిన పడి డబ్బులు నష్టపోయినవారికి ఊరట లభించింది. రూ.50 వేల కంటే తక్కువ మొత్తంతో జరిగిన చిన్నస్థాయి సైబర్ మోసాలకు కోర్టు ఆదేశం లేకుండానే బాధితులకు రీఫండ్ వెంటనే అందించవచ్చు. కోర్టు లేదా రిస్టోరేషన్ ఆర్డర్ లేని సమయంలో బ్యాంకులు విధించిన హోల్డులను 90 రోజుల్లోగా తొలగించాల్సి ఉంటుంది. దీని వల్ల బాధితులకు వెంటనే నిధులు అందుతాయి. హోం మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ డేటా ప్రకారం.. గత ఆరేళ్లల్లో ప్రజలు రూ.52,976 కోట్లకు పైగా నష్టపోయారు. దీంతో కేంద్రం తీసుకున్న కొత్త ప్రొసీజర్ వల్ల బాధితులకు త్వరతగిన సహాయం అందుతుందని, వారితో విశ్వాసాన్ని పెంపొందిస్తుందని నిపుణులు చెబుతున్నారు. నిజమైన బ్యాంకు అకౌంట్లపై అనవసర ఫ్రీజ్‌లను తగ్గించడం, నిర్ధారిత మోసాలపై వేగవంతమైన చర్యలకు తాజాగా నిర్ణయాలు దోహదపడుతాయని అంతటున్నారు.

అలాగే కొత్త రూల్స్ వల్ల బ్యాంకులు, పేమెంట్ అగ్రిగేటర్లు, నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీలు, ఈ-కామర్స్ ప్లాట్‌ఫారమ్‌లు, స్టాక్ ట్రేడింగ్ యాప్‌లతో పాటు మ్యూచువల్ ఫండ్ సంస్థలు సైబర్ నేరాలపై ప్రజలు ఫిర్యాదు నమోదైనప్పుడు అనుసరించాల్సిన పద్ధతి, కాలపరిమితి ప్రక్రియ గురించి స్పష్టమైన స్పష్టత వచ్చిందన్నారు.

తెలుగు రాష్ట్రాలకు ప్రయోజనం

కేంద్రం తీసుకొచ్చిన ఈ కొత్త రూల్స్ వల్ల తెలుగు రాష్ట్రాల ప్రజలకు ఎంతో ప్రయోజనం చూకూరనుంది. తెలుగు రాష్ట్రాల్లో డిజిటల్ చెల్లింపులు, ఆన్‌లైన్ బ్యాంకింగ్, ఈ-కామర్స్ వినియోగం ఎక్కువగా ఉంది. హైదరాబాద్, విశాఖపట్నం, విజయవాడ వంటి నగరాల్లో డిజిటల్ లావాదేవీలు భారీగా పెరిగాయి. దీంతో సైబర్ మోసాల ఫిర్యాదులు కూడా ఎక్కువగా నమోదవుతున్నాయి. ఈ కొత్త నిర్ణయం త్వరగా సమస్య పరిష్కారం అవ్వడంతో పాటు వేగంగా నిధులు అందుతాయి.

# కోడి పందాలకు పునాది కుక్కుట శాస్త్రం




కోడి పుంజుల పందాలను వివరించిన పంచాగాన్ని “కుక్కుట శాస్త్రం” అని పిలుస్తాం. ‘కుక్కుటం’ అంటే ‘కోడి పుంజు’ అని మనకు తెలుసు. కోడి పుంజుల సంరక్షణ విధానాలు, వర్గీకరణ, జన్మ నక్షత్రాలు, జాతకాలు, పందాలకు అనువైన సమయాలను గూర్చి కుక్కుట శాస్త్రం వివరిస్తుంది. కోడి పుంజు ఈకల రంగును బట్టి కాకి, నెమలి, డేగ, సేతు, కౌడు, మైల, పర్ల, సవల, పూల, నల్లబోర, ఎర్రపొడ, కొక్కిరాయి, పింగళ, ముంగిస, గేరువా, అబ్రాసు లాంటి పలు రకాల పందెం కోడలి పుంజులు ఉన్నాయి. వీటిలో మిశ్రమ రంగుల ఈకలు కలిగిన కోళ్లు కూడా ఉన్నప్పటికీ కాకి, కాకి నెమలి, పచ్చ కాకి, డేగ లాంటి రకాలు ప్రసిద్ధమైనవి, అత్యంత ఖరీదైనవి. ఆంధ్రప్రదేశ్ సంక్రాంతి సంబరాల్లో ముడు రోజుల పాటు కోడి పందెల జోరు కనిపిస్తున్నప్పటికీ నేడు ఇతర రాష్ట్రాలకు కూడా ఈ పోటీలు విస్తరించాయి.



**లక్ష రూపాయల వరకు ఖరీదు చేస్తున్న పందెం కోళ్లు:**

కోడి పందాల చరిత్ర ప్రాచీన కాలం కాలం నాటిది. కుక్కుట శాస్త్ర ఆధారంగా పల్నాటి, బొబ్బిలి యుద్ధాల సమయంలో కూడా కోడి పందాల ఆచారం ఉండేది. ప్రత్యేకంగా పెంచే పందెం కోళ్లకు రూ: 50,000/- నుంచి రూ:1,00,000/- వరకు ధరలు పలుకుతున్నాయి. పందెల కోడి పుంజుల కాళ్లకు కత్తులు, బ్లేడ్లు కట్టి పోటీలు నిర్వహించడంతో అందులో ఒకటి చనిపోవడం కూడా జరుగుతోంది. జంతువుల క్రూరత్వాన్ని నిరోధించా చట్టం 1960 ప్రకారం కోడి పందాలు నిషేధించబడినవి. ఈ పోటీలను అహింసాయుత సాంప్రదాయ పద్ధతిలో నిర్వహించుకోవాలని అత్యున్నత న్యాయస్థానం అనుమతించింది. కోడి పందాల్లో కోట్ల రూపాయలు చేతులు మారడం, లక్షల కోడి పుంజులను పోటీల్లో దించడం జరుగుతున్నది.

**పందెం రాయుళ్లకు మార్గదర్శి కుక్కుట శాస్త్రం:**

కోడి పందాల్లో అతి ముఖ్యమైన అంశాలుగా కోడి జాతి, వాటి శిక్షణ/పోషణ గుర్తించారు. పందెం రాయుళ్లు కుక్కుట శాస్త్రం అధ్యయనం చేసి బరిలోకి దిగుతారు. మూడు కేజీల వరకు బరువు కలిగిన పందెం కోళ్ల కాలి గోళ్లు బలంగా, మొనదేలి పదునుగా ఉంటాయి. బరిలో దిగి పోరాటం చేసి ఓడి చనిపోయిన కోళ్ల మాంసానికి గిరాకీ ఎక్కువగా ఉంటుంది. దాదాపు సమాన బరువు కలిగిన కోళ్లను మాత్రమే బరిలోకి దించుతారు. తమ కోడి పందెంలో గెలిస్తే ప్రపంచాన్ని జయించినట్లు, ఓడితే తట్టుకోలేని అవమానాలను అనుభవిస్తారు. పోరులో దించే కోళ్ల పిక్కలు బలంగా ఉంటుంది. వారం, పక్షం, తిథి నక్షత్రాలు, దిశ, సమయాలను బట్టి కోళ్లను బరిలోకి దించడానికి కుక్కుట శాస్త్రాన్ని లోతుగా అధ్యయనం చేస్తారు.

యుద్ధ నీతికి భగవద్గీత ఎంత ముఖ్యమో కోడి పందెలకు కుక్కుట శాస్త్ర అధ్యయనం అంతే ముఖ్యం అవి భావిస్తున్నాం. కోడి పందాలు హింసాత్మకంగా రక్తసిక్తం కారాదని, సాంప్రదాయాలకు పట్టం కట్టి అహింసాయుతంగా పందాలను నిర్వహించాలని జంతు ప్రేమికులు ప్రచారం చేయడం సముచితంగా ఉన్నది. కోడి పందాలు జూదం వలె దురలవాటుగా మారకూడదని ఆశిద్దాం. మన కుటుంబ సభ్యులుగా ఎదుగుతున్న పందెం కోడి పుంజులను పోటీల్లో దించి వాటి ప్రాణాలను హరించవద్దు.

**డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి**
**9949700037**



నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం


## చైనా మంజతో ఒకరికి గాయాలు

### హెల్మెట్ ధరించడంతో తప్పిన ప్రాణాపాయం

**సుల్తానాబాద్, జనవరి 16(నినాదం):**



చైనా మాంజాతగిలి ఒకరికి గాయాలైన సంఘట న సుల్తానాబాద్ మున్సిపల్ కేంద్రంలోని పూసాల రోడ్డులో శుక్రవారం జరిగింది. పెద్దపల్లి జిల్లా ఎలి గేడు మండలం నారాయణపల్లి గ్రామానికి చెందిన కాసర్ల మహేందర్ అనే యువకుడు సుల్తానాబా ద్ లో తన పనులు ముగించు కుని బైక్ పై హెల్మెట్ ధరించి స్వగ్రామమైన నారాయణపల్లికి పూసాల రోడ్డు మార్గంలో ప్రయాణిస్తుండగా అకస్మాత్తుగా చైనా మాంజాఅతడికి తగిలింది.మాంజా బలంగా తగలడంతో అది హెల్మెట్ గ్లాస్‌పైకి ఎగసి మరీ ము క్కు,కనుబొమ్మ చివర తీవ్రగాయాలు అయ్యాయి. ఈ ఘటనతో ఒక్కసారిగా భయాందోళనకు గురైన మహేందర్ ను స్థానికులు వెంటనే చికిత్స కోసం ఆసుపత్రికి తరలిం చారు. అదృష్టవశాత్తు హెల్మెట్ ధరించడం వల్ల ప్రాణాపాయం తప్పిందని స్థానికు లు తెలిపారు. నిషేధిత చైనా మాంజా కారణంగా ఇలాంటి ప్రమాదాలు పెరుగుతున్నాయని స్థానికు లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.పోలీసులు వెం టనే స్పందించి చైనా మాంజా విక్రయాలపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరారు.

## లో వోల్టేజ్ సమస్య పరిష్కా రానికి ముందస్తు చర్యలు

### ఎస్ ఈ గంగాధర్

**సుల్తానాబాద్, జనవరి 16 (నినాదం):**



రాబోయే వేసవికాలంలో లో వోల్టాజి సమస్య త లెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టామని ఎస్ ఈ గంగాధర్, డి ఈ బాలయ్య స్పష్టం చేశారు. శు క్రవారం సుల్తానాబాద్మున్సిపల్ కేంద్రంలోని యా దవ నగర్ ట్రాన్స్ఫార్మర్ను సామర్థ్యం 160 కే వి ఏ పెంచడం జరిగిందని అన్నా రు. ఇప్పటి వర కు 5 అదన పు సామర్థ్యం కల 160 కెవిఎ డి టి ఆర్ ఎస్ పెట్టడం జరిగింది అని చెప్పారు. ఈ కార్యక్ర మంలో ఏడిఈ రామస్వామి, సుల్తానాబాద్ ఏఈ కామణి కిషోర్ తోపాటు సిబ్బంది తదితరులు పా ల్గొన్నారు.

## తుల పండుగ సంక్రాంతి : సర్పంచ్

**మిర్యాలగూడ జనవరి 16( నినాదం) :**



రైతులు మహిళలు కలిసి చేసుకునే పండగే సంక్రాంతి పండగ అని సర్పంచ్ దానావత్ లక్ష్మీ బలరాం అన్నారు శుక్రవారం కురియ తండ గ్రామపంచాయతిలో సంక్రాంతి పండగ సందర్భంగా ముగ్గులపోటి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.గ్రామ పెద్దలు,మహిళలు,యువత పాల్గొనడం జరిగింది. ఈ ముగ్గుల పోటీ కార్యక్ర మాన్ని ఇంత ఘనంగా నిర్వహించిన ధనావత్ గణేష్ ప్రత్యేక ధన్యవాద ములు.ఈ ముగ్గుల పోటీలో పాల్గొన్న మహిళలకి,అక్కా చెల్లెలకి వారికి కూడా ప్రత్యేక ధన్యవాదాలు. ఈ ముగ్గులపోటి కార్యక్రమంలో ధనావత్ హుస్సేన్ నాయక్,వార్డు మెంబర్స్ శ్రీను నాయక్, హరినాయక్, శారద, లాలి, అంగన్వాడీ,ఆశావర్కర్. గ్రామ పెద్దలు,మహిళలు, యువత పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పచ్చి మోసాలకు పాల్పడుతుంది

### బిజెపి మున్సిపల్ తాజా మాజీ ఫ్లోర్ లీడర్ చిలుకూరి రమాదేవి శ్యామ్

**మిర్యాలగూడ జనవరి 16 (నినాదం):**



రాష్టంలోఎక్కడ లేని విధానం మిర్యాల గూడ కాంగ్రెస్ నాయకులు అవలంబిస్తు న్నారని, బిజెపి మున్సిపల్ తాజా మాజీ ఫ్లోర్ లీడర్ చిలుకూరి రమాదేవి శ్యామ్ ఆరోపించారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ గతంలో ప్రజా పాలన పేరుతో అన్ని వార్డులలో సమావేశాలు పెట్టి తీసుకున్న దరఖాస్తులు ఎక్కడకు పోయాయని ప్రశ్నించారు. గత 2 సంవత్సరాల పాలనలో డ్రా ద్వారా వచ్చిన అర్హులకు డబల్ బెడ్ రూమ్ లు, ఎందుకు ఇవ్వలేదని, ప్రస్తుతం మున్సిపల్ ఎన్నికల సమయంలో ఇల్లు,ఇంటి స్థలాలు పేరుతో కాంగ్రెస్ నాటకాలు చేస్తున్నా రని వాపోయారు. ప్రభుత్వం నుండి ఎలాంటి గెజిట్ లేకుండాఅధికారులు ఏందుకు కాంగ్రెస్ కు సహకరిస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ చేస్తున్న మోసాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళు తామని, ప్రజా చైతన్యం ద్వారా అధికార పార్టీ మోసాలను ఎండకట్టుతామని చిలుకూరి హెచ్చరించారు.

## గ్రామపంచాయతీ పాలకవర్గాని సన్మానించిన గౌడ్స్ యూత్ సభ్యులు...



**కోదాడ,జనవరి14(నినాదం):**

ఖానాపురం గ్రామ సర్పంచ్ కంటూ లాజర్, ఉపసర్పంచ్ గింజుపల్లి జగన్ ,వార్డు మెంబర్ లతో పాటు గ్రామ మాజీ సర్పంచ్ గింజుపల్లి రఘు లను గ్రామంలోని గౌడ్స్ యూత్ సభ్యులు సంక్రాంతి పండుగ పురస్కరించుకుని... ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ లాజర్ మాట్లాడుతూ... యూత్ సభ్యుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. గౌడ్ సంఘం జిల్లా నాయకులు ఉయ్యాల వీరయ్య గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## సీఎం కప్ టార్చ్ ర్యాలీ

**మిర్యాలగూడ జనవరి 16 (నినాదం)**

మిర్యాలగూడ మిర్యాలగూడలో ఉత్సాహంగా సీఎం కప్ టార్చ్ ర్యాలీ గురువారం నిర్వహించారు. పట్టణం లోనిరామచంద్రగూడెం బైపాస్ వై జంక్షన్ వద్ద ర్యాలీని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ కె.శంకర్ నాయక్ ర్యాలీని ప్రారంభించారు. క్రీడాకారులు, విద్యార్థులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూపల్లె నుంచి ప్రపంచ స్థాయి వరకు క్రీడలను ప్రోత్సహించెందుకే టార్చ్ ర్యాలీ అని ఆయన అన్నారు.విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఒన్ టౌన్ ఎస్ఐ ఎ.సైదిరెడ్డి, యువకులు, విద్యార్థులున్నారు.

### ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం

## వార్డు రిజర్వేషన్లు పారదర్శకంగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్

**నల్గొండ ప్రతినిధి జనవరి 16(నినాదం):**



మున్సిపల్ ఎన్నికల వార్డుల రిజర్వేషన్ల ప్రక్రియ ఎలాంటి తప్పులు లేకుండా పారదర్శకంగా చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు.శుక్రవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో మున్సిపల్ వార్డుల రిజర్వేషన్ల విషయమై ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లతో ఆయన సమావేశం నిర్వహిం చారు. మున్సిపాలిటీల్లో వార్డుల రిజర్వేషన్లు ఖరారు చేసే సమయంలో ప్రభుత్వం జారీ చేసిన జీవో ను తప్పనిసరిగా అనుసరించాలని తెలిపారు. మహిళలు, ఎస్సీ, ఎస్టీ, బీసీలకు కేటాయించిన రిజర్వేషన్లు నిబంధనల ప్రకారం, పారదర్శకంగా అమలు చేయాలన్నారు.గత ఎన్నికల రిజర్వేషన్ డేటా, జనాభా గణాంకాలు, రొటేషన్ విధానం వంటి అంశాలను సమగ్రంగా పరిశీలించి ఎలాంటి పొరపాట్లకు అవకాశం లేకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు.మున్సిపల్ కమిషనర్లు వారి పరిధిలోని వార్డుల వివరాలు, రిజర్వేషన్ పట్టికలను ముందుగానే సిద్ధం చేసి జిల్లా యంత్రాంగానికి సమర్పించాలని, అవసరమైన చోట స్పష్టత కోసం వెంటనే సంప్రదించాలని ఆదేశించారు. ఎన్నికల ప్రక్రియ సవ్యంగా సాగేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. రెవిన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు హాజరయ్యారు.

## మునుగోడులో ముఖ్యమంత్రి కప్ క్రీడాజ్యోతి కి ఘన స్వాగతం

***క్రీడా స్ఫూర్తిని నింపుతూ భారీ ర్యాలీ***

**మునుగోడు, జనవరి 16 (నినాదం):**




గ్రామీణ స్థాయి నుంచి ప్రపంచస్థాయికి క్రీడాకా రులను తయారు చేయాలని, సదుద్దేశంతో తెలంగాణ రాష్ట్ర క్రీడా సాధికారిక సంస్థ జీవనం కోసం క్రీడలు అనే నినాదంతో గ్రామీణ యువతలో క్రీడల పట్ల ప్రోత్సాహాన్ని పెంపొందించడానికి జిల్లా యువజన క్రీడల సమాఖ్య ఆధ్వర్యంలో, ముఖ్యమంత్రి కప్ క్రీడా జ్యోతి ర్యాలీ నిర్వహిస్తోంది.. మునుగోడు నియోజకవర్గ కేంద్రంలోకి సీఎం కప్ టార్చ్ ర్యాలీ చేరుకోవ డంతో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ఆదేశానుసారం ర్యాలీకి ఘన స్వాగతం పలికారు స్థానిక నాయకులు, అధికా రులు యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి, వయస్సు తో నిమిత్తం లేకుండా ప్రతి ఒక్కరూ క్రీడలు ఆడుతూ శారీరకంగా మానసి కంగా దృఢంగా తయారవ్వాలనే రాజ్ గోపాల్ రెడ్డి సంకల్పానికి అనుగుణంగా ముఖ్యమంత్రి కప్ క్రీడా జ్యోతి ర్యాలీకి మునుగోడు ఇన్‌చార్జ్ తహసీల్దార్ నేలపట్ల నరేష్ నల్లగొండ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మేకల ప్రమోద్ రెడ్డి, మునుగోడు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బీమనపల్లి సైదులు ,నల్లగొండ జిల్లా యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు పాల్వాయి జితేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ,పలువురు ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో, మునుగోడు మండల మరియు పట్టణ సీనియర్ కాంగ్రెస్ నాయకులు, పలు గ్రామాల సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, వార్డు సభ్యులు, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### పొట్ట కోసం పాలేరు పని చేస్తే

## పిడి గుద్దులు...చిత్రహింసలా...

- **పోలీసులంటే భరోసా ఇవ్వాలే కానీ అవమానపరుస్తరా**
- **ఎవరిని కాపాడేందుకు చట్టాలు అమలు చేస్తుండ్లు**
- **మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**

**మహాముత్తారం, జనవరి 16 (నినాదం):**



పొట్ట కూటికోసం పాలేరు పని చేస్తే యజమాని పిడిగుద్దులు, చిత్ర హింసలకు గురి చేయడం ఏంటని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ప్రశ్నించారు. కడుపు కోసం పాలేరుగా పనిచేస్తున్న గంధం రాజబాబును అదే గ్రామానికి చెందిన యజమాని గడ్డం వెంకటరాజం కొట్టడమే కాకుండా చిత్రహింసలకు గురి చేశాడని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తే ఇప్పటి వరకు ఇంక్వైరీ పేరిట పోలీసులు కాలయాపన చేస్తున్నారని పుట్ట మధు పేర్కొన్నారు. శుక్రవారం గంధం రాజబాబును ఆయన పరామర్శించి వివరాలు పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బాధితుడు రాజబాబు పోలీస్ స్టేషన్లో దరఖాస్తు ఇవ్వడానికి వెళ్తే ఎస్సై దరఖాస్తు తీసుకోకుండా ఈ రోజు ఫిర్యాదు చేసి రేపు నీవు డబ్బులు తీసుకొని అతనితో కాంప్రమైజ్ అవుతావని బాధితునికి అవహేళన చేస్తూ, అవమానపరిచాడని అన్నారు. భారతదేశంలో ఇప్పటి వరకు కుల వివక్ష కొనసాగుతుందని ఇది దీనికి నిదర్శనం అని అన్నారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ ఆక్ట్ ప్రభుత్వాలు, చట్టాలు ఇంత కూడా ఎస్సీ ఎస్టీలకు వర్తించటం లేదని , ఎవ్వరిని అవమానపరిచినా శిక్షించడం లేదన్నారు. ఈ సంఘటన జరిగినా ఇప్పటివరకు మహాముత్తారం మండలంలో కాంగ్రెస్ లీడర్లను కాపాడుతున్నారని ఆయన ఆరోపించారు. బి ఆర్ఎస్ ప్రభుత్వంలో ఎస్సీ ఎస్టీలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పాలన జరిగిందని, కానీ ఈనాడు ఎస్సీ ఎస్టీలను వాడుకొని రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన ఎమ్మెల్యే ఆ కేసులు మాత్రం ఇప్పటి వరకు బయటకు తీయకుండా వారిపైనే దాడులను ప్రోత్సహిస్తున్నాడని ఆరోపించారు. మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు లో మార్పు ఎప్పుడొస్తుందోనని, పోలీస్ స్టేషను కాంగ్రెస్ పార్టీ కార్యాలయంగా మార్చిన చరిత్ర నీదేనని ఆయన అన్నారు. పిటిషన్లు ఇవ్వడానికి పోలీస్ స్టేషన్ కి వస్తే అనేక చిన్న చిన్న విషయాలలో ఇబ్బందికి గురి చేస్తున్నాడని మండల ప్రజలు ఆరోపిస్తున్నారని ఆయన అన్నారు. ఇంత పెద్ద అవమానం జరిగి ఒక కుటుంబం రోడ్డు పాలై ప్రమాదానికి గురైందని, దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆయన తమ్ముడు శీను బాబు అండగా ఉంటూ కాపాడుతారని ధైర్యంతో ఇలా ప్రవర్తిస్తున్నారని ఆయన అన్నారు. ఇప్పటికైనా మంథని ఎమ్మెల్యే తన ఆలోచనలు మార్చుకోని, రాజబాబు కుటుంబానికి న్యాయం చేయాలని ఈ సందర్భంగా ఆయన హితవు పలికారు.

## చైనా మాంజాను అమ్ముతున్న వ్యక్తిని అరెస్టు చేసిన పోలీసులు

### చైనా మాంజాను అమ్మిన కొనుగోలు చేసిన చట్టపరమైన చర్యలు తీసుకుంటాం : చౌటుప్పల్ సిఐ మన్మధ కుమార్

**మునుగోడు, జనవరి 16 (నినాదం):**



మునుగోడు నియోజకవర్గం, యాదాద్రి భువనగిరి జిల్లా. చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో శుక్రవారం నాడు, సీఐ జి. మన్మధ కుమార్ ఆదేశాల,మేరకు బ్లూ కోల్ట్ 2 విధులు నిర్వర్తిస్తుండగా, ఉదయం 11:00గంటల సమయంలో , గాంధీ పార్క్ వద్ద ప్రభుత్వం నిషేధించిన చైనా మాంజాను అమ్ముతున్నట్లు సమాచారం రాగా మేము వెంటనే ఉదయం 11:30 గంటల గాంధీ పార్క్ వద్దకు చేరుకున్నామని అక్కడ పతంగి (గాలిపటాలు ), అమ్ముతున్న వ్యక్తి ఉన్నాడని, ఆ వ్యక్తి వద్ద ప్రభుత్వం చేత నిషేధించబడిన మాంజా దొరికిందని పోలీసులు తెలిపారు. దాని వివరాలు:1) మోనో గోల్డ్ బ్రాండెడ్ మాంజా-2 (2) మోనో గోల్డ్ బ్లాక్ మాంజా -(1) ,(3) చిన్న ప్యాకెట్లు - (50) ఉన్నవి. అతని వివరాలు తెలుసుకునగా, అతని పేరు, ఎండి అమీర్ తండ్రి జంగీర్ ( 23) వృత్తి ఆటో డ్రైవర్ చౌటుప్పల్ పట్టణంలోని బంగారిగడ్డ కాలనీ కి చెంది నవాడిగా తెలిసినది. అతడు అట్టి చైనా మాంజాను దుల్ పేట్ చెందిన ఒక వ్యక్తి వద్ద కొనుగోలు చేసినట్లు తెలిపినాడు వాటిని సీజ్ చేసి అతని పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ మన్మధ కుమార్ తెలిపారు. సీఐ మాట్లాడుతూ, ఇలాంటి ప్రమాదకరమైన చైనా మాంజాలు కొనుగోలు చేసిన అమ్మిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, తెలిపారు.

## నేషనల్ హైవే 65 ఆంధ్ర నుండి హైదరాబాద్ చేరుకునే వాహనాలు దారి మళ్లింపు

### జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్

**నల్లగొండ ప్రతినిధి జనవరి 16( నినాదం):**



ప్రజల శ్రేయ స్సు దృష్ట్యా నిరంతర నిశిత పరిశీలనలో ఉండే నల్లగొండ పోలీసులు సంక్రాంతి పండగ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి పండగ పూర్తి చేసుకొని ఒకే సారి హైదరాబాద్ నగరానికి భా రీగా వాహనాలు రానున్న నేపథ్యంలో నేషనల్ హైవే- 65 ( హైద్రాబాద్-విజయవాడ) పై చిట్యాల పెద్ద కాపర్తి వద్ద ప్లై ఓవర్ నిర్మాణ పనులు కొన సాగుతోన్న నేపథ్యంలో ట్రాఫిక్ జా మ్ అయ్యేందుకు అవకాశాలు ఉన్నందున ట్రాఫిక్ రద్దీని ని వారించేందుకు ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టినట్లు శు నల్లగొం డ ఎస్పీ శరత్ చంద్ర పవర్ శుక్రవారం ప్రకటన విడుదల చేశారు.

**దారి మళ్లింపు వివరాలు ఇలా గుంటూరు నుంచి హైదరాబాద్ వెళ్లే వాహనాలు :**

గుంటూరు→మిర్యాలగూడ→ హాలియా → కొండ మల్లేపల్లి →చింతపల్లి – మాల్ మీదుగా హైదరాబాద్.

మాచర్ల నుంచి హైదరాబాద్ వెళ్లే వాహనాలు: మాచర్ల →నాగార్జునసాగర్→ పెద్ద వూర→కొండ పల్లేపల్లి – చింతపల్లి– మాల్ మీదుగా హైదరా బాద్.

**నల్లగొండ నుంచి హైదరాబాద్ వైపు వెళ్లే వాహనాలు**

నల్లగొండ – మార్రిగూడ బై పాస్ – మునుగోడు→ నారాయణ పూర్– చౌటుప్పల్ (ఎన్.హెచ్ 65)మీదుగా హైదరాబాద్.

**విజయవాడ నుంచి హైదరాబా ద్ వెళ్లే భారీ వాహనాలు..**

కోదాడ–హుజూర్ నగర్– మిర్యాల గూడ–హాలియా–చింత పల్లి– మాల్ మీదుగా హైదరా బాద్.

ఇక ఎన్. హెచ్ 65 (విజయవాడ –హైదరాబాద్ )రహదారి పై చిట్యాల, పెద్దకాపర్తిలో ప్లై ఓవర్ నిర్మాణాలు జరుగుతున్నం దున ట్రాఫిక్ జామ్ అయిన పక్షంలో చిట్యాల నుండి భువ నగిరి గుండా హైద్రాబాద్ మళ్లించడం జరుగుతుంద న్నారు. ఈ మార్గాల ద్వారా వెళ్లడం వల్ల ప్రధాన రహదారి విజయ వాడ, హైద్రాబాద్ పై (ఎన్. హెచ్ 65 )ట్రాఫిక్ ఒత్తిడి తగ్గి, ప్ర యాణికులు గమ్యస్థానాలకు త్వరగా చేరుకోవచ్చని పోలీసులు తెలిపారు.పండగ రోజులలో ట్రాఫిక్ పోలీసులు కీలక కూడళ్ల వద్ద వి ధులు నిర్వహిస్తూ, డ్రోన్ కెమెరాలు, సీసీటీవీ నిఘాతో ట్రాఫిక్ పరిస్థితిని ఎప్పటిక ప్పుడు పర్యవేక్షిస్తున్నారని తెలిపా రు. ఎలాంటి అత్యవసర పరిస్థితు ల్లోనైనా డయల్ 100 ని సంప్రదించాలని జిల్లా ఎస్పీ ఈ సందర్భంగా కోరారు.

## పదవి మీద ఆశతో కాదు... అభివృద్ధి అనే ఆశయంతో వస్తున్నా

- ***దీర్ఘకాల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా***
- ***14వ వార్డు లో పోటీ చేస్తా... ప్రజలు ఆశీర్వదించండి***
- ***విద్యావంతుడు బిజెపి యువనేత మేకల కిరణ్ యాదవ్***

**సుల్తానాబాద్, జనవరి 16(నినాదం):**



పదవి మీద ఆశతో కాదు... అభివృద్ధి అనే ఆశయంతో ప్రజల ముందుకు వ స్తున్నానని 14 వ వార్డు కౌన్సిలర్ గా ఆశీర్వదిం చాలని మేకల కిరణ్ యాదవ్ కోరారు. సుల్తానాబాద్ మున్సిపల్ కేంద్రంలోని పూసల గ్రామానికి చెందిన మేకల కిరణ్ యాదవ్ ఉన్నత విద్యావం తుడు, ఐటి ఉద్యో గం చేసుకుంటూ సామాజిక సే వలో ముందుంటారు. పూసల పదేండ్ల దీర్ఘకాలం గా అభివృద్ధికి నోచుకోక కొట్టుమిట్టాడుతున్న త రుణంలో తాను కౌన్సిలర్ గా పోటీ చేయాలనే దృ ఢ సంకల్పంతో బరిలో నిలుస్తున్నాడు.ఈ సంద ర్భంగా మాట్లాడుతూ, 10 ఏండ్లుగా పూసల లో డ్రైనేజ్ వ్యవస్థ, రోడ్లు , స్మశాన వాటికలో సదుపా యాలు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్న నేపథ్యం లో నేను కౌన్సిలర్ గా పోటీ చేయాలని సంకల్పం తో మీ ముందుకు వస్తున్నానని 14 వార్డు ప్రజలు ఆశీర్వదిం చాలని కోరారు. 14వ వార్డు అభివృద్ధి చెందాలంటే యువ తకు పట్టం కట్టాలని, కౌన్సిలర్ గా గెలిపిస్తే వార్డు ప్రజలకు కష్టసుఖాలకు అందు బాటులో ఉంటూ, కనీస సౌకర్యాలు కల్పించడమే కాకుండా ఆదర్శవార్డుగా తీర్చిదిద్దానని మేకల కిరణ్ కుమార్ హామీ ఇచ్చారు.

## రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యం : ఎస్సై ఉదయ్ కిరణ్

### 'అరైవ్ అలైవ్–2026' అవగాహన కార్యక్రమం



**గోదావరిఖని, జనవరి 16 (నినాదం):**

రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన 'అరైవ్ అలైవ్–2026' కార్యక్రమంలో భాగంగా ఎన్‌టీపీసీ పోలీసుల ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్ర మంలో ఎస్సై టి. ఉదయ్ కిరణ్ పాల్గొని, రహదారి భద్రత యొక్క ప్రాము ఖ్యతను వివరించారు. ట్రాఫిక్ నియమాలు , ద్విచక్ర వాహనదారులు తప్పని సరిగా హెల్మెట్ ధరించాల్సిన అవసరం, కార్లలో ప్రయాణించే వారు సీట్‌బెల్ట్ వినియోగం, మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల జరిగే ప్రమాదాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ రోడ్డు ప్రమాదాల నివా రణలో ప్రతి పౌరుడి బాధ్యత కీలకమని ఆయన తెలిపారు. కార్యక్రమంలో వివిధ సంస్థల ప్రతినిధులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## గోదావరిఖనిలో టేబుల్ టెన్నిస్ అకాడమీ

**గోదావరిఖని, జనవరి 16:**



గోదావరిఖని స్థానిక కళ్యాణ్‌నగర్‌లోని త్రివేణి కాంప్లెక్స్‌లో టేబుల్ టెన్నిస్ అకాడమీని ఈ నెల 18న ప్రారంభించనున్నట్లు అకాడమీ నిర్వాహకులు, చీఫ్ కోచ్ ఎస్కే సలీమ్ తెలిపారు. పిల్లలలో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికి తీసి రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడాకారులను తయారు చేయడమే లక్ష్యమన్నారు. అకాడమీ ప్రారంభం అనంతరం అదే రోజు ఒక్కరోజు టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పోటీలలో అడ్వాన్స్ సింగిల్స్, డబుల్స్ విభాగాల్లో మహిళలు, పురుషులకు ప్రత్యేకంగా, అలాగే అండర్–11, అండర్–13, అండర్–15 వయో వర్గాలకు కంబైన్డ్ పోటీలు నిర్వహించనున్నట్లు చెప్పారు. ముందస్తు రిజిస్ట్రేషన్ చేసుకున్న క్రీడాకారులు మాత్రమే పోటీలలో పాల్గొనడానికి అర్హులని తెలిపారు. సింగిల్స్ విభాగానికి రూ.500, డబుల్స్ విభాగానికి రూ.1000 ఎంట్రీ ఫీజుగా నిర్ణయించినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో క్రీడాకారులు మేకల క్రాంతికుమార్, గడ్డం రమేష్, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ యూత్ కమిటీ ఎన్నిక...



**కోదాడ,జనవరి15(నినాదం):**

అనంతగిరి మండలం వెంకట్రామాపురం గ్రామ అంబేద్కర్ యూత్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా తుల్లూరి అనిల్, ఉప అధ్యక్షులుగా పల్లె తిరుపతి రావు, ప్రధాన కార్యదర్శి తుల్లూరి శ్రీ కాంత్,లతో పాటు కార్య వర్గాన్ని ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమానికి అధ్యక్షత హర్ష బాలు మాట్లాడుతూ యువత కలసి మెలసి ఐక్యామత్యంగా ఉంటే ఏదైనా సాధించ వచ్చాన్నారు యువత చెడు వ్యాసనలకు దూరంగా ఉండి గ్రామ అభివృద్ధికి సహకరిద్దాందామనరు, ఈ కార్యక్రమం లో పల్లె చుక్కయ్య, సూదుల సురేష్,పల్లె గోపి, తుల్లూరి నవీన్ యూత్ సభ్యులు పాల్గొన్నారు,

## ప్రజలకు ఇబ్బంది కలిగితే ట్రాన్స్ఫార్మర్ మారుస్తాం

**కోదాడ, జనవరి15(నినాదం):**



అమీనాబాద్ లోని ఇందిరమ్మ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేయ బోతున్న ట్రాన్స్ఫార్మర్ వల్ల ఇబ్బందులు తలెత్తుతున్నా యని స్థానిక ప్రజలు విద్యుత్ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు శుక్రవారం విద్యుత్ ఏ ఈ సీతారామయ్య గ్రామంలో ప్రత్యక్షంగా పరిశీలించారు. ప్రజల భద్రతే తమ ప్రధాన లక్ష్యమని ప్రజల ఇబ్బందుల దృష్ట్యా ట్రాన్స్ఫార్మర్ ను గ్రామంలో అనువైన ప్రదేశానికి తరలిస్తామని హామీ ఇచ్చారు. అంతకుముందు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముసుకు శ్రీనివాస్ రెడ్డి సైతం ట్రాన్స్ఫార్మర్ ను పరిశీలించి ఇబ్బందులు లేకుండా వేరే చోటికి మార్చాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు.. ఈ కార్యక్రమంలో...మాజీ సర్పంచ్ ముత్తినేని కోటేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు చిలకమూడి శ్రీనివాసరావు, తదితరులు ఉన్నారు.

## ఆదర్శ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ



**నర్సంపేట జనవరి 16 (నినాదం) :**
నర్సంపేట నియోజకవర్గం ఖానాపురం ఆదర్శ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ముగ్గుల పోటీలకు ఖానాపురం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ దాసరి రమేష్, బహుమతుల దాత గోనుగుంట్ల పెద్దారావు సహకారంతో ఖానాపురం హై స్కూల్ ఆవరణలో మహిళలకు సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా దాత కీర్తిశేషులు మచ్చిక సాంబలక్ష్మి గారి జ్ఞాపకార్థం భర్త మచ్చిక రాములు వారి కుమారులు మచ్చిక శ్రీకాంత్ గౌడ్, శ్రీధర్ గౌడ్ లు ప్రథమ బహుమతికి కేటాయించిన రూ 5016, షీల్డును కామని ప్రవళిక గెలుచుకున్నారు. అలాగే దాత కీర్తిశేషులు గోగినేని ఉదయలక్ష్మి వారి జ్ఞాపకార్థం వారి కుమారులు గోగినేని శ్రీనివాసరావు కేటాయించిన ద్వితీయ బహుమతి రూ 3016,షీల్డును తరాల మానస గెలుచుకున్నారు. తృతీయ బహుమతి కామని వనజకు రూ 1016 ఆదర్శ యూత్ అసోసియేషన్ నిర్వాహకులు అందజేయడం జరిగింది. కన్సోలేషన్ బహుమతుల కింద తలగంపల సునీత, దేవినేని రాజేశ్వరికి బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. అలాగే ముగ్గుల పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతులు ప్రధానం చేశారు.విజేతలకు బహుమతులను గ్రామ సర్పంచ్ దాసరి రమేష్ ,దాత గోనుగుంట్ల పెద్దారావు, మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, ఆలయ కమిటి ఛైర్మన్ గొల్లపూడి సుబ్బారావు, పంచాయతీ కార్యదర్శి సుప్రజ , గోగినేని శ్రీనివాసరావు ,పూర్ణ ,అజహార్ , గుండ్లపెల్లి విజయ్ కుమార్ , శ్రీను ,డెంకన చిన్న వెంకన్న , రాము ,పూర్ణ ,వార్డు మెంబర్లు ,ఆదర్శ యూత్ వడ్డే వెంకటేష్ , రాజశేఖర్ ,గంగాపురం రాజు ,జాకీర్ హుస్సేన్ ,గంగాపురం అనిల్ ,మారబోయిన రాజేంద్రప్రసాద్ కామని ప్రమోద్ ,బిఆర్ ఎస్ నాయకులు మచ్చిక అశోక్ ,వల్లే శ్రీను , అందజేశారు.పిఈటీ రాణీ, వి.రామ్మోహన్ , సుప్రజలు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు.

## బీఆర్ఎస్ కార్యకర్తను పరామర్శించిన మాజీ మంత్రి

**వనపర్తి ప్రతినిధి, జనవరి 16 (నినాదం):**



వనపర్తి జిల్లా కేంద్రం లోని 3వ వార్డుకు చెందిన బీఆర్ఎస్ కార్యకర్త ఫిరోజ్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి జిల్లా కేంద్రంలోని సుధా నర్సింగ్ హోమ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.ఈ విషయాన్ని మాజీ కౌన్సిలర్ సమద్ మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డికి సమాచారం అందించారు. శుక్రవారం నిరంజన్ రెడ్డి సుధా నర్సింగ్ హోమ్ ఆసుపత్రికి వెళ్లి చికిత్స పొందుతున్న ఫిరోజ్ ను పరామర్శించారు.జరిగిన సంఘటనను అడిగి తెలుసుకుని దైర్యం చెప్పి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. నిరంజన్ రెడ్డి వెంట బీఆర్ఎస్ నాయకులు నందిమల్ల అశోక్, సయ్యద్, అరీఫ్ పాషా తదితరులు ఉన్నారు.

## ట్రాఫిక్ రూల్స్ ను ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పాటించాలి

**- ప్రమాదాల రహిత మహబూబాబాద్ జిల్లాగా తీర్చిదిద్దాలి**
**- మహేందర్ రెడ్డి సర్కిల్ ఇన్స్పెక్టర్ మహబూబాబాద్**



**మహబూబాబాద్ జనవరి 16(నినాదం):**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పోలీస్, రవాణా శాఖ సంయుక్త, ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ డాక్టర్ శబరీష్, ల పిలుపుమేరకు జిల్లా వ్యాప్తంగా రోడ్డు భద్రత మాస ఉత్సవాలు, రోడ్డు భద్రత ట్రాఫిక్ రూల్స్ నిబంధన పై ప్రతి ఒక్కరిలో అవగాహన కార్యక్రమాలు, ప్రచారం నిర్వహించి ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని, సర్కిల్ ఇన్స్పెక్టర్ మహేందర్ రెడ్డి అన్నారు.అందులో భాగంగానే ఈరోజు కలెక్టరేట్ ప్రాంగణంలోని అన్ని విభాగాల అధికారులు, ఉద్యోగులతో సమావేశం నిర్వహించారు క్షేమం ఒకటే కాదు ట్రాఫిక్ రూల్స్ నిబంధనలు ప్రతి ఒక్కరి బాధ్యత అని అందరూ పక్కాగా పాటిస్తూ ఎదుటి వారికి కూడా పాటించే విధంగా చర్యలు తీసుకోవాలని మనము మన కుటుంబం పిల్లలకు ట్రాఫిక్ రూల్స్ నిబంధనలపై వివరించాలని సూచించారు, ఉద్యోగానికి లేదా ఇతర ప్రయాణాలు చేసే ముందు వాహనదారులు హెల్మెట్, సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని, కలెక్టరేట్లో అన్ని విభాగాల శాఖ అధికారులు వారి వారి క్షేత్రస్థాయి సిబ్బంది అందరికీ ప్రత్యేక సర్కులర్ జారీ చేసి నిబంధనలు పాటించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని ,నో పార్కింగ్ జోన్ లో వాహనాలు పార్కింగ్ చేయకూడదని, ట్రాఫిక్ సిగ్నల్స్ ,రోడ్డు భద్రత సింబల్స్ నిశితంగా పరిశీలించి వాహనం నడపాలని, అతివేగంతో ప్రయాణం చేయకూడదని, పాదచారులు రోడ్డు దాటే క్రమంలో నిబంధనలు పాటించాలని సూచించారు. ట్రాఫిక్ రూల్స్ నిబంధనలపై జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి దేశీ రామ్ నాయక్, ఉద్యానవన శాఖ అధికారి జి. మరియన్న, డిపిఆర్ఓ పి. రాజేంద్రప్రసాద్, మందుల శ్రీరాములు, వెంకటేశ్వర్లు, సంతోష్, తదితరులు మాట్లాడారు, అనంతరం క్షేమంగా చేరుకోండి. క్షేమంగా జీవించండి అనే పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, ఎస్ఐలు అరుణ్ కుమార్, ప్రశాంత్, కలెక్టరేట్ సిబ్బంది ఏ.రవీందర్, నరేష్ రెడ్డి, ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు.

## మణిగిల్లల్లో విజేతలకు బహుమతుల ప్రదానం

**వనపర్తి ప్రతినిధి, జనవరి 16 (నినాదం)**
పెద్దమందడి మండలం మణిగిల్ల గ్రామంలో భోగి పండుగ సందర్భంగా నిర్వహించిన ముగ్గుల పోటీల్లో విజేతలకు శుక్రవారం బహుమతుల ప్రధానం చేసినట్లు సర్పంచ్ పలుస శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. జూనియర్స్ విభాగంలో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో మొదటి బహుమతిని బోడి ప్రణవి, రెండవ బహుమతి వై.లాస్య, మూడవ బహుమతి గొంది లాస్య, ఈ పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కన్సిలేషన్ ప్రైజ్ ఇవ్వడం జరిగిందని సర్పంచ్ పలుస శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. సీనియర్స్ విభాగంలో ముగ్గుల పోటీల్లో పాల్గొన్న విన్నర్స్ కు మొదటి బహుమతి శైలజ, రెండవ బహుమతి పి.ఝాన్సీ, మూడవ బహుమతి ఊదరి అక్షయ, ఈ పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కన్సిలేషన్ ప్రైజ్ లు ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు. ఎద్దుల బండ్ల పోటీలో పాల్గొన్న విజేతలకు మొదటి బహుమతి జాజలి రాములు, రెండవ బహుమతి బండపల్లి ఆంజనేయులు, మూడవ బహుమతి మండ్ల బాలయ్య, మండ్ల బుచ్చన్న లతోపాటు ఎడ్ల బండి పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కన్సిలేషన్ ప్రైజ్ లు ఇచ్చినట్లు సర్పంచ్ పలుస శ్రీనివాస్ గౌడ్ చెప్పారు



# ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనతోనే ప్రమాదాలు

### డీఎస్పీ సంపత్ రావు



**జయశంకర్భూపాలపల్లి బ్యూరో, (నినాదం):**
వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించడం మూలంగానే అనేక ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని డీఎస్పీ సంపత్రావు అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన అరివ్ అలైవ్ రోడ్ సేఫ్టీ కార్యక్రమంలో భాగంగా భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఆదేశాల మేరకు కలెక్టరేట్ కార్యాలయంలో ఉద్యోగులకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ రోజురోజుకు పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణం ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనేనని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్లు ఇతర వాహనాల్లో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ను తప్పనిసరిగా వినియోగించాలని సూచించారు. ఇవి చిన్న నియమాలుగా కనిపించినప్పటికీ ప్రమాద సమయంలో ప్రాణాలను కాపాడే అత్యంత కీలక భద్రతా చర్యలని వివరిం చారు. అధిక వేగంతో వాహనాలు నడపడం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం, మొబైల్ ఫోన్ వినియోగిస్తూ వాహనం నడపడం వంటి ప్రమాదకర అలవాట్లను పూర్తిగా నివారించాలని సూచించారు. అలాగే ట్రాఫిక్ సిగ్నల్స్, రోడ్డు సంకేతాలను తప్పనిసరిగా పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. ప్రతి వ్యక్తి సురక్షితంగా తన గమ్యస్థానానికి చేరుకోవడమే నని పేర్కొంటూ, ప్రభుత్వ ఉద్యోగులు ముందుగా రోడ్డు భద్రత నియమాలను పాటిస్తూ ప్రజలకు ఆదర్శంగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు. కలెక్టరేట్ కార్యాలయంలో పనిచేస్తున్న ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని, రోడ్డు భద్రత నియమాలను తప్పనిసరిగా పాటిస్తూ, ప్రజల్లో ట్రాఫిక్ అవగాహన కల్పించేందుకు కృషి చేస్తామని కలెక్టరేట్ ఉద్యోగులతో ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, జిల్లా విద్యాశాఖాధికారి, మోటారు వాహనాల తనిఖీ అధికారి, అడ్మినిస్ట్రేషన్ అధికారి, భూపాలపల్లి ఎస్సైతో పాటు వివిధ శాఖలకు చెందిన అధికారులు కలెక్టరేట్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# భక్తులకు ఎలాంటి ఇబ్బందుల్లేకుండా ఏర్పాట్లు చేయాలి

**యుద్ధప్రాతిపదికన మౌళిక సదుపాయాలు పూర్తి చేయాలి - సమీక్ష సమావేశంలో కలెక్టర్ రాహుల్ శర్మ**

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):**
జిల్లాలో నిర్వహించనున్న మినీ మేడారం జాతరలకు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో మండల ప్రత్యేక అధికారులు, పంచాయతీ రాజ్, విద్యుత్, ఇంజనీరింగ్, మిషన్ భగీరథ, గిరిజన సంక్షేమ శాఖ, తహసీల్దార్లు, ఎంపీడీఓలు తదితర శాఖ ల అధికారులతో మేడారం జాతరల నిర్వహణపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతర ప్రాంగణంలో పొదలు, పిచ్చి మొక్కలు తొలగించాలని, భక్తుల సౌకర్యార్థం త్రాగునీరు, మరుగుదొడ్లు, తాత్కాలిక మరుగుదొడ్లు, విద్యుత్ సౌకర్యం, పారిశుద్ధ్య కార్యక్రమాలు వంటి మౌలిక సదుపాయాలు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని సూచించారు. జాతర సమయంలో నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్య లు తీసుకోవాలని, మిషన్ భగీరథ ద్వారా పరిశుభ్రమైన త్రాగునీరు అందించాలని ఆదేశించారు. జాతరలు జరిగే మార్గాల్లో రోడ్లకు ఇరువైపుల పొదలు, పిచ్చి మొక్కలు తొలగించాలని, మూల మలుపుల వద్ద సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని, దెబ్బతిన్న రోడ్లు మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు. ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. స్థానిక తహసీల్దార్లు, ఎంపీడీఓలు జాతర జరిగే ప్రదేశాలను పరిశీలించి



చేయాల్సిన సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. జాతరలు నిర్వహించే మండలాల్లో మండల ప్రత్యేక అధికారులు పూర్తి బాధ్యత తీసుకోవాలని, భూపాలపల్లి మండలంలో కమలాపూర్, గుర్రంపేట ప్రాంతాల్లో రెండు జాతరలు జరుగుతున్నందున ఇద్దరు ప్రత్యేక అధికారులను నియమించినట్లు తెలిపారు. ఈ నెల 23 వరకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసి, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి మేడారం జాతరలను విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి , సీపీఓ బాబురావు, పీఆర్ ఈఈ వెంకటేశ్వర్లు, మండల ప్రత్యేక అధికారులు సునీల్, బాబురావు, విద్యుత్ శాఖ డీఈ రాజిరెడ్డి, ఆర్డీవో హరికృష్ణ, డీఎల్పీఓ మల్లికార్జున రెడ్డి, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, ఎంపీఓలు తదితరులు పాల్గొన్నారు.

# రెండేళ్లలో ఒకసారి కంటితుడుపుగా కనబడ్డ ఎమ్మెల్యే

- రెండేళ్లు వృధా చేసిండు... మరో రెండేళ్లో ఏం చేస్తరో చెప్పాలే
- ఎన్నికల్లో అన్ని వర్గాలను మోసం చేసి పదవులు పొందిండ్లు
- బీఆర్ఎస్ ప్రభుత్వంలో మండలాలకు మేలు జరిగింది
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



**మహాముత్తారం, జనవరి 16 (నినాదం):**
ప్రజల ఓట్లతో గెలిచిన మంథని ఎమ్మెల్యే శ్రీధర్ బాబు రెండేళ్ల కాలంలో మహాముత్తారం మండలానికి కేవలం ఒక్కసారి కంటితుడుపుగా కనబడి పోయాడని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఎద్దేవా చేశారు. శుక్రవారం మహాముత్తారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్ల కాలంలో మహాముత్తారం మండలం ఒక్కశాతం కూడా మెరుగుపడలేదన్నారు. ఆనాడు స్వర్గీయ ఎన్టీ రామారావు హయాంలో మండలాలు ఏర్పడితే అనేక మారుమూల మండలాలు నక్సల్స్ ప్రాభల్యంతో కార్యాలయాలు ఏర్పాటు కాలేదన్నారు. కానీ బీఆర్ఎస్ ప్రభుత్వ హాయాంలో కేసీఆర్ నాయకత్వంలో తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత అనేక మండల కేంద్రాలకు ప్రభుత్వ కార్యాలయాలను తీసుకువచ్చి ప్రభుత్వ సేవలను ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. అయితే ఈ రెండేళ్ల కాలంలో మాత్రం మహాముత్తారం మండలాన్ని అభివృద్ధిలో అమడదూరంలోనే నిలిపివేశారని ఆయన అన్నారు. ఇప్పటికే రెండేళ్లు వృధా చేశారని, మిగిలిన రెండేళ్లలో ఈ సమాజానికి ఏం చేస్తరో మంథని ఎమ్మెల్యే సమాధానం చెప్పాలన్నారు. ఎన్నికల సమయంలో అనేక హామీలు ఇచ్చి వాటిని అమలు చేయకుండా మోసం చేశారని, అలాగే దుద్దిళ్ల శ్రీధర్ బాబు సోదరుడు చదువుకున్న యువతకు ఉద్యోగాలు ఇప్పిస్తామని మాయమాటలు చెప్పి మభ్యపెట్టాడని ఆయన అన్నారు. ఆనాడు దేవాదుల నుంచి నీటి అలికేషన్ కోసం తాము ప్రయత్నం చేసి బోర్లగూడెం, రెడ్డిపల్లి, కనుకునూరు, మీనాజిపేట గ్రామాల్లో వాల్స్ ఏర్పాటు చేసి నీటిని అందించామని గుర్తు చేశారు. మూడు ఓట్లు ఉన్న దుద్దిళ్ల కుటుంబానికి నియోజకవర్గంలో 80శాతం పైబడి ఉన్న బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ వర్గాలు ఓట్లు వేస్తే ఆ కుటుంబం పదవులు సంపాదించుకుంటుందన్నారు. వాళ్లకు పదవులతో కుర్చీలు మారుతుంటే మన తలరాతలు మాత్రం మారడం లేదని ఆయన వాపోయారు. ఇప్పటికైనా కాంగ్రెస్పార్టీలో నాయకులు ఆలోచన చేయాలని, 50ఏండ్లుగా కాంగ్రెస్ పార్టీ జెండా మోస్తూ దుద్దిళ్ల కుటుంబానికి సేవలు అందిస్తుంటే ఏ ఒక్కరి కుటుంబానికైనా సాఫ్ట్వేర్ ఉద్యోగం ఇప్పించాడా అని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రజల గురించి ఆలోచన చేయాలని, మూడుసార్లు మంత్రిగా అవకాశం కల్పించిన వారి అభివృద్ధికి ఆలోచన చేయాలని ఆయన హితవు పలికారు.

**మున్సిపల్ ఎన్నికల కాంగ్రెస్ నాటకాల పట్ల**

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- కాంగ్రెస్ నాయకుల ఇంటి వద్దనే దరఖాస్తులు**
**- బిఆర్ఎస్ రాష్ట్ర యువ నేత నల్లమోతు సిద్ధార్థ**

**మిర్యాలగూడ జనవరి 1(6నినాదం):**



మున్సిపల్ ఎన్నికల వేళ కాంగ్రెస్ నాయకుల కొత్త మిర్యాలగూడ పట్టణ ప్రజ లను మోసం చేసేందుకు కొత్త జిమ్మిక్కు తరలిపోయిందని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నల్లమోతు సిద్ధార్థ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ. ఎన్నికల్లో లబ్ది పొందేందుకు పేద ప్రజల ఆశలతో కాంగ్రెస్నాయకులుచలగాటమాడుతున్నారనివాపోయారుఅధికారిక ప్రకటన లేదని, రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడలేనివిధంగాకేవలంమిర్యాలగూడలోనిఇళ్లు,స్థలాలు ,ఇస్తామంటూ దరఖాస్తులు కోరడం పచ్చి అబద్ధం అని ఆయన అన్నారు. కేవలం రెండు రోజులే గడువు ఇచ్చి దరఖాస్తులు అడగడం వెనుక ఉన్న కుట్రను ప్రజలుగమనించాలన్నారు.ఈ దరఖాస్తులను ప్రభుత్వ అధికారులు తీసుకోవడం లేదన్నారు. మున్సిపల్, రెవెన్యూ అధికారులకు దీనిపై కనీసం సమాచారం లేదని, కేవలం కాంగ్రెస్ నాయకుల ఇళ్ల వద్ద పార్టీ కార్యాలయాలలో ఫారములు నింపడం అంటే ఇది ముమ్మాటికి ఓట్ల కోసం వేస్తున్న గాలమే అని అన్నారు. నకిలీ దరఖాస్తులతో ప్రజలను మోసం చేస్తున్నారని, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పేరుతో ఫేక్ ఫారాలు నింపించి, ఎన్నికల తర్వాత ప్రజలను నట్టేట ముంచేందుకు కాంగ్రెస్ సిద్ధమైందనిఆరోపించారు.గడిచిన పదేళ్ల కాలంలో మాజీఎమ్మెల్యేభాస్కరరావునేతృత్వంలోమిర్యాలగూడ సాధించిన అభివృద్ధిమీకళ్ళముందేఉందని,అడ్డగోలు హామీలతో అధికారంలోకి వచ్చి, ప్రస్తుతం మున్సిపల్ ఎన్నికల కోసం సెంటిమెంటు మాటలతో ప్రజలను వంచించాలని చూస్తున్నారని పేర్కొన్నారు. హెల్మెట్లకు. ఉచితం ఆశలకు లొంగిపోవద్దని, అభివృద్ధిని కాంక్షించే వారికే మద్దతు తెలుపుదామని కోరారు.

## నేటి తరానికి సంస్కృతిని తెలియజేయాలి

**సంక్రాంతి సంబరాలకు ముఖ్య అతిథులుగా హాజరైన ఎస్వి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కెప్టెన్ డాక్టర్ వి .వెంకటేషులు**

**సూర్యాపేట ప్రతినిధి జనవరి 16(నినాదం)**
నేటి తరానికి సంస్కృతిని తెలియజేసే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఎస్వీ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కెప్టెన్ డాక్టర్ వి .వెంకటేశులు అన్నారు గురువారం మునగాల మండలం విజయ రాఘవపురంలో గ్రామీణ ఉద్యోగుల సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సంక్రాంతి సంబురాలకు ఆయన ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ జన్మనిచ్చిన గ్రామానికి సేవ చేయాలన్న సంకల్పంతో ప్రతి సంవత్సరం విద్య వైద్య శిబిరాల ను ఏర్పాటు చేసి గ్రామ ప్రజలకు సేవలందించడం అభినందనీయమని తెలిపారు. పండుగలు సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక అని ఇతర పండుగలను చంద్రుడి గమనం ఆధారంగా జరుపుకుంటే సంక్రాంతి పండుగ మాత్రం సూర్య గమనం ఆధారంగా సౌరమాన ప్రకారం జరుపుకుంటామని పేర్కొన్నారు. మానవ శరీరం పంచభూతాలతో నిర్మితమైనదని సహజ యోగ సాధన ద్వారా మనం సమతుల్య స్థితిలో ఉంటూ ప్రకృతితో మమేకం అవుతూ ప్రకృతి ధర్మాలను అనుసరిస్తూ ఆధ్యాత్మికతను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. అనంతరం ముగ్గుల పోటీలో గెలుపొందిన అభ్యర్థులకు బహుమతులను అందజేశారు.



**కానిస్టేబుల్ కు ఎంపికైన శ్రీకాంత్ ను**

## సన్మానించిన సర్పంచ్ ఉప సర్పంచ్



**వనపర్తి ప్రతినిధి, జనవరి 16 (నినాదం):**
గోపాల్ పేట మండలం పొలికేపహాడ్ గ్రామానికి చెందిన సింగరాపు ఆంజనేయులు పెద్ద కుమారుడు శ్రీకాంత్ గురువారం వెలువడిన సెంట్రల్ ఆర్మీ ఫోర్స్ ఫలితాల్లో సిఆర్పిఎఫ్ కానిస్టేబుల్గా సెలెక్ట్ అయ్యాడు.ఈ సందర్భంగా శుక్రవారం గ్రామ సర్పంచ్ నక్క బంగారయ్య, ఉప సర్పంచ్ జంపన్న, గ్రామస్తులు శ్రీకాంత్ ను శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ శ్రీకాంత్ ను గ్రామ యువత ఆదర్శనంగా తీసుకోవాలని కోరారు. చదువుపై దృష్టి పెట్టి పట్టుదలతో చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని, గ్రామానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో ప్రవేశాలు

**పోస్టర్ ఆవిష్కరించిన కలెక్టర్ ఆదర్శ్ సురభి**




**వనపర్తి ప్రతినిధి, జనవరి 16 (నినాదం)**
మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలల్లో 2026-27 విద్యా సంవత్సరానికి ప్రవేశాల కోసం దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభించినట్లు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు.ఇందుకు సంబంధించిన పోస్టర్ ను జిల్లా కలెక్టర్ శుక్రవారం కలెక్టరేట్లో తన చాంబర్లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా పరిధిలో గల రెండు బాలుర పాఠశాలలు, ఒక బాలికల పాఠశాలలో 5వ తరగతి ప్రవేశాలు అన్ని వర్గాలకు 6వ, 7వ, 8వ తరగతుల మైనార్టీ వర్గాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. కళాశాలలకు సంబంధించి టీ.జీ.ఎం.ఆర్.జేసి-గర్ల్స్ వనపర్తి (ఎంపీసీ,బైపీసీ), టీ.జీ.ఎం.ఆర్.జే సి బాయ్స్ వనపర్తి(ఎంపీసీ,బైపీసీ), టీ.జీ.ఎం.ఆర్.జేసి-దేవరకద్ర కొత్తకోట (ఎం.ఈ.సీ,సీ.ఈ.సీ), ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశలకు ప్రీ ఆన్లైన్ రిజిస్ట్రేషన్ వెబ్ సైట్ : tgmreistelangana.cgg.gov.in ద్వారా లేదా పాఠశాల, కళాశాలలలో సంప్రదించగలరని సూచించారు. ఇందులో పాల్గొన్న జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి అఫ్జలుద్దీన్, ప్రిన్సిపాల్ సౌమ్య, హవీలరాణి, ఉదయ్ కుమార్ పాల్గొన్నారు.

## లక్ష్మీదేవి పల్లిలో టాక్టర్ రివర్స్ గేర్ పోటీలు



**వనపర్తి ప్రతినిధి, జనవరి 16 (నినాదం)**
గోపాల్ పేట మండలం లక్ష్మీదేవి పల్లి గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా శుక్రవారం టాక్టర్ రివర్స్ గేర్ పోటీలు నిర్వహించారు . ఈ పోటీలను గ్రామ సర్పంచ్ గురగాళ్ల బంగారయ్య, గ్రామ పెద్దలు గుంటి చంద్రశేఖర్ ప్రారంభించారు. ఎంతో రసవత్తరంగా జరిగిన టాక్టర్ రివర్స్ గేర్ పోటీల్లో నలుగురు విజేతలుగా నిలిచారు. ఈ పోటీల్లో గెలుపొందిన జానీ, రామకృష్ణ, చరణ్, రాజు లకు ఒక్కొక్కరికి రూ.2016 నగదు బహుమతిని సర్పంచ్ గురగాళ్ల బంగారయ్య, గ్రామ పెద్దలు గుంటి చంద్రశేఖర్ లు అందజేశారు. సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామంలో ముగ్గుల పోటీలు, బండలాగు పోటీలు, టాక్టర్ రివర్స్ గేర్ పోటీలతో పాటు ఎన్నో రకాల పోటీలు నిర్వహిస్తే గ్రామస్తులు సంతోషంగా, ఎంతో ఉల్లాసంగా పాల్గొంటున్నారని చెప్పారు. ఇది భవిష్యత్తులో ఇలాగే కొనసాగించాలని సర్పంచ్ గురగాళ్ల బంగారయ్య కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు వెంకటయ్య, లక్ష్మయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

**ఉపాధి హామీ పథకం రద్దు చేసేందుకు**

## కేంద్రం కుట్ర చేస్తుంది




**మిర్యాలగూడ జనవరి 16( నినాదం):**
కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసేందుకు కుట్రలు చేస్తుందని ఏఐకేఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వి. మట్టయ్య, ఏఐకేఎస్ జిల్లా గౌరవ అధ్యక్షులు బంట వెంకటేశ్వర్లు అన్నారు శుక్రవారం రైతాంగ కార్మిక వ్యతిరేక నిర్ణయాలకు వ్యతిరేకంగా మిర్యాలగూడలో అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన కార్యక్రమం చేయడం జరిగింది అనంతరం వాళ్ళు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకం పేరు మార్చడమే కాదు రాబోయే కాలంలో ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేయాలని కుట్ర చేస్తుందన్నార. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును తీసివేసి వికసిత్ భారతి రాంజీ గా మార్చుతున్నారని గాంధీని అవమానించడమేనని అన్నారు. సంవత్సరానికి 125 రోజులకు పనులు పెంచుతున్నామని చాలా గొప్పగా చెప్పిన కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ సీజన్లో 60 రోజులు పనులు బందు పెడితే మిగిలిన 65 రోజులేనని ఇవి గ్రామీణ పేదలకు ఏమి ఉపయోగం కేంద్ర ప్రభుత్వం చెప్పాలన్నారు నూతన విత్తన బిల్లును తెచ్చి దేశ కార్పొరేట్లో దోపిడీ చేసుకునేందుకు కేంద్ర ప్రభుత్వం చూస్తుంది అన్నారు. కార్మికుల 29 చట్టాలను 4 కోడులుగా మార్చేసి కార్మికులకు కేంద్ర ప్రభుత్వం ద్రోహం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఎస్ కే యం నాయకులు రాయికింది సైదులు వస్కుల సైదమ్మ అంజనపల్లి రామలింగం పోతుగంటి కాశి గువ్వల సైదులు ఏపురి రవి గువ్వల యాదమ్మ రెమడాల వస్కుల కిరణ్ పాల్గొన్నారు

## పూర్వ విద్యార్థికి విద్యార్థులు రూ, 25 వేల ఆర్థిక సాయం



**పెద్దపల్లి రూరల్ జనవరి 16 (నినాదం):**
ఎలిగేడు మండలం దులికట్ట గ్రామనికి చెందిన రేవెల్లి సంపత్ గత 16 సం,రాల క్రితం కూలి పని చేస్తూ ప్రమాదానికి గురయ్యాడు. అతనికి నడుము,కాళ్లకు బలమైన దెబ్బ తగలడంతో నడవలేని స్థితిలో ఉంటు వీల్ చైర్ కె పరిమితం అయ్యాడు.2007–08 పూర్వ విద్యార్థులు విషయం తెలుసుకొని రూ,25 వేల నగదు ఆర్థిక సహాయాన్ని సంపత్ కు అందించి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు.అలాగే సంపత్ కు భవిష్యత్తులో ఏ ఆపద వచ్చిన తాము ముందు ఉంటామని ధైర్యం తెలిపారు.

## సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి
### సీ.ఐ ప్రవీణ్ కుమార్



**పెద్దపల్లి ప్రతినిధి,జనవరి 16 (నినాదం):**
సైబర్ క్రైమ్ నేరాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని పెద్దపల్లి సీ.ఐ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు.అనుమాన స్పద లింక్ లు, తెలియని నెంబర్ల నుంచి వచ్చే ఆఫర్లు, బహుమతులు మెసేజిల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. అలాగే సైబర్ నేరాల నుంచి రక్షణ పొందాలంటే ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా వ్యవహరించాలని అన్నారు.ఏవైనా అనుమాన స్పద ఘటనలు ఎదురైతే డయల్ 100,లేదా సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కు సమాచారం ఇవ్వాలని సీ.ఐ ప్రవీణ్ కుమార్ ప్రజలను కోరారు.

## ఆకట్టుకున్న ముగ్గుల పోటీలు
### విజేతలకు బహుమతులు అందజేత



**మంథని జనవరి 16 (నినాదం):**
మంథని మండలం అడవిసోమనపల్లి గ్రామంలో సంక్రాంతి పర్వదినాన వివేకానంద యూత్ అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. గ్రామ ప్రజాప్రతినిధులు, పెద్దలు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ముత్యాల ముగ్గులు కళలలకు నిలయాలని, ముగ్గులు మహిళల్లో ఉండే ప్రతిభను వెలికి తీస్తాయన్నారు. సంక్రాంతి పండుగ రోజున మహిళందరూ కలిసి ముత్యాల ము గ్గుల పోటీల్లో పాల్గొని రంగు రంగుల ముగ్గులు వేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. అలాగే పోటీలలో గెలుపోటములు సహజమని ఎవరు బాధ పడద్దన్నారు . అనంతరం ముగ్గుల్లో గెలుపొందిన మహిళలకు యూత్ సభ్యులతో కలిసి గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## ఎదిగే రాష్ట్రాన్ని వెనక్కిపడేసిన కాంగ్రెస్ పాలన...

– ఆకాశమే హద్దుగా బీఆర్ఎస్ పార్టీ ఎదుగాలి
– మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



**మంథని జనవరి 16 (నినాదం)**
పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం పదేళ్లలో ఎదిగిన రాష్ట్రాన్ని కాంగ్రెస్ పాలన వెనక్కిపడేసిందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ ఆదేశాల మేరకు నియోజకవర్గ కేంద్రమైన మంథని పట్టణంలోని రాజగృహాలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని పతంగులు ఎగురవేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో సంక్రాంతి పండుగకు పతంగులు ఎగురవేయడం ఆనవాయితీగా వస్తోందని, చలి కాలం నుంచి ఎండకాలంకు ఆహ్వానించే సందేశంగా పతంగులను ఎగురవేయడం జరుగుతుందన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఆకాశమే హద్దుగా ఎదుగాల్సిన అవసరం ఉందని ఆ దిశగా ప్రతి కార్యకర్త పనిచేయాలన్నారు. అలాగే రాష్ట్రాన్ని వెనక్కిపడేసిన కాంగ్రెస్ పాలనను అంతమొందించే దిశగా బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు పతంగుల్లా ఎగురాలని ఆయన పిలుపునిచ్చారు. నియోజకవర్గ ప్రజలు, అభిమానులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు మకర సంక్రాంతి కనుమ శుభాకాంక్షలు తెలిపారు.

## యువత క్రీడల్లో చురుకుగా పాల్గొనాలి : ఎస్సై



**సుల్తానాబాద్, జనవరి 16(నినాదం):**
యువత క్రీడల్లో చురుకుగా పాల్గొని రాణించాల ని సుల్తానాబాద్ ఎస్సై చంద్రకుమార్ యువతకు పిలుపునిచ్చారు. సుల్తానాబాద్ మండలం గట్టేప ల్లి గ్రామంలో సంక్రాంతి పండగను పురస్కరించు కొని గ్రామ లెవల్ సీజన్ 2 క్రికెట్ మ్యాచ్ ను కీర్తిశే షులు బండ నీలమ్మ కొమురయ్య స్మారకార్థం వా రి కుమారుడు బండ పుష్పలత రవీందర్ ఆధ్వ ర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమా నికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎస్సై చంద్రకు మార్ మాట్లాడుతూ, యువత క్రీడల్లో చురుకుగా పాల్గొనాలని, క్రీడలతో మానసిక ఉల్లాసం, శారీరక దృఢత్వానికి దోహదపడుతుందని అన్నారు. ఈ క్రీడల్లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతు లను ఎస్సై అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుండేటి దేవేందర్, ఉప సర్పంచ్ రేణుక శ్రీనివాస్, వార్డు సభ్యులు కోడి శ్రీనివాస్ ఈర్ల సం తోష్ నల్లవెల్లి రజిత రమాకాంత్, బండారి మమ త లక్ష్మణ్, రుద్రాలకు శ్రావణ్ తోపాటు నేషనల్ వా లీబాల్ క్రీడాకారుడు బండ శ్రావణ్ కుమార్, కొల్లూ రు రాజశేఖర్ ,సందీప్, అమీర్, నల్లవెల్లి రాజమౌళి మూల సురేష్ ,శ్రీకర్ తో పాటు గ్రామ ప్రజలు తది తరులు పాల్గొన్నారు.

## విదేశం వద్దు స్వదేశం ముద్దు" లఘు చిత్రం ఆవిష్కరణ



**గోదావరిఖని, జనవరి 16 (నినాదం):**
గోదావరిఖని మార్కండేయ కాలనీ లోని రెయిన్ బో స్కూల్ లో "విదేశం వద్దు స్వదేశం ముద్దు" అనే సందేశాత్మక లఘు చిత్రాన్ని యూట్యూబ్ వేదికగా విడుదల చేశారు. సీనియర్ కళాకారులు దామెరా శంకర్ స్వీయ దర్శకత్వంలో రూపొంచిన ఈ చిత్రానికి కాండూరి దామోదర చార్య నిర్మాత గా వ్యవహరించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డాక్టర్ అనిల్ కుమార్, వంగ శ్రీనివాస్, అమరెందర్ రావు, దయానంద్ గాంధీ,సంజీవ్ తదితరులు పాల్గొని పోస్టర్ ను ఆవిష్కరించారు.

## నాణ్యత విషయంలో...
# రాజీ పడేది లేదు

- రూ. 4.59 కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు
- వాకింగ్ చేసే ప్రజలకు మెరుగైన సౌకర్యాలు
- ఐ.టీ.ఐ కళాశాలలో రూ 1.5 కోట్లతో స్విమ్మింగ్ పూల్ ఏర్పాటు
- అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు
- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు





**పెద్దపల్లి ప్రతినిధి, జనవరి 16 (నినాదం)**
పట్టంలోని ఐ.టీ.ఐ కళాశాల మైదానంలో వాకర్ సౌకర్యార్థం రూ.91 లక్ష లతో, ఐ.టీ.ఐ కళాశాలలో రూ.1.5 కోట్లతో స్విమ్మింగ్ పూల్,అలాగే రూ. 39 లక్తలతో పెద్దపల్లి బస్ స్టాండ్ సమీపంలో అంబేద్కర్ జంక్షన్ అభివృద్ధి సీ.సీ రోడ్డు,డ్రైనేజీ లు మరియు పలు అభివృద్ధి కార్యక్రమాలకు అనంతరం రూ. 29 లక్షలతో పెద్దపల్లి మహిళా పోలీస్ స్టేషన్లో వెయిటింగ్ హాల్ టాయిలెట్స్ నూతన నిర్మాణాలకు శంకుస్థాపన అనంతరం పెద్దపల్లి పట్టణంలోని చందపల్లి, తెనుగువాడలో 1.50 కోట్ల తో నూతన సెంటర్ లైటింగ్ ప్రారంభోత్సవాలు చేసిన పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ. అనం తరం పట్టణంలోని చందపల్లి 15,15,17 వార్డుల్లో 54 మంది లబ్ధిదారుల ఇందిరమ్మ ఇళ్ల నూతన నిర్మాణాలకు ముగ్గులు పోసి భూమి పూజ అనం తరం లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేసిన అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణ రావు మాట్లా డుతూ.. పెద్దపల్లిలో జరుతున్న అభివృద్ధి కార్యక్ర మాల నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడేది లేదని స్పష్టం చేశారు.ఐ.టీ.ఐ కళాశాలలో వాకింగ్ చేసే ప్రజలు మమ్మళి సంప్రదించగా వారి కోరిక మేరకు రూ.91 లక్షలతో నూతన వాకింగ్ ట్రాక్ లైట్లతో పాటు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అన్నారు.పెద్దపల్లి పట్టణంలో శరవేగంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని పట్టణం సుందరంగా మారుతుందని ప్రజలందరూ అభివృద్ధిని గమనిస్తున్నారని తెలిపారు.పెద్దపల్లి బస్ స్టాండ్ సమీపంలో, మహి ళా పోలీస్ స్టేషన్లో,ఐ.టీ.ఐ కళాశాలలో స్విమ్మింగ్ పూల్ వంటి అభివృద్ధి కార్యక్రమాలకు శుక్రవారం రోజున శంకుస్థాపనలు చేసుకోవడం జరిగిందని పేర్కొన్నారు.పట్టణంలోని చందపల్లిలో,పెద్దమ్మ నగర్లో రూ.1.50 కోట్లతో ప్రారంభం చేసుకోవడం జరిగిందని అన్నారు.గతంలో ఎన్నడూ లేని విధంగా పట్టణంలో కోట్ల రూపాయలు వెచ్చించి అభివృద్ధి చేస్తున్నామని గుర్తు చేశారు. గత ప్రభుత్వం మరియు గత పాలకులు పెద్దపల్లి పట్ట ణాన్ని దోచుకున్నారని అభివృద్ధిని గత పాలకులు మర్చిపోయారని విమర్శించారు. ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి వచ్చాక పెద్ద పల్లి పట్టణాన్ని సిద్ధం సుందరంగా మారుస్తున్నారని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్,ఎ.ఈ, ఐ.టీ.ఐ కళాశాల ఉపాధ్యాయులు, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నాయకులు,పలు గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.



# అరైవ్ అలైవ్‌తో రోడ్డు భద్రతపై అవగాహన

### ప్రమాదాల నివారణే లక్ష్యం - నిర్లక్ష్యమే ప్రమాదాలకు కారణం
### రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ



**గోదావరిఖని, జనవరి 16 (నినాదం):**
రామగుండం నగరపాలక సంస్థ కార్యాలయంలో రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా 'అరైవ్ అలైవ్' కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్, విద్య, రోడ్డు రవాణా, ఆరోగ్య, రోడ్లు–భవనాల శాఖల అధికారులు, ఉద్యోగులకు రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ, అడిషనల్ కలెక్టర్, పెద్దపల్లి డీసీపీ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తున్న 'అరైవ్ అలైవ్' కార్యక్రమం రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించడమే లక్ష్యంగా రూపొందించిన కీలక చర్యగా పేర్కొన్నారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఏడాదిలోనే 30 శాతం ప్రమాదాల తగ్గింపునకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. రోడ్డు ప్రమాదాలతో అనేక కుటుంబాలు ఆర్థికంగా, మానసికంగా దెబ్బతింటున్నాయని, ప్రతిరోజూ జరుగుతున్న ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన మరింత పెంచాల్సిన అవసరం ఉందన్నారు. మద్యం సేవించి వాహనం నడపడం, తప్పు దారిలో ప్రయాణించడం, సంకేతాలను ఉల్లంఘించడం వంటి నిర్లక్ష్యమే ప్రమాదాలకు ప్రధాన కారణాలుగా మారుతున్నాయని హెచ్చరించారు. 'అరైవ్ అలైవ్' కార్యక్రమాన్ని ప్రతి ఇంటికీ, ప్రతి వ్యక్తికీ చేరవేసి ప్రమాదరహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు పోలీసులు కట్టుబడి ఉన్నారని స్పష్టం చేశారు. ఈ అవగాహన కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అరుణశ్రీ, పెద్దపల్లి డీసీపీ బి. రామ్‌రెడ్డి, ఏసీపీ జి. కృష్ణ, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, గోదావరిఖని వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనా రెడ్డి, రామగుండం ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రాజేశ్వరరావు, ఎంఈఓ మల్లేష్, సివిల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కృపాభాయ్, అసిస్టెంట్ మోటారు వాహనాల తనిఖీ అధికారి ప్రదీప్ సాగర్, రోడ్లు–భవనాల శాఖ డీఈ జాఫర్, ఆర్టీసీ రామగుండం డీఎం, ఎస్ఐలు రమేష్, అనూష, ట్రాఫిక్ ఎస్ఐలు హరిశేఖర్, రామరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్మీ డే రోజున జవాన్ కు ఘన సన్మానం



**పెద్దపల్లి రూరల్ జనవరి 16 (నినాదం)**
పెద్దపల్లి మండలం బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన సోగాల మల్లయ్య–మల్లమ్మ దంపతుల కుమారుడు సోగాల సురేష్ ఆర్మీ జవాన్ గా 22 ఏళ్లుగా దేశ రక్షణలో భాగస్వామిగా సేవలందిచారు. ఆర్మీ డే ను సందర్భంగా శుక్రవారం కీర్తి రాజయ్య ఆధ్వర్యంలో పూల మాలలు శాలువాలు కప్పి ఘనంగా ఆర్మీ జవాన్ ను సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఆర్మీ సేన అభిమాన సంఘం నాయకులు, గుమ్మడి విజయ్, సూత్రపు పరమేశ్వర్, జంగిలిశేఖర్, కనుకుంట్ల సదానందం, జంగిళిరాములు, కోల అనిల్, గాండ్ల సాయి కుమార్, ఇటవేన శ్రీని వాస్, అనుమాల శ్రావణ్ కుమార్,గుంపుల ప్రశాంత్ పాల్గొన్నారు.

## ప్రయాణం సురక్షితంగా ముగియాలంటే
## రోడ్డు భద్రత నియమాలు పాటించాలి : డీ.సీ.పీ.బి.రామ్ రెడ్డి



**పెద్దపల్లి ప్రతినిధి,నవంబర్ 16 (నినాదం):**
ఏదైనా పనిమీద వాహనదారుడు ఇంటి నుంచి బయటికి వెళ్లి సురక్షితంగా ప్రాణంతో గమ్య స్థానానికి చేరుకోవడం లేదా తిరిగి ఇంటికి చేరుకోవాలి అనేది ముఖ్య ఉద్దేశ్యంతో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన అరవ్, ఆలైఫ్ కార్యక్రమంలో భాగంగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఉత్తర్వుల మేరకు, పెద్దపల్లి డీ.సీ.పీ,బి.రామ్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్దపల్లి పురపాలక సంఘంలోని ఉద్యోగులకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డీ.సీ.పీ,మాట్లాడుతూ, రోజురోజుకు పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణం ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనేనని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి,కార్లు,ఇతర నాలుగు చక్రాల వాహనాల్లో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ఉపయోగించాలి అని సూచించారు. ఇవి చిన్న నియమాలుగా కనిపించినప్పటికీ, ప్రమాద సమయంలో ప్రాణాలను కాపాడే కీలక భద్రతా చర్యలని డీ.సీ.పీ వివరించారు.అధిక వేగం,మద్యం సేవించి వాహనాలు నడపడం, మొబైల్ ఫోన్ వినియోగిస్తూ డ్రైవింగ్ చేయడం వంటి ప్రమాదకర అలవాట్లను పూర్తిగా నివారించాలని కోరారు. ట్రాఫిక్ సిగ్నల్స్, రోడ్డు సిగ్నల్స్ పాటిస్తూ వాహనాలు నడపడం ద్వారా ప్రమాదాలను తగ్గించవచ్చని తెలిపారు.

అరవ్, ఆలవ్కా ర్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశ్యం ప్రతి వ్యక్తి సురక్షితంగా తన గమ్యస్థానానికి చేరుకోవడమేనని, ఇందుకోసం ప్రభుత్వ ఉద్యోగులు ముందుగా రోడ్డు భద్రత నియమాలను పాటించి ప్రజలకు ఆదర్శంగా నిలవాలని డీ.సీ.పీ పిలుపునిచ్చారు.ఈ అవగాహన కార్యక్రమంలో పెద్దపల్లి ఏ.సీ.పీ.జి. కృష్ణ,మునిసిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, సీ.ఐ,కె.ప్రవీణ్ కుమార్, ట్రాఫిక్ సీ.ఐ, బి.అనిల్ కుమార్, పెద్దపల్లి టౌన్ ఎస్.ఐ.జె.లక్ష్మణ్ రావు లు పురపాలక సంఘం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఖనిలో అంబేద్కర్ పార్క్
# నిర్మాణానికి శ్రీకారం
### 86 లక్షలతో శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



**గోదావరిఖని, జనవరి 16 (నినాదం):**
గోదావరిఖని మున్సిపల్ చౌరస్తా ప్రాంతంలో సింగరేణి నిధులతో 86 లక్షల వ్యయంతో నిర్మించనున్న అంబేద్కర్ పార్క్‌కు రామ గుండం ఎమ్మెల్యే ఎం. ఎస్. రాజ్ ఠాకూర్ శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ ప్రజలకు విశ్రాంతి, వినోదం కల్పించే విధంగా పార్క్‌ను ఆధునిక వసతులతో అభివృద్ధి చేస్తామని తెలిపారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రజాపయోగకర మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్.జీ.వన్ జీఎం లలిత్ కుమార్, యస్. ఓ. టు. జియం. యల్ రమేష్, ఎఐటియుసి యూనియన్ నాయకురాలు పద్మ, దీటి బాలరాజు, ఎజియం వర్క్ షాఫ్ జితేందర్ సింగ్, డిజియం సివిల్ వర ప్రసాద్, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, పొలసాని శ్రీనివాస్, కమ్యునికేషన్ సెల్ అధికారి హనుమంతరావు, సింగరేణి అధికారులు కుమార స్వామీ, సాంబశివరావు, సెక్యురిటి ఆఫీసర్ వీరారెడ్డి ,కాంగ్రెస్ పార్టీ కార్పొరేషన్ అధ్యక్షుడు బోంతల రాజేష్, మాజీ కార్పొరేటర్లు మహం కాళి స్వామి, ఎండి ముస్తఫా, కోలిపాక సుజాత,సింగరేణి అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.





## బిజెపి కార్యకర్తల సమీక్ష సమావేశం

**మంథని టౌన్ జనవరి 16 (నినాదం):**
మున్సిపల్ ఎన్నికల సన్నద్ధతకై బిజెపి పట్టణ శాఖ అధ్యక్షుడు సబ్బని సంతోష్ ఆధ్వర్యంలో శుక్రవారం మంథని పట్టణంలోని బిజెపి కార్యాలయంలో పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తల సమక్షంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొండపాక సత్య ప్రకాష్, జిల్లా కౌన్సిల్ సభ్యులు బోగోజు శ్రీనివాస్, మంథని నియోజకవర్గ సోషల్ మీడియా ఇన్చార్జ్ వొజ్జల మురళీకృష్ణ, సీనియర్ నాయకులు బోయిని నారాయణ, నారమల్ల కృష్ణ, బూడిద తిరుపతి, పట్టణ ఉపాధ్యక్షుడు ఆకుల అరుణ్, దాసరి శ్రావణ్, పట్టణ ప్రధాన కార్యదర్శులు సామల అశోక్, ఎడ్ల సాగర్, పట్టణ కార్యదర్శి దూడపాక రోజ, పార్వతి, విష్ణు, మాచిడి శ్రీధర్, పట్టణ కోశాధికారి వొడ్నాల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ ప్రజల ఆరోగ్యమే మా ధ్యేయం..



**మంథని జనవరి 16 (నినాదం):**
గ్రామ ప్రజల ఆరోగ్యమే ముఖ్య ధ్యేయమని సూరయ్యపల్లి సర్పంచ్ ఆర్ల నాగరాజు పేర్కొన్నారు. శనివారం సర్పంచ్, ఉప సర్పంచ్ ఆరెల్లి సుచిత వరుణ్, పాలకవర్గం సభ్యులతో కలిసి పల్లె దావఖానను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఐటి, పరిశ్రమల, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీను బాబు సహకరంతో గ్రామంలో పల్లె దావఖానను ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. గ్రామంలోని ప్రజలంతా ఆరోగ్యంగా ఉండాలని, ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల ప్రత్యేకమైన శ్రద్ధ కలిగి ఉండాలని వారు తెలిపారు. గ్రామాన్ని సస్యశ్యామలంగా ఉంచేందుకు ప్రజలు పాలకవర్గానికి సహకరించాలని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు, పంచాయితీ కార్యదర్శి జైపాల్, ఎమ్ ఎల్ హెచ్ పి శ్రావణి, ఏఎన్ఎం శ్వేత, ఆశా కార్యకర్తలు, మాజీ సర్పంచ్ ఆకుల కిరణ్, గ్రామ శాఖ అధ్యక్షుడు రేపాక శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు జంజర్ల మల్లేష్, జిల్లా సోషల్ మీడియా ఇన్చార్జి ఆరేళ్ళి కిరణ్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు ఆర్ల లింగయ్య, ఆర్ల జ్ఞాని, జంజర్ల గట్టయ్య, జంజర్ల రాజు, తాటి సమ్మయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు చంద్రు విజయ్, ఎరుకల సురేష్, రావుల నాగేష్, సుదర్శన్, శివ కిషోర్, ప్రజలు, పాల్గొన్నారు.

## జాతర ఏర్పాట్లకు పకడ్బందీ చర్యలు
### ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



**గోదావరిఖని, జనవరి 16 (నినాదం):**
గోదావరిఖని లో సమ్మక్క–సారలమ్మ జాతర ఏర్పాట్లను ఆర్.జీ.వన్ జీఎం లలిత్ కుమార్ తో రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ శుక్రవారం స్వయంగా పరిశీలించారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్, రహదారులు వంటి మౌలిక వసతులు పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.అనంతరం కనుమ పండుగ సందర్భంగా గాలి పటాలు ఎగిరేసి పండుగ సంబరాల్లో పాల్గొని ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధికి నిధులు ఇవ్వండి.!

### సీఎంను కలిసిన కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్



**జగిత్యాల ప్రతినిధి జనవరి 16 (నినాదం) :** కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ సీఎం రేవంత్ రెడ్డి ని శుక్రవారంసదర్మాట్ బ్యారేజ్ ప్రారంభోత్సవం సందర్భంగా నిర్మల్ జిల్లా మామడ మండలం పొన్కల్ గ్రామంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిశారు. నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించి పలు కీలక అంశాలను ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువచ్చి, నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు ఎమ్మెల్యే సంజయ్ నియోజకవర్గ అభివృద్ధి కోసం చెబుతున్న విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి సావదనంగా విన్నారు.గంగనాల ప్రాజెక్ట్‌లోకి ప్రత్యేక తూము ద్వారా నీరు అందించాలని కోరారు.దీని ద్వారా నియోజకవర్గంలోని 8 గ్రామాల్లో (వేములకుర్తి,,ఫకీర్ కొండాపూర్ ,యమాపూర్,మొగిలి పేట,సంగెం శ్రీరాంపూర్, కొత్త పాత ధాంరాజ్ పల్లి ఓబులాపూర్ గ్రామాలకు సుమారుగా 8,000 ఎకరాలకు సాగునీటి లబ్ది చేకూరుతుందని వివరించారు..మల్లాపూర్ మండలంలోని గొర్రెపెల్లి చెరువు పునరుద్ధరణ, రేగుంట మాటూ కాలువ, మాదాపూర్ చెక్ డ్యామ్‌తో పాటు ఇతర ఇరిగేషన్ పనులకు నిధులు మంజూరు చేయాలని కోరారు. అలాగే మెట్పల్లి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి భవనాన్ని పూర్తి చేయాలని కోరారు.కోరుట్ల ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్లు, అవసరమైన వైద్య పరికరాలు అందించాలని విజ్ఞప్తి చేశారు.కోరుట్ల ఆసుపత్రిలో ఆక్సిజన్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని కోరారు. మెట్పల్లి పట్టణంలోని ప్రభుత్వ పాఠశాల భవన నిర్మాణాన్ని పూర్తి చేయాలని కోరారు. ఉర్దూ మీడియం పాఠశాల భవన నిర్మాణం పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాలల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరారు. నియోజకవర్గంలోని పలు రోడ్లు, బ్రిడ్జిల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. కల్లూరు బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.కోరుట్ల, మెట్పల్లి పట్టణాలకు గతంలో మంజూరు చేసిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ముఖ్యమంత్రి గారిని కోరారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సానుకూలం గా స్పందించినట్లు ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తెలిపారు..

# నినాదం క్యాలెండర్ ఆవిష్కరించిన సూర్యాపేట ఎస్పీ నరసింహ

**పత్రిక సమాజంలో ఒక శక్తివంతమైన సమాచార మాధ్యమం...**

**ఆవిష్కరణ సందర్భంగా పత్రిక యాజమాన్యానికి, సిబ్బందికి, రిపోర్టర్లకు శుభాకాంక్షలు తెలిపిన ఎస్పీ**



**కోదాడ,జనవరి15(నినాదం):** సూర్యాపేట జిల్లా ఎస్పీ కే.నరసింహ తన కార్యాలయంలో నినాదం దినపత్రిక నూతన సంవత్సర 2026 క్యాలెండర్ ను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... పత్రిక సమాజంలో ఒక శక్తివంతమైన సమాచార మాధ్యమంగా పనిచేస్తుందని. ప్రజల సమస్యలను, ఆశయాలను, అవసరాలను ప్రభుత్వానికి చేరవేయడంలో పత్రిక కీలక పాత్ర పోషిస్తుందని, అలాగే ప్రభుత్వం తీసుకునే విధానాలు, అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను ప్రజలకు అర్థమయ్యే రీతిలో వివరించి తెలియజేయడంలో కూడా పత్రిక వారధిగా నిలుస్తుంది. గ్రామస్థాయి సమస్యల నుండి రాష్ట్ర, జాతీయ స్థాయి అంశాల వరకు ప్రజల గళాన్ని పత్రిక బలంగా వినిపిస్తుంది. నిర్లక్ష్యానికి గురైన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, ప్రభుత్వ దృష్టిని ఆకర్షించడంలో పత్రిక ప్రభావవంతమైన పాత్రను నిర్వహిస్తుంది అన్నారు. ఇదే విధంగా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వెనుక ఉన్న ఉద్దేశ్యాన్ని, వాటి వల్ల కలిగే లాభాలను ప్రజలకు వివరించడం ద్వారా అపోహలను తొలగిస్తుంది. ప్రజాస్వామ్య వ్యవస్థలో నాలుగవ స్థంభంగా పత్రిక వ్యవహరించుతూ, ప్రజలు--ప్రభుత్వం మధ్య నమ్మకాన్ని పెంపొందిస్తుంది. నిజాయితీగల వార్తలతో, నిర్మాణాత్మక విమర్శలతో ప్రభుత్వాన్ని జవాబుదారీగా ఉంచుతుంది. అదే సమయంలో ప్రజలను చైతన్యవంతులుగా మార్చి, తమ హక్కులు, బాధ్యతల పట్ల అవగాహన కల్పిస్తుందన్నారు. అందువల్ల పత్రిక కేవలం వార్తలు అందించే సాధనం మాత్రమే కాకుండా, ప్రజల స్వరం ప్రభుత్వానికి చేరవేసే వారధిగా, ప్రభుత్వ ఆలోచనలను ప్రజలకు చేరవేసే దూతగా పనిచేస్తుందని చెప్పారు. నినాదం పత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ సందర్భంగా యాజమాన్యానికి సిబ్బందికి ఎస్పీ శుభాకాంక్షలు తెలిపారు...ఈ కార్యక్రమంలో జిల్లా ప్రతినిధి బుక్క ఉపేందర్ గౌడ్, కోదాడ నియోజకవర్గం ఇంచార్జ్ కొలిచలం నరేష్ ఉన్నారు.

# మేడారానికి పోటెత్తిన భక్తులు

**ముందస్తు మొక్కుల చెల్లింపులు**

**మహా జాతరకు ముందే జనసంద్రం**





**జయశంకర్ భూపాలపల్లి/ మేడారం (నినాదం):** మేడారం జాతరకు భక్తులు పోటెత్తుతున్నారు. శుక్రవారం నాడు లక్షలాది మంది సమ్మక్క సారలమ్మ గద్దెలను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ నెల 28 నుంచి నాలుగు రోజుల పాటు మహా జాతర జరగనుంది. ప్రారంభానికి 12 రోజులే ఉండటంతో లక్షలాది మంది భక్తులు మేడారానికి తరలివస్తున్నారు. పెద్ద సంఖ్యలో భక్తులు తరలిరావడంతో వనదేవతల గద్దెల ప్రాంగణం జన సంద్రమైంది. మేడారం చేరుకున్న భక్తులు ముందుగా జంపన్న వాగులో పుణ్య స్నానాలు చేసి కల్యాణ కట్టలో తలనీలాలు సమర్పించు కున్నారు. అక్కడి నుంచి బెల్లం షాపులకు చేరుకుని తులాభారం వేసుకుని అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకున్నారు. వన దేవతలకు పసుపు, కుంకుమ, బెల్లం, చీర సారెను సమర్పించుకున్నారు. ఎదురుకోళ్ల మొక్కులు చెల్లించుకున్నారు. తర్వాత కోళ్లు, ఏటపోతులు బలిచ్చారు. శివసత్తుల పూనకాలతో గద్దెల ప్రాంగణ మంతా కిటకిటలాడింది. మహా జాతరకు వారం రోజుల ముందే పండుగ వాతావరణం కనిపిస్తున్నది. భక్తుల సౌకర్యార్థం దేవాదాయ శాఖ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

**జనసంద్రం మేడారం..**

సంక్రాంతి పండుగ ముగియడంతో మేడారంకు భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. మేడారం అంత భక్తుల కోలాహలంతో కిటకిటలాడింది. లక్షలాది మంది భక్తులు మేడారం చేరుకుని అమ్మవార్లకు నైవేద్యంగా సమర్పించేందుకు బంగారు బుట్టలను తలపై పెట్టుకొని గద్దెలకు చేరుకున్నారు. తమ కోరికలను తీర్చే కొంగు బంగారంగా ప్రసిద్ధిగాంచిన శ్రీ సమ్మక్క--సారలమ్మ వనదేవతలకు భక్తులు వడి బియ్యం, బంగారం, చీర, సారె, పసుపు--కుంకుమతో పాటు బంగారాన్ని నైవేద్యంగా సమర్పించి తమ మొక్కులను చెల్లించుకున్నారు. అనంతరం భక్తులు కుటుంబ సమేతంగా కంక వనాల (వెదురు అడవులు) మధ్య ఉన్న పచ్చని ప్రకృతిలో వంటావార్పు చేసుకుని, పిల్లలతో కలిసి సంతోషంగ గడిపారు.

# భావితరాలకు దిక్సూచి నినాదం

**ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం**

**అవినీతికి సింహం స్వప్నం డీఎస్పీ**



**మణుగూరు జనవరి 16 (నినాదం):** భావి తరాలకు దిక్సూచిగా నినాదం పత్రిక ఎల్లప్పుడూ తమ నైజంను ప్రకటిస్తుందని, అలాగే ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ, అవినీతిపై సింహ స్వప్నంగా ఉంటుందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు డిఎస్పి వంగా రవీంద్రారెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం తమ కార్యాలయంలో జరిగిన నినాదం పత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న సమస్యలపై స్పష్టమైన ఆధారాలతో ప్రసరించే నినాదం పత్రిక ఆదర్శంగా నిలుస్తుందని ఆయన అన్నారు. ఊహ జనిత వార్తలకు ఆసక్తి చూపకుండా వాస్తవిక రూపంలో ఉండే వార్తలు ప్రసరించడం నినాదం పత్రిక ప్రత్యేకంగా నిలుస్తుందని ఆయన అన్నారు. ఈ పత్రికలో వచ్చే వార్తలకు ప్రజలు కూడా ఆసక్తి చూపటం కొత్తదనానికి నాంది పలుకుతుందని ఆయన అన్నారు. సమాజంలో నేటి యువతీ, యువకులకు నినాదం పత్రిక దిక్సూచిగా ఉంటుందని అలాగే మార్గదర్శకంగా విశేష సేవలు అందిస్తుందని ఆయన అన్నారు. సమ సమాజ సేవలో అభ్యుదయ భావాలు కలిగిన నినాదం పత్రిక సమాజానికి ఎంతో మేలు చేస్తుందని ఆయన అన్నారు. సమాజంలో నేటి యుగంలో రేకెత్తిస్తున్న అసమానతలు సాంఘిక దురాచారాలు తొలగిస్తూ నాలుగో స్తంభంగా సమాజాన్ని ముందు ఉండి నడిపిస్తుందని ఆయన అన్నారు. సమాజంలో జరుగుతున్న నేరాలు-ఘోరాలు పై వాస్తవిక పరిస్థితులను రూడీ చేసుకునేందుకు నినాదం పత్రిక చేస్తున్న ప్రయత్నం అభినందనీయమని డిఎస్పి అన్నారు. నేటి సమాజంలో జరుగుతున్న ఆర్థిక, సామాజిక సైబర్ మోసాలపై నినాదం పత్రిక చేస్తున్న ప్రయత్నము విశేషమని ఆయన అన్నారు. ముఖ్యంగా యువత పెడ త్రోవ పట్టే మాదకద్రవ్యాలు మత్తు పదార్థాలు గంజాయి హెరాయిన్ లాంటి వైపు యువత దృష్టి మళ్ల కుండా నినాదం పత్రికలో వస్తున్న వార్తలు విశేష ఆదరణ పొందుతుందని ఆయన అన్నారు. ఊహ జనతా వార్తలకు దూరంగా ఉంటూ సమాజ సేవ చేస్తున్న నినాదం పత్రిక సేవలు చిరస్మరణీయంగా ఉంటాయని ఆయన స్పష్టం చేశారు. సమాజంలో జరుగుతున్న నేరాలు ఘోరాలు ఆర్థిక మోసాలు లాంటివి నిర్భయంగా ప్రచురించే నినాదం పత్రిక సేవలు ఎన్నటికీ ప్రజలు మర్చిపోరని డిఎస్పి రవీంద్రరెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నినాదం పత్రిక మణుగూరు ఆర్సి ఇంచార్జ్ మురళీకృష్ణ, వార్తాపత్రిక విలేకర్ వెంకట్, సాక్షి పత్రిక విలేకర్ వెంకట్, ఓదెల్, ఉల్లి రామారావు సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల గొంతుకగా నినాదం

**మంత్రి పొంగులేటి ప్రశంసలు..**

**నినాదం పత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించిన పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



**ఖమ్మం ప్రతినిధి, జనవరి 16 (నినాదం):** ప్రజల సమస్యలను ప్రతిబింబిస్తూ, ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య బలమైన వారధిగా నిలుస్తున్న నినాదం పత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మంలో ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థ బలపడాలంటే మీడియా పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను ధైర్యంగా, నిర్భయంగా వెలుగులోకి తీసుకొస్తూ సమాజంలో చైతన్యం తీసుకురావడంలో నినాదం పత్రిక కీలక పాత్ర పోషిస్తోందని ప్రశంసించారు. బాధ్యతాయుతమైన వార్తలే సమాజానికి సరైన దిశను చూపుతాయని, అటువంటి విలువలతో ముందుకు పోతూ నినాదం పత్రిక ప్రజల విశ్వాసాన్ని మరింతగా సంపాదించుకోవాలని మంత్రి ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నినాదం పత్రిక యాజమాన్యానికి,ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ బిక్కి గోపి, కట్టెకోలా నాగార్జున్, శంకర్, శివాజీ లకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుదేటి రమేష్ బాబు, 10జ సైదులు, సాక్షి బొల్లం శ్రీనివాస్ తో పాటు పలువురు జర్నలిస్ట్ లు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల పనులు వేగవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్**



**ధర్మపురి ప్రతినిధిజనవరి 16 (నినాదం) :** ధర్మపురి మండల కేంద్రంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పనులను వేగవంతం చేసి త్వరితగతిన పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ధర్మపురి మండల కేంద్రంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను కలెక్టర్ బి. సత్యప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని మంజూరైనా ఇందిరమ్మ ఇండ్లను పూర్తిస్థాయిలో గ్రౌండింగ్ చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా నిర్మించుకునే ప్రతి ఇంటికి తెలంగాణ ప్రభుత్వం 5 లక్షల రూపాయలు అందజేస్తుందని లబ్దిదారులు తెలిపారు. ఇండ్ల నిర్మాణ పనుల కోసం జగిత్యాల ప్రాంతంలో ప్రభుత్వ ఇసుక బజార్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు ఈ విషయాన్ని లబ్ధిదారులకు తెలియజేయాలనీ అధికారులను ఆదేశించారు. ఇటుక, కంకర, బేస్మెంట్ పై ధరల నియంత్రణ ఇండ్ల లబ్ధిదారులకు ధరలు అనుగుణంగా ఉండేలా అధికారులు కమిటీ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు . గడువులోపు వారికి కేటాయించిన టార్గెట్లను సకాలంలో పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ భవనాలు ప్రభుత్వం నిర్దేశించిన పరిణామం కలిగి ఉండాలని లబ్ధిదారులకు మరియు నిర్మాణాన్ని సకాలంలో నిర్మించుకునేందుకు కావాల్సిన మేస్త్రీలు, కార్మికులను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు . ఆర్థిక పరమైన సమస్యలుంటే ఐకేపి, మెప్మా సహకార సంఘాల ద్వారా రుణాలు పొందాలని సూచించారు దశలవారిగా లబ్దిదారులకు బిల్లులు చెల్లింపు నేరుగా ఆధార్ లింక్ చేయబడిన లబ్దిదారుడి ఖాతాలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. ధర్మపురి పట్టణ కేంద్రంలోని పలు మార్కింగ్, బెస్మెంట్, స్లాబ్ లెవెల్ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించి ఇళ్ల లబ్ధిదారులతో నేరుగా మాట్లాడుతూ ఇళ్ల నిర్మాణాలు త్వరగా పూర్తిచేసి గృహప్రవేశం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, శిక్షణ డిప్యూటీ కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, హౌసింగ్ డిఈ భాస్కర్,ఎమ్మార్వో శ్రీనివాస్, ఎంపిడివో, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.







# ప్రజా గొంతుకై "నినాదం"తో దూసుకెళ్లాలి.. మంత్రి తుమ్మల

**నినాదం తెలుగు దినపత్రిక క్యాలెండర్ ను ఆవిష్కరించిన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**ప్రజా సమస్యలు ప్రభుత్వానికి వినిపించాలి**

**వాస్తవాలను నిర్భయంగా రాసే పత్రిక నినాదం.. ఎమ్మెల్యే జారె..**





**దమ్మపేట, జనవరి 16(నినాదం) :** ప్రజల సమస్యలపై నిరంతరం జనం గోంతుకను అద్దం పట్టేలా జన "నినాదం"పై వినిపించాలని, ప్రజా సమస్యల పరిష్కార సంకల్పంతో నడుస్తున్న నినాదం తెలుగు దిన పత్రిక క్యాలెండర్ను గురువారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వారి నివాసంలో ఘనంగా ఆవిష్కరించారు. దమ్మపేట మండల రిపోర్టర్ ఉపేంద్ర ఆధ్వర్యంలో నిర్వహించగా, మంత్రి తుమ్మల ఆవిష్కరించి నినాదం పత్రిక బృందానికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ... ప్రజాస్వామ్యంలో మీడియా కీలక పాత్ర పోషిస్తుందని, ముఖ్యంగా ప్రజల నినాదాన్ని అధికార వ్యవస్థల దృష్టికి తీసుకువెళ్లడంలో నిష్పక్షపాత జర్నలిజం అవసరం ఎంతో ఉందని పేర్కొన్నారు. నినాదం పత్రిక ప్రజాసమస్యలపై నిరంతరం స్పందిస్తూ, బాధ్యతాయుత పాత్ర పోషించడం అభినందనీయమన్నారు. ఈ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం నినాదం పత్రిక ప్రజాసేవా ప్రయాణంలో మరో మైలురాయిగా నిలిచింది. ప్రజల గొంతుగా, జనసమస్యల ప్రతి ధ్వనిగా నినాదం మరింత ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు.

**వాస్తవాలను నిర్భయంగా రాసే పత్రిక నినాదం..ఎమ్మెల్యే జారె..**

అనుక్షణం ప్రజల పక్షం ఉంటు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు వెలికితీస్తూ వాస్తవాలను ఉన్నది ఉన్నట్టుగా పత్రికల్లో ప్రచురించి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు రావడంలో నినాదం పత్రిక ముందు వరసలో ఉందని స్థానిక శాసనసభ్యులు జారె ఆదినారాయణ అన్నారు. గురువారం గండుగులపల్లి లోని ఆయన నివాసంలో నినాదం క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి నినాదం పత్రిక కృషి చేస్తుందని, ప్రత్యేకంగా గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు ప్రజా సమస్యలను అధికార యంత్రంగానికి తెలియజేస్తూ బాధ్యతాయుతంగా నినాదం పత్రిక పనిచేస్తుందని ప్రశంసించారు. రాబోయే రోజుల్లో పత్రిక మరింత అభివృద్ధి చెంది ఎల్లవేళలా ప్రజాపక్షం ఉంటూనే ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని ఆయన అన్నారు.

**వాస్తవాలను ప్రచురించే నికార్సైన పత్రిక నినాదం... సోయం వీరభద్రం..**

ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగ పని చెస్తున్నా నినాదం పత్రిక నిజాన్ని నిర్భయం గా వార్తలు రాస్తు వాస్తవాలను ప్రతిభంభించేలా కథనాలను అందిస్తుందని బిఆర్ఎస్ పార్టీ అశ్వరావుపేట నియోజకవర్గం నాయకులు సోయం వీరభద్రం అన్నారు. శుక్రవారం ఆయన నివాసం వద్ద కొమ్ముగూడెం సర్పంచ్ సోయం సత్యవతి తో కలిసి నినాదం క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజన్ని నిర్భయంగా వార్త కథనాలు రాస్తు ప్రజల ఆధరణ పొందుతూ మరింత ముందుకు సాగాలని కోరారు. వారి వెంటా అన్నరపు నాగేంద్ర, కీసరి మల్లికార్జునరావు పాల్గొన్నారు

**ప్రజా సమస్యలు వెలికితీయుటంలో నినాదం ముందంజు.. ప్రజా ప్రెస్ క్లబ్ చైర్మన్ ఎస్కె దస్తగీర్**

నిత్యం ప్రజా సమస్యలపై వార్త కథనాలు ప్రచురిస్తున్న నినాదం రిపోర్టర్ ను ప్రజా ప్రెస్ క్లబ్ చైర్మన్ ఎస్కె దస్తగీర్ ప్రశంసించారు. శుక్రవారం ప్రజా ప్రెస్ క్లబ్ కార్యాలయంలో నినాదం క్యాలెండర్ ను ప్రెస్ క్లబ్ సభ్యులతో కలిసి ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలపై నినాదంతో ప్రజా గొంతుకై వార్తను ప్రచురిస్తున్న నినాదం పత్రిక యాజమాన్యానికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

NINADAM CINEMA




# కలసి వచ్చిన సంక్రాంతి సెంటిమెంట్

**అనిల్ రావిపూడి, శర్వానంద్‌లకు పండగే పండగ**

సంక్రాంతికి హిట్ కొట్టడం వేరు.. అలాంటిది ఆ పండగకు వచ్చిన ప్రతిసారి విజయం అందుకున్నారు హీరో శర్వానంద్, డైరెక్టర్ అనిల్ రావిపూడి. పొంగల్ రిలీజ్.. అనిల్‌కు సెంటిమెంట్‌గా మారింది. వీలుంటే ప్రతి ఏడాదీ పండగకు వస్తాననంటుంటారు. సంక్రాంతికి వచ్చిన సినిమాలే కాదు అనిల్ తెరకెక్కించిన ఇతర సినిమాలన్నీ హిట్ అయిన సంగతి తెలిసిందే.సంక్రాంతికి తమ సినిమాలను రిలీజ్ చేయాలని ఎంతోమంది మేకర్స్ ప్లాన్ చేసుకుంటూ ఉంటారు. కానీ, అది కొన్నిసార్లు వర్కౌట్ కాదు. దీంతో, కొన్ని సినిమాలు అకస్మాత్తుగా విడుదలవుతుంటాయి. సాధారణ రోజుల్లో పెద్ద హీరోల సినిమాలు రిలీజ్ అవుతున్నాయంటే.. చిన్న చిత్రాల మేకర్స్ వాటిని విడుదల చేసేందుకు సాహసించరు. పెద్ద పండగకు తప్పని సరిగా ప్రేక్షకులు ఆశీర్వదిస్తారన్న నమ్మకంతో రిలీజ్ చేస్తుంటారు. అలా ఈ ఏడాది విడుదలైన ప్రభాస్ 'ది రాజాసాబ్', చిరంజీవి సినిమా, రవితేజ 'భర్త మహాశయులకు విజ్ఞప్తి'తో పాటు శర్వా మూవీ, నవీన్ పొలిశెట్టి 'అనగనగా ఒక రాజు' సందడి చేస్తున్నాయి. సంక్రాంతి సందర్భంగా 'ఎక్స్‌ప్రెస్ రాజా'తో 2016లో శర్వా తొలి విజయాన్ని ఖాతాలో వేసుకున్నారు. ప్రేమించిన అమ్మాయి పెంచుకున్న కుక్క కనిపించకపోవడంతో.. అన్న పాయింట్‌తో మేర్లపాక గాంధీ తెరకెక్కించిన రొమాంటిక్ కామెడీ థ్రిల్లర్ ఇది.

## శివాజీ చేసిన వ్యాఖ్యలు తప్పే : నటుడు హర్షవర్ధన్ కామెంట్స్



స్వేచ్ఛలో దుస్తులు భాగం.. కానీ, దుస్తులు మాత్రమే స్వేచ్ఛ కాదన్నారు నటుడు హర్షవర్ధన్. కొన్ని రోజులుగా ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారిన శివాజీ కామెంట్స్‌పై ఆయన ఇటీవల ఒక ఇంటర్వ్యూలో మాట్లాడారు. ప్రస్తుతం హర్ష కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. సున్నితమైన విషయాన్ని బాగా వివరించారంటూ ఆయన్ను నెటిజన్లు సపోర్ట్ చేస్తున్నారు.'దొంగల మనసు మార్చే కన్నా.. ఇంటికి తాళం వేసుకోవడం ఉత్తమం. అది నా చేతిలో ఉన్న పని. నా ఇంట్లో వాళ్లకు జాగ్రత్తగా ఉండండి అని చెప్పడం నాకు సులభం. అంతేకానీ, దొంగల్లారా ఆలోచించండి.. నేను లేని సమయంలో ఒంటరిగా ఉన్న నా వాళ్లపై దాడి చేయకండి అని దొంగలకు చెప్పడం కష్టం. గత కొన్ని రోజులుగా సాగుతోన్న అంశంపై ఆలోచిస్తే ఒక విషయం అర్థమవుతుంది. రెండు టాపిక్‌లను ఎప్పుడూ కలపకూడదు. స్వేచ్ఛ గురించి మాట్లాడితే దానిమీదే ఫోకస్ చేయాలి.. దుస్తుల గురించి అయితే వాటి గురించే మాట్లాడాలి. మంచి ఉద్దేశంతో ఏదైనా చెప్పాలనుకున్నప్పుడు మాట్లాడేతీరు సరిగ్గా లేకపోతే వాళ్లు శివాజీ, అనసూయలు అవుతారు. శివాజీ మాట్లాడిన తీరు మాత్రమే తప్పు.. స్వేచ్ఛ అనే దానిలో చాలా రకాలు ఉంటాయి. కేవలం మోడ్రన్ దుస్తులు ధరించడం మాత్రమే స్వేచ్ఛ కాదు. వాటి గురించి మాట్లాడే సమయంలో స్వేచ్ఛ అనే పదాన్ని వాడకూడదు. మనం ఉంటున్న ప్రదేశాన్ని బట్టి కూడా మన డ్రెస్సింగ్ ఆధారపడి ఉంటుంది అని హర్షవర్ధన్ చెప్పారు.

ÔáPrinted, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 8333068787